ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
25-8-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 207 పేజీలు: 12 వెల: 8.00

నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు 5లో

ఢిల్లీలో భారీ వర్షాలు నీటమునిగి బాలుని మృతి


శనివారం న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దృశ్యం

## కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

**ఏకీకృత పింఛన్ వ్యవస్థకు కేబినెట్ ఆమోదం**

**'విజ్ఞాన్‌ధార' అమలుకు రూ. 10,576 కోట్లు**


**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** దేశంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా తమకు కొత్తపింఛన్ విధానం వద్దని, పాత పింఛన్ విధానమే అమలుచేయాలని ఆందోళనలు చేస్తున్న క్రమంలోప్రభుత్వం రెండింటినీ కాదని కొత్త పింఛన్ వ్యవస్థను అమలులోకి తీసుకువస్తోంది. ఏకీకృత పింఛన్‌పథకం (యుపి ఎస్)గా పిలుస్తున్న ఈ పథకం అమలు వల్ల >>2


# అన్ని వర్సిటీలకు ఒకే చట్టం!

ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు

వర్సిటీల చట్టానికి త్వరలో భారీ సవరణలు

డిసెంబరులోగా కొత్త చట్టం రూపకల్పనకు సిఎం ఆదేశం



**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలన్నింటికీ కలిపి ఒకే చట్టాన్ని తీసుకురాబోతున్నామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.దీని వలన ఉన్నత విద్యాభివృద్ధి పరంగా కచ్చితమైన చర్యలు తీసుకోవడానికి వీలు చిక్కుతుందని స్పష్టం చేసారు. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ, ద్రవిడ,జెఎన్‌టియూలు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చట్టాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టం అమలులోకి తీసుకుని వస్తామన్నారు. ఇందుకు సంబంధించి ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు కీలక సమాచారాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈ మేరకు ఎపి విశ్వవిద్యాలయాల చట్టానికి భారీగా సవరణలు చేయనుంది. ఉన్నత విద్యాశాఖ పరిధిలో 20 విశ్వవిద్యాలయాలు ఉండగా వీటికి వేర్వేరు చట్టాలు ఉన్నాయి. ప్రస్తుతం వీటన్నింటిని కలిపే ఒకే చట్టంగా తీసుకురానున్నారు. చట్ట సవరణ చేసే బాధ్యతను ప్రభుత్వం ఉన్నత విద్యామండలికి అప్పగించింది.

డిసెంబరులోపు కొత్త చట్టం రూపకల్పన చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆర్జీయూకేటీ, పద్మావతి మహిళ ద్రవిడ, జెఎన్‌టియులు, క్లస్టర్, ఉర్దూ విశ్వవిద్యాలయాలకు వేర్వేరు చటాలున్నాయి. మిగతా సాధారణ విశ్వవిద్యాలయాలకు ఒక చట్టం అమల్లో ఉంది. వీటిని ఒకే చట్టం పరిధిలోకి తీసుకొస్తే ఎపి విశ్వవిద్యాలయాల చట్టంగానే పరిగణిస్తారు. ఇందులోనే ఆయా వర్సిటీల ప్రాధాన్యాన్ని గుర్తించేలా అధికారులు ఉంటాయి. ట్రిపుల్‌ఐటీల కోసం రాజీవ్‌గాంధీ విజ్ఞాన సాంకేతిక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. దీనికి ప్రత్యేక చట్టం ఉంది.ఇందులో ఉపకులపతికి ఎలాంటి అధికారాలులేవు. అన్ని వర్సిటీలకు గవర్నర్ కులపతికాగా ఈ వర్సిటీకి మాత్రం కులపతిని ప్రభుత్వమే నియమించేది. >>2



## ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి
### -మంత్రి నారాయణ

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కృష్ణా జిల్లా కంకిపాడులో క్రెడాయ్ సౌత్ కాన్ -2024 ప్రారంభమైంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బిల్డర్లు హాజరయ్యారు. సౌత్ కాన్‌కు ముఖ్య అతిథిగా ఎపి మంత్రి నారాయణ వచ్చారు. నిర్మాణ రంగం అభివృద్ధికి అధికారులతో సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. బిల్డర్లకు అనుమతుల కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ తీసుకొస్తామని తెలిపారు. మున్సిపల్‌శాఖతో అన్నిశాఖల సాఫ్ట్‌వేర్‌లను అనుసందిస్తామని పేర్కొన్నారు. సింగిల్ విండో అనుమతులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధి తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.60వేల కోట్లు ఖర్చవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రపంచంలోనే ఉత్తమ నగరంగా అమరావతి నిలుస్తుం >>2

## తెలుగు రైల్వే ప్రాజెక్టులకు భారీగా నిధులు

**రాయదుర్గం-కల్యాణదుర్గం-తుముకూరు రైలు మార్గానికి రూ. 250 కోట్లు**

**యలవాంక-ధర్మవరం డబ్లింగ్‌కు రూ. 120 కోట్లు**

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 24 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో నైరుతి రైల్వే జోన్ పరిధిలో ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో రైల్వే శాఖ చేపట్టనున్న వివిధ భారీ ప్రాజెక్టుల నిర్మాణాలను చేపట్టేందుకు నిధులు కేటాయించింది. ప్రస్తుతం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో రైల్వే బోర్డు, నైరుతి రైల్వే జోన్‌కు రూ.6,493. 87 కోట్ల రూపాయలను కేటాయించగా, ఇందులో నూతన రైలు మార్గాలకు రూ.1,448.89 కోట్లు, డబ్లింగ్ రైలు మార్గాలకు రూ.961.22 కోట్ల రూపాయలను కేటాయించారు. ముఖ్యంగా వీటిలో తెలుగు రాష్ట్రాలలో రాయలసీమ జిల్లాలో చేపట్టనున్న రైల్వే ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు వివరాలు ఇలా ఉన్నాయి..

**నైరుతి రైలు మార్గాలు :**
రాయదుర్గం-కళ్యాణదుర్గం-తుమకూరు నూతన రైలు మార్గానికి రూ.250 కోట్ల రూపాయలను కేటాయించగా, మునిరాబాద్-మహబూబ్‌నగర్‌కు రూ.100 కోట్లు, మరికుప్పం-కుప్పంకు రూ.60 కోట్లు, మలుగూరు-పాలసముద్రంకు రూ.21కోట్ల రూపాయల చొప్పున తెలుగు రాష్ట్రాల్లో చేపట్టనున్న నాలుగు నూతన రైలు మార్గాలకు రూ.431 కోట్ల రూపాయలను కేటాయించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. డబ్లింగ్ రైలు మార్గాలకు సంబంధించి, పెనుకొండ- ధర్మవరంకు రూ.100 కోట్లు, యలహంక-పెనుకొండకు రూ.20 కోట్ల రూపాయల చొప్పున రెండు డబ్లింగ్ రైలు మార్గాల ప్రాజెక్టులకు రూ.120 రూపాయల చొప్పున కేటాయించారు. హాస్పేట్- వాస్కోడి గామాల మధ్య డబ్లింగ్ రైలు మార్గానికి రూ.400 కోట్ల రూపాయలను కూడా కేటాయించారు.

**విద్యుదీకరణ ప్రాజెక్టులకుగాను..**
గుంతకల్లు-బళ్లారి-హొస్పేట-తోరణగల్లు-రంజీత్‌పుర 1388 కిలోమీటర్ల విద్యుత్ రైలు మ ఆర్గాల నిర్మాణానికి రూ.1.75 లక్షల కోట్లు కేటాయించారు. అలాగే యలహంక-పెనుకొండ- ధర్మవరం-గుత్తి- సత్యసాయి ప్రశాంతి నిలయం సహా మొత్తం 306 కిలోమీటర్ల విద్యుత్ >>2



## 30న వన మహోత్సవాలు
### డి.సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నగర, పట్టణ ప్రాంతాల్లో వనాలు అభివృద్ధి నిధులను రూ.15,4కోట్లు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిందని అటవీ,పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖలను నిర్వహిస్తున్న ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. వనాలను విస్తృతంగా ప్రోత్సహించేందుకు ఈ నెల 30న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఇందులో యువత భాగస్వామ్యం అధికంగా ఉండాలన్నారు.ప్రతి గ్రామం,పట్టణం, నగరంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక వేడుకలా చేయాలన్నారు.ప్రభుత్వ శాఖలతో పాటు అన్ని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, పేపర్ మిల్లులు,ఆధ్యాత్మిక సంస్థలన్ని ఇందులో పాలుపంచుకునేలా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అటవీశాఖాధికారులతో డి.సిఎం పవన్ కల్యాణ్ తన >>2

## గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

**గనులు, ఆబ్కారిశాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా**



**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చేస్తున్న రోజువారీ సమీక్షల ఫలితంగా ఉచిత ఇసుక విధానం గాడిలో పడుతోందని గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. క్షేత్ర స్థాయికి ఉచిత ఇసుక లక్ష్యం చేరాలన్న చంద్రబాబు నాయుడు ఆకాంక్ష సాకారం అవుతోంది. ఇసుక కోసం వేచి చూస్తున్న లారీల క్యూలు తగ్గుముఖం పడుతున్నాయి. గనులశాఖ తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తుండగా ఒక్కోక్కటిగా సమస్యలు కనుమరుగవుతున్నాయి.

లారీల యజమానులు, మధ్యవర్తులు పేరిట వసూలు చేస్తున్న అధిక ధరలను నియంత్రించటానికి ఇసుక బుకింగ్ విధానంలో తీసుకు వచ్చిన మార్పులు బుకింగ్ కేంద్రాల వద్ద లారీల రద్దీని నివారిస్తున్నాయన్నారు. సెప్టెంబరు 11 న మరింత మెరుగైన నూతన ఆన్‌లైన్ విధానాన్ని ఆవిష్కరించనుండగా, ఆవిధానం అమలులోకి వచ్చే వరకు వేచిచూడకుండా ఈ మూడు వారాలు సైతం కఠిన నిబంధనలనే అమలు చేయనున్నామన్నారు. ఉచిత ఇసుక విషయంలో ప్రజలు ఎదుర్కనే ఇబ్బందులను ఇమెయిల్ ఐడి లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-4599, ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ప్రతి ఫిర్యాదు పైనా తప్పని సరిగా చర్య తీసుకుని సంబంధిత వ్యక్తులకు ఆయా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల నుండి తిరిగి సమాచారం అందిస్తారని సరఫరా కేంద్రాల వద్ద అధిక రద్దీని నివారించడానికి బుకింగ్ ప్రక్రియను రెవిన్యూ కార్యాలయాలకు మార్చమన్నారు. ఇసుక బుకింగ్ కోసం ఆయా కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లు నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారుల బుకింగ్ కోసం ప్రామాణికమైన ఇన్‌వాయిస్ విధానం పరిచయం చేసామని మీనా తెలిపారు.

ఈ కేంద్రాల వద్ద వినియోగదారులకు సంబంధించిన అన్ని వివరాలను సేకరించి మొబైల్ నంబర్, వాహనం నంబర్, చెల్లింపు వివరాలు, రవాణా రేటులతో కూడిన ఇన్‌వాయిస్‌ను >>2

## అసౌకర్యాల మధ్య మెరుగైన వైద్యం
## పసికందు ప్రాణాలకోసం డాక్టర్ల 80 రోజుల పోరాటం

**చింతూరు ఎస్ఎస్‌సియులో చారిత్రక ఘట్టం**

**చింతూరు, ఆగష్టు24 ప్రభాతవార్త :** గత టిడిపి ప్రభుత్వంలో చింతూరుకు ఏరియా ఆసుపత్రి, 220కేవి విద్యుత్ సబ్‌స్టేషన్,చింతూరు కేంద్రంగా ఐటిడిఎ,ఎటపాక సబ్‌డివిజన్,ఆర్టీసి బస్టాండు, జిసిసి ఏర్పాటుతో మన్యం ప్రాంతంలో ఉన్న చింతూరులో అభివృద్ధికి బాటలు వేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.ప్రతి చిన్న వైద్యానికి భద్రాచలం వెళ్లే దుస్తితి నుండి అప్పుడు కాళ్లవాపు సృష్టించిన అలజడితో వైద్యసేవలను మెరుగు పర్చటానికి ప్రభుత్వం ఎంతో కృషి



చేసింది.ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకోవటంతో ఇక్కడ పరిస్థితులు ఒక్కోక్కటిగా మారుతూ వచ్చాయి.ప్రత్యేక వైద్య నిపుణుల కొరత కొట్ట వచ్చినట్టు కనిపిస్తున్నా,పూర్తి స్దాయిలో సౌకర్యాలు లేకున్నా,100పడకల ఆసుపత్రి ఆవశ్యకత ఉన్నా చింతూరు సిహెచ్‌సి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు ఈప్రాంత ప్రజలకు వరప్రసాదంగా మారాయి. చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న సిహెచ్‌సి పరిధిలో ఎన్నో సంచలనాత్మక ఘటనలకు కేంద్ర బిందువు అవుతుంది.మొన్నటి వరదల్లో ఒకేసారి 257మంది గర్భిణిలకు చింతూరు సిహెచ్‌సికి తరలించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేసుకోవటం గమనార్హం.

ప్రవేటు వైద్యంతో లక్షలు వెచ్చించలేని కొన్ని ఘటనల్లో చింతూరు సిహెచ్‌సి ద్వారా ప్రాణదానం పొందిన కేసులు ఎన్నో ఉన్నాయి. ప్రాణాలపై ఆశలు వదులుకున్న పసికందును ఇక్కడి వైద్యులు 80రోజులు పోరాటం చేసి రక్షించిన చిన్న ఘటన సంచలనంగా మారింది.చింతూరు ఏరియా ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు(స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్) శుక్రవారం ఒక చారిత్ర ఘట్టానికి వేదిక అయ్యింది.నెలలు నిండకుండానే కేవలం 936 గ్రాముల బరువుతో పుట్టిన పసికందు ప్రాణాలను కాపాడటానికి అక్కడి పసిపిల్లల వైద్యుడు శ్రీహర్ష ,యస్.యన్.సి.యు వైద్యాధికారి ఉమర్‌ల 80రోజుల పోరాటం ఫలించింది.నేడు ఆ పసికందు బరువు 2800గ్రాములకు పెరగటంతో కన్నతల్లికి అందజేసి ఆసుపత్రి నుంచి డిచార్జి చేశారు.తన బిడ్డ ప్రాణాలు దక్కాయన్న ఆనందం ఆ తల్లి కళ్ళల్లో కనిపించింది. ఇక అసలు విషయానికి వస్తె వరరామచంద్రాపురం మండలం దారపల్లి గ్రామానికి చెందిన అందెల సుభద్ర అనె మహిళ జూన్ 3న పురిటినొప్పులతో చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేరి 7వ నెల కాన్పులో మగశిశువుకు జన్మనిచ్చింది.నెలలు నిండకపోవటంతో కేవలం 936 గ్రాముల బరువు మాత్రమే ఉన్న ఆ నవజాత శిశువు బ్రతకటం కష్టమని,అవయవాలు కూడా సరిగా ఎదగలేదని భావించిన >>2

## తిరుమలలో 'దాహా'కారం..




**కొండపై కొనుక్కొంటేనే మంచినీళ్లు!**

**హోటళ్లు, స్థానికులకు ప్రైవేటు ట్యాంకర్లే ఆధారం**

**అడుగంటిన ఐదు ప్రధాన జలాశయాలు**

**అధికారుల అలసత్వం వల్లే నీటి ఎద్దడి**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఉంటున్న తిరుమలవాసుల దాహార్తి తీర్చడానికి ప్రైవేట్ నీళ్లట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. తిరుమలలో తాగునీటిని అందించే ఐదు ప్రధాన జలాశయాల్లో నీరు అడుగంటిపోవడంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నీటి వినియోగంపై ఆంక్షలు విధించారు. అంతేగాక తిరుమలలో హోటళ్లు, వ్యాపారులు,బాలాజీనగర్‌లో నివాసముంటున్న స్థానికులు పుష్కలంగా అవసరమైన నీరు వినియోగించుకోవాలంటే డబ్బులిచ్చి తిరుపతి నుండి నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవచ్చని అనుమతినిచ్చింది. తిరుమలలోని గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార,పసుపుధారతీర్థాల ఐదు ప్రధాన జలాశయాలు 14,304లక్షల గ్యాలన్లు నీటి సామర్థ్యంకాగా ప్రస్తుతం 5,800లక్షల గ్యాలన్లనీరు మాత్రమే అందుబాటులో ఉంది. ఈ నీరు కేవలం 118రోజులకు మాత్రమే సరిపోతుందని టిటిడి వాటర్‌వర్క్స్ విభాగం ప్రకటించింది.

అంతేగాక రానున్న అక్టోబర్‌లో 4వతేదీ నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ముందు చూపుతో టిటిడి నీటిని పొదుపుచేసే చర్యలకు ఉపక్రమించింది. ఇప్పటికే తిరుమలలో వున్న హోటళ్లు, వ్యాపారకేంద్రాలు, మఠాలు, బాలాజీ నగర్ వాసులకు నీటిసరఫరాలో ఆంక్షలు అమలు చేస్తోంది. భక్తులకు టిటిడి ఉచితంగా అందించే జలప్రసాదం శుద్ధిచేసిన నీటిని సరఫరాచేసే కొళాయిలను దాదాపు సగంవరకు మూసివేసింది. ఉన్న కొళాయిల్లో నీటిని పొదుపుగా వాడుకోవాలని, వృధాచేయొద్దని టిటిడి ప్రసారసాధనాల ద్వారా ప్రకటన చేస్తోంది.ప్రతిరోజూ తిరుమలకు సాధారణ రోజుల్లోనే లక్షమందివరకు భక్తులు వస్తుండగా, వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ రద్దీ 1.50 లక్షలమంది వరకు ఉంటుంది. ఈ నేపధ్యంలో రోజుకు తిరుమలలో 43లక్షల గ్యాలన్ల నీరు వినియోగిస్తున్నారు. ఇందులో 18లక్షల గ్యాలన్ల నీరు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భమ్, ఆకాశగంగ, పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాల డ్యామ్‌ల నుండి లభ్యమవుతుండగా తెలుగుగంగ నీరు సరఫరాజరుగుతోంది. నీటిఎద్దడి తలెత్తే పరిస్థితులు ఉన్నా టిటిడి అధికారులు ఉదాసీనత కారణంగా ప్రస్తుతం భక్తులకు ఇబ్బందులు తప్పవు. ఇప్పుడు ఏకంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా జలాశయాల్లో నీరు తగ్గిపోయిందని టిటిడి నీటిపొదుపు చర్యలను పాటించాలని ముందుగా హెచ్చరించింది.

ఇది వరకు 24 గంటలూ సరఫరా చేసే >>2

## మలేసియాలో కుప్పం మహిళ గల్లంతు

**గాలింపు చర్యలకు సిఎం ఆదేశం**

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి :** మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో ఫుట్‌పాత్ కుంగి మురికికాలువలో పడిన మహిళ గల్లంతయింది.ఈ ప్రమాదంలో గల్లంతయిన ఆమెను కుప్పం అనిమిగానిపల్లెకు చెందిన విజయలక్ష్మి (45) గుర్తించారు.ఈ విషయాన్ని ఆమె కుటుంబసభ్యులు సిఎం చంద్రబాబుకు తెలియజేసారు. క్షణాల్లో స్పందించిన సిఎం చంద్రబాబు మలేషియాలో మహిళ గల్లంతు గురించి గాలింపు చర్యలు చేపట్టాలని అక్కడి అధికారులను కోరారు.మన అధికారులు ఎప్పటికప్పుడు అక్కడి అధికారులను సమన్వయం చేసుకుంటూ గల్లంతయిన విజయలక్ష్మి ఆచూకీ తెలుసుకోవాలని ఆదేశించారు.ఆమె కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ, గాలింపు చర్యలు చేపట్టాలని అధికారులను కోరిన సిఎం చంద్రబాబు ఆ కుటుంబ సభ్యులకు తోడుగా ఉంటూ గాలింపు చర్యలుపగడ్బందీగా జరిగేలా చూడాలని ఎపి ఎన్ఆర్‌టి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసారు.

## ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ 2లో



శనివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాయపూర్‌జిల్లా చంపారన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# కేంద్ర ఉద్యోగులకు కొత్త పెన్షన్

>> 23 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకుమేలు జరుగుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అభిప్రాయపడ్డారు. శనివారం ప్రధానిమోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ పథకం అమలుకు వచ్చిన ప్రతిపాదనలను ఆమోదించారు. 2025 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఈ కొత్త యుపిఎస్ వ్యవస్థను అమలుచేస్తారు. ఉద్యోగులకు మరో ఆప్షన్ కూడా ఇచ్చింది. కొత్తపింఛన్‌వ్యవస్థ అంటే ఎన్‌పిఎస్ కావాలా లేక ఏకీకృత కొత్త పింఛన్‌వ్యవస్థ అంటే యుపిఎస్ కావాలా అన్నది వారే ఎంపికచేసుకో వచ్చని కేంద్ర మంత్రి వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులకు కనీస పింఛన్లను అమలుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాకుండా ఉద్యోగుల కుటుంబాల్లో భరోసా కల్పించేందుకు హామీపూర్వక పింఛన్ అమలుచేస్తామని, కుటుంబ పింఛన్, హామీపూర్వక కనీస పింఛన్లను ప్రభుత్వ ఉద్యోగులకు అమలుచేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక హామీ పూర్వకపింఛన్‌లో గడచిన 12నెలల్లో సగటు 50శాతం మూల వేతనం రిటైర్మెంట్‌కు ముందే పొందే వీలుంటుంది. అయితే వారు కనీసం 25 ఏళ్ల సర్వీసు కాలం పూర్తి చేసి ఉండాలి. అలాగే పదేళ్ల సర్వీసు కాలం పూర్తిచేసిన ఉద్యోగుల కూడా ఈ హామీపూర్వక పింఛన్ పొందేందుకు అర్హత పొందుతారు.

ఇక హామీపూర్వక కుటుంబ పింఛన్ పథకం అంటే ప్రభుత్వ ఉద్యోగి లేదా రిటైర్డ్ ఉద్యోగి చనిపోతే నష్టయితే ఆ కుటుంబ సభ్యులు చివరిసారిగా డ్రాచేసిన మొత్తంలో 60శాతం మొత్తం పొందే వీలుంటుంది. అలాగే ప్రభుత్వ ఉద్యోగులకు ఇకపై నెలసరి కనీసం పదివేల పింఛన్‌పొందేవిధంగా హామీపూర్వక కనీస పింఛన్‌పథకం అమలుచేస్తా న్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న పింఛన్ వ్యవస్థలో ఉద్యోగుల పదిశాతం వాటా చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వం 14శాతం వాటాను చెల్లిస్తుంది. ఆ తర్వాత ఈ మొత్తం 18శాతం వరకూ కొత్తపింఛన్‌పథకంలో వర్తింపచేస్తారు. ఈపథకం అమలుకు సానుకూలత వ్యక్తంచేసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలుప్రతినిధులు ప్రధానిమోదీని కూడా కలిసి చర్చలుజరిపారని, వారు కూడా సమావేశంలో యుపిఎస్‌పట్ల సానుకూలత ప్రకటించారన్నారు. బిజెపియేతర పాలనలో ఉన్న రాష్ట్రాలనుంచి తమను పాత పింఛన్ పద్దతికే మళ్లించాలన్న డిమాండ్ రావడంతోనే, ఉద్యోగ సంఘాలు సమ్మెలకు వెళుతుండటంతో పాలనకు అటంకాలు లేకుండా ప్రభుత్వం చర్యలుచేపట్టింది. ఓపిఎస్ పథకం కింద రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు తమ చివరిసారిగా డ్రాచేసిన నెలసరి జీతాన్ని నెలవారీ పింఛన్‌గా పొందే అవకాశం ఉంది. ఈ పింఛను కరువుభత్యం సవరించినప్పుడల్లా పెరిగే అవకాశం ఉంటుంది.

అలాగే కేంద్రకేబినెట్ మరో రెండుకీలక నిర్ణయాలకు కూడా ఆమోదం పలికింది. 11,12వ తరగతి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ కల్పనకు ఆమోదం తెలిపింది. పారిశ్రామిక, ఐటీ విప్లవం తరహాలోనే త్వరలో బయో విప్లవం రాబోతు న్నదని బయో టెక్నాలజీ, జీవశాస్త్ర రంగాల్లో భారీగా ఉపాధి అవకాశాలుపెరుగుతా యని అన్నారు. శాస్త్రసాంకేతికశాఖ ఆధ్వర్యంలోని సమీకృత కేంద్రరంగపథకం సైన్స్,టెక్నాలజీ విలీనమైన మూడు పథకాలను కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 'విజ్ఞాన్‌ధార' పేరుతో ఈపథకం అమలుచేసేందుకు కొనసాగించారు. ఈ పథకం కింద 10,576 కోట్ల రూపాయలను నిధులు కూడా కేటాయించారు. పరిశోధనలను వ్యవస్థను పటిష్టపరిచేందుకోసం శాస్త్ర సాంకేతిక విభాగంలో సామర్థ్యం పెంపుతోపాటు పరిశోధన, ఆవిష్కరణ సాంకేతిక అభివృద్ధిని ప్రోత్సాహించడం ముఖ్య లక్ష్యంగా నిర్దేశించారు. ఈ పథకం అమలు విద్యారంగంల్లోపూర్తిగా సన్నద్ధమైన పరిశోధన అభివృద్ధిప్రయోగశాలలను ప్రోత్సాహించడం ద్వారా దేశంలోని శాస్త్రసాంకేతిక మౌలిక సదుపాయాలను బలోపేతంచేయనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసంఇంటు ఈ-3 విధానానికి కేంద్రకేబినెట్ ఆమోదం తెలిపింది. విజ్ఞాన్‌ధార పథకానికి 2025-26 వరకూ 15వ ఆర్థికసంఘం కాలానికి 10,579 కోట్ల రూపాయలు కేటాయింపు నకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# అన్ని వర్సిటీలకు ఒకే చట్టం!

>> వైఎస్సార్సీ హయాంలో ఈ చట్టానికి సవరణ చేసి, కులపతిగా సీఎం ఉండేలా మార్పు చేశారు. చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం లభించినప్పటికీ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చే సవరణ ప్రకారం కులపతిగా గవర్నర్ ఉండే అవకాశం ఉంది. విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ స్థానంలో కొత్తగా బోర్డు ఆఫ్ గవర్నర్స్‌ను తీసుకురానున్నారు. ఇందులో సభ్యులుగా పారిశ్రామికవేత్తలను నియమించేలా చట్టానికి సవరణ చేయనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వర్సిటీల్లో కోర్సుల మార్పులు, కొత్త ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకొస్తోంది. ప్రస్తుతం ఇసిలో వీసీ, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ డీన్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుడు సభ్యులుగా ఉంటున్నారు. వీరందరూ ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉన్నత విద్యామండలి ఛైర్మన్ పరిధిలో నిర్ణయం లను అనుసరించడమే తప్పించి,స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలేకుండా పోయింది. ఉన్నతవిద్య నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ చట్టాన్ని పూర్తిగామార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగతంలో ప్రవేశాలు, ఫీజుల నియంత్రణ కమిషన్ ఉండగా గత వైఎస్సార్సీ హయాంలో దీన్ని కమిషన్‌గా మార్పు చేశారు. కళాశాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగిం చారు. సాంకేతిక ప్రొఫెషనల్ కోర్సులకు ఫీజుల నిర్ణయించాల్సి ఉండగా ఇప్పుడు డిగ్రీకళాశాల ఫీజు లను సైతం కమిషన్ నిర్ణయిస్తోంది. విద్యా సంస్థల పర్యవేక్షణ వర్సిటీలు ఉన్నత విద్యా మండలి చేస్తుండగా కమిషన్ సైతం అదే పని చేస్తోంది. వీటి మధ్య సమన్వయం ఉండడంలేదు దీంతో ఈ చట్టా నికి సవరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## బాపట్ల కేంద్రీయ విద్యాలయం ప్రమాదంపై సిఎం ఆరా


**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు.ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ల్యాబ్‌లో విద్యార్థులు రకరకాల కెమికల్ మిక్స్ చేసిన సమయంలో ప్రమాదకర వాయువుల విడుదలతో విద్యార్థులకు అస్వస్థత ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ముఖ్య మంత్రి పిల్లల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రాణాపాయం లేదని వైద్య సాయం అందిస్తున్నామని అధికారులు తెలిపారు. పూర్తిగా కోలుకునే వరకు వైద్యుల పర్య వేక్షణలోనే విద్యార్థులను ఉంచాలని సిఎం సూచించారు.

# జైలు నుంచి విడుదలైన పిన్నెల్లి

**నెల్లూరు క్రైం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి బెయిల్ పై జైలు నుండి విడుదలయ్యారు. పోలింగ్ బూత్‌లో ఇవిఎం ధ్వంసం, పోలీస్ అధికారిపై దాడి కేసుల్లో అరెస్టు అయి నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం బెయిల్‌పై విడుదల య్యారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం శుక్ర వారం పిన్నెల్లికి బెయిల్ మంజూరు చేసినప్పటికీ, అధికారులకు ఉత్తర్వులు ఆల స్యంగా చేరడంతో శనివారం ఆయనను విడుదల చేశారు. కేంద్ర కారాగారం నుండి బయటకు వచ్చిన పిన్నెల్లికి మాజీ మంత్రులు పి. అనిల్ కుమార్ యాదవ్, కాకాని గోవర్ధన్ రెడ్డిలు ఎదురెళ్లి స్వాగతించారు. అనంతరం ఆయన కారులో విజయవాడకు బయలుదేరి వెళ్లారు.

# 30న వన మహోత్సవాలు

>> కార్యాలయంలో శనివారం సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 11 నగరపాలక సంస్థలు (కార్పోరేషన్లు), మున్సిపాలిటీల పరిధిలో నూతనంగా కేంద్రం ఇచ్చిన నిధులతో చేపట్టాలను అభివృద్ధి చేస్తామ న్నారు.రహదారుల పక్కన విస్తృతంగా నీడ నిచ్చే, ఆహ్లాదకర వృక్షాలను పెంచుతామన్నారు. ముఖ్యంగా ఈ నిధులతో కర్నూలు, కడప, నెల్లి మర్ల, చిత్తూరుల్లో రెండు, శ్రీకాళహస్తి, తాడేపల్లిగూడెం,పెనుకొండ,కదిరి,పలాస,విశాఖప ట్టణంలో నగర వనాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో 50 నగరవనాల అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. రాబోయే 100 రోజుల్లో30 నగరవనాల పనులు పూర్తి కావొస్తున్నాయని ఈ సమావేశంలో అధికారులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తెలిపారు. కేంద్రంనుంచి వస్తున్న నిధులను సద్విని యోగం చేసుకోవడం ద్వారా రాష్ట్రంలో పచ్చద నాన్ని పెంపొందించే అవకాశాలు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పచ్చదనం 50శాతం మేరకు ఉండాలన్నారు.ఇందులో భాగంగా నగర వనాలు అభివృద్ధిపై దృష్టిపెట్టాలని సూచించారు.గ్రామీణ రహదారు పక్కన వనాల అభివృద్ధి అవసరం ఉందన్నారు.



శనివారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌తో భేటీ అయిన మాజీ ప్రధాని దేవెగౌడ

# ఊపిరితిత్తుల కేన్సర్‌కు టీకా రెడీ

**లండన్, ఆగస్టు 24:** ప్రపంచ వ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం అవుతున్న వ్యాధుల్లో కేన్సర్ కీలకంగా ఉంది. వీటిలో ఊపిరితిత్తుల కేన్సర్‌కు లక్షలాదిమందిప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా 1.8 మిలియన్లమంది ఈ వ్యాధితో చనిపోతున్నారు. ఈక్రమంలోప్రపంచంలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల కేన్సర్‌కు బ్రిటన్ ఫరిశోధకుల బృందం టీకానురూపొందించింది. బిఎన్‌టి116 పేరిట తయారుచేసిన టీకాను యుకెకు చెందిన ఒక ఊపిరితిత్తుల కేన్సర్ రోగికి ప్రయోగించారు. కోటి ఆశలతో ఈ టీకా పనితీరును పరిశీలిస్తున్నారు. ఇది విజయవంతం అయితే వేలాదిమందిప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ టీకాను బయోఎన్‌టెక్ కంపెనీ రూపొందించగా జానస్జ్ రాక్జ్‌కు జబ్(67) అనే ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుడికి ఆరు సిరంజిల వ్యాక్సిన్‌ను ఇచ్చారు. తొలివ్యాక్సిన్ వేయించుకున్న జానస్జ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం విజయవంతం అయితే తనలా ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న వందలాదిమందికి ఉపయోగపడుతుందన్నారు. వ్యాక్సిన్ ప్రయోగంలో తాను మొదటి వ్యక్తినా లేక వందో వ్యక్తినా అనే విషయం తనకు పట్టింపులేదన్నారు. ఈటీకా ఎంతో సాయపడుతుందనితాను విశ్వసిస్తున్నట్లుచెప్పారు. వ్యాక్సిన్ వేగంగా ఉత్పత్తికి వెళితే ఇతర రోగుల ప్రాణాలు కాపాడవచ్చనిఅన్నారు. కీమోథెరఫీ కంటే చాలా కచ్చితత్వంతో ఇదిపనిచేస్తుందని యూనివర్సిటీ కళాశాల లండన్ ఆసుపత్రి వైద్యులు ధీమాగా ఉన్నారు. ఇది ఆరోగ్యకర కణాలపై ఏవిధమైననష్టాన్ని కలిగించదని స్పష్టంచేసారు. నొప్పిలేకుండా వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. ఇది కీమోకంటే చాలా మెరుగైన చికిత్స అని అన్నారు. రోగిశరీరంలోని క్యాన్సర్ కణితులను గుర్తించి వాటిపై పోరాడటానికి రోగ నిరోధక వ్యవస్థలకు శిక్షణ ఇస్తుందని ఇదిరోగ నిరోధక ప్రతిస్పందనలను అణిచివేసే కణాలను సమర్థవంతంగా తొలగించగులుగుతందని వైద్యులువెల్లడించారు. రోగులపై ఈ వ్యాక్సిన్‌ట్రయల్స్ అమెరికా,జర్మనీ, హంగెరీ, పోలెండ్, టర్కీ, స్పెయిన్ దేశాలలోకూడా మొదలయ్యాయి.

# ఉత్తమ నగరంగా అమరావతి

>> దని వెల్లడించారు. పుర నగరపాలక సంస్థల పరిధిలో అనుమతులు లేకుండా వేసిన లే అవుట్లపై అవసరమైతే భారీ జరిమానాలు విధిస్తామని మంత్రి నారాయణ హెచ్చరించారు. అక్రమ లేఅవుట్ల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పుర, నగరపాలక సంస్థల కమిషనర్లను ఆదేశించారు.

వర్షాకాలం నేపథ్యంలో రహదారులపై ఎక్కడా నీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాలువల్లో పూడికలు లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నగర పురపాలికల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. గురువారం విజయవాడలో కురిసిన వర్షానికి భారీగా నీరు నిలవడానికి కారణాలను కమిషనర్ ధ్యాన్‌చంద్‌ను అడిగి తెలుసుకున్నారు. అన్ని మున్సిపాలిటీల్లో రహదారులు, తాగునీరు. మురుగుకాలువలు, పార్కులు వీధిదీపాలు నిర్వ హణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

రహదారుపై పశువులు,పందులు కనిపించకూడదు. 15 రోజుల్లో ఆ దిశగా చర్యలు తీసుకోవాలి. వీది కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయించండి. సెంట్రల్ డివైడర్లలో వాణిజ్య ప్రకటనల బోర్డులు లేకుండా చూడండి. పట్టణాల్లో కుళాయి కనెక్షన్ల సర్వేను పూర్తి చేయాలి అని నారాయణ దిశానిర్దేశం చేశారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 405033
2nd Prize Rs.7000/- 69351
3rd Prize Rs.3500/-
02536 22162 25995 27777 44587
46563 49331 53821 82579 89337
4th Prize Rs.200/-
0175 0480 0755 2856 2869
4829 6574 6630 6928 8465
5th Prize Rs.100/-
1929 2077 2148 3810 5000
6435 6824 7172 7396 8174
6th Prize Rs.50/-
0374 1706 3497 6147 7239 8420
0391 1722 3519 6197 7348 8441
0445 1835 3923 6223 7363 8619
0510 1984 4453 6310 7452 8677
0625 2036 4563 6424 7545 8883
0650 2058 4650 6453 7561 8904
0819 2121 4845 6464 7586 9002
1007 2155 4856 6542 7676 9059
1027 2365 4860 6592 7688 9349
1175 2417 5223 6611 7789 9488
1186 2501 5238 6624 7801 9535
1268 2570 5258 6639 7951 9546
1288 2640 5580 6641 7988 9590
1319 2643 5618 6643 8092 9840
1336 2917 5656 6841 8169 9928
1477 3098 5678 6870 8203
1487 3279 6078 7131 8309

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 601085
2nd Prize Rs.7000/- 12390
3rd Prize Rs.3500/-
15608 25881 35518 43255 56384
60830 80137 83644 84166 87875
4th Prize Rs.200/-
1243 1714 1907 3192 3537
4191 5243 8234 8877 9555
5th Prize Rs.100/-
0216 1494 2411 2422 3003
4726 4915 5206 7866 8971
6th Prize Rs.50/-
0000 2197 3565 4969 6999 8295
0107 2264 3633 5005 7081 8463
0214 2293 3806 5015 7106 8660
0224 2441 3848 5028 7115 8719
0642 2485 3901 5230 7142 8922
0932 2584 3984 5261 7168 8926
0971 2789 3985 5281 7176 9193
1225 2844 4029 5315 7254 9232
1443 2891 4087 5354 7452 9302
1485 2966 4094 5537 7508 9494
1514 3013 4353 5567 7536 9616
1553 3112 4450 5790 7650 9914
1734 3133 4470 5807 7742 9921
1740 3177 4562 6532 7811 9922
1749 3235 4758 6569 7821 9945
1869 3397 4762 6572 7987
2183 3561 4777 6681 8025

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 452590
2nd Prize Rs.7000/- 08300
3rd Prize Rs.3500/-
00787 14377 25726 30023 45447
54611 63876 65596 66708 87590
4th Prize Rs.200/-
0534 0756 1023 3533 3654
3886 4795 6424 7593 9137
5th Prize Rs.100/-
0386 2994 3378 4235 5377
5922 6330 7450 8391 9965
6th Prize Rs.50/-
0095 2473 3623 5807 7301 8394
0268 2619 3676 5918 7322 8606
0464 2695 3788 5934 7577 8643
0467 2763 3931 6064 7613 8668
0528 2850 4023 6079 7660 8784
0574 2965 4149 6097 7758 8823
0826 3108 4151 6102 7799 9169
0954 3177 4276 6150 7939 9253
1173 3204 4570 6254 8054 9661
1578 3226 4638 6599 8097 9683
1600 3289 4753 6666 8114 9716
1611 3299 4765 6722 8138 9795
1865 3382 4989 6907 8169 9822
2187 3455 5122 6956 8250 9860
2224 3475 5292 7044 8255 9999
2318 3482 5307 7145 8272
2398 3484 5396 7277 8277

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 619308
2nd Prize Rs.7000/- 55148
3rd Prize Rs.3500/-
01134 06390 07165 40155 41273
45821 55025 60632 77208 88971
4th Prize Rs.200/-
0574 0822 1478 1760 2909
5209 5397 6694 7476 7764
5th Prize Rs.100/-
1231 1647 2073 3722 3897
4428 5819 6370 7162 7399
6th Prize Rs.50/-
0310 1511 2828 4503 6883 8391
0384 1533 2846 4823 6904 8779
0394 1603 2859 5031 7002 8823
0441 1715 2946 5051 7013 8845
0569 1914 3053 5149 7072 9061
0588 1956 3090 5316 7156 9091
0650 2071 3380 5371 7296 9129
0688 2096 3382 5520 7414 9148
0803 2138 3393 5544 7421 9247
0876 2141 3421 5700 7614 9425
1031 2187 3482 5768 7675 9624
1042 2218 3496 5879 7719 9653
1314 2236 3546 6362 7757 9731
1373 2294 3635 6564 7788 9832
1382 2311 3867 6679 7983 9922
1383 2446 4025 6697 8081
1441 2598 4116 6798 8196

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867557
2nd Prize Rs.7000/- 50980
3rd Prize Rs.3500/-
04275 05142 27830 35691 41465
45691 48184 63113 66208 94686
4th Prize Rs.200/-
2829 3483 3737 4194 4419
4961 6459 7764 9901 9975
5th Prize Rs.100/-
0901 1400 1771 3604 4724
5746 6029 8197 9142 9948
6th Prize Rs.50/-
0069 1255 2625 3994 6000 8136
0167 1442 2661 4016 6190 8427
0267 1561 2870 4073 6255 8488
0382 1621 3082 4146 6389 8655
0417 1773 3104 4177 6394 8732
0451 1795 3112 4308 6429 8739
0464 1959 3240 4314 6638 8826
0492 2010 3360 4547 6698 8868
0534 2130 3377 4758 6727 8909
0541 2190 3478 4834 6921 8956
0771 2210 3642 4846 7344 9132
0782 2224 3669 4906 7871 9201
0849 2368 3724 5022 7877 9503
0982 2380 3778 5071 7992 9540
1047 2515 3891 5671 8031 9878
1092 2516 3901 5744 8050
1187 2581 3912 5781 8134

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 867495
2nd Prize Rs.7000/- 43980
3rd Prize Rs.3500/-
22176 27867 45863 64930 71880
73165 81813 84183 86448 86594
4th Prize Rs.200/-
2855 3619 4809 5251 5877
7652 7822 8240 8425 9098
5th Prize Rs.100/-
0153 0197 0473 1333 2654
3088 3187 5242 5937 8306
6th Prize Rs.50/-
0035 2569 4295 6412 7350 8647
0273 2634 4618 6512 7647 8747
0312 2678 4742 6590 7662 8764
0407 2691 5097 6600 7683 8829
0485 2954 5159 6668 7685 9143
0710 2982 5509 6738 7808 9193
0715 3061 5522 6803 7815 9293
0993 3149 5860 6933 7842 9328
1104 3208 5894 6954 7903 9377
1127 3329 6030 6976 7968 9402
1153 3595 6126 6998 8104 9435
1267 3600 6184 7004 8170 9484
1577 3633 6292 7049 8191 9722
2156 3961 6302 7190 8265 9774
2224 3979 6307 7202 8287 9936
2287 4223 6360 7287 8512
2510 4227 6371 7341 8533

THE GOVERNMENT OF BODOLAND
Results of 24/08/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 657490
2nd Prize Rs.7000/- 19907
3rd Prize Rs.3500/-
09461 29717 39264 50020 60309
63561 68635 80394 86291 94352
4th Prize Rs.200/-
0583 1638 1689 2735 4651
4931 5039 5331 6038 8771
5th Prize Rs.100/-
0222 0871 1812 1847 2349
3963 4290 6360 7970 8754
6th Prize Rs.50/-
0151 1366 2889 4846 6783 8614
0291 1382 2900 4897 6803 8686
0294 1395 3016 5005 6839 8746
0322 1515 3107 5014 6882 8792
0338 1540 3140 5205 6891 8840
0359 1618 3200 5236 6920 8896
0398 1757 3236 5317 6977 8908
0615 1933 3361 5328 6984 8975
0628 2120 3395 5410 7160 9275
0820 2144 3598 5631 7396 9518
0841 2311 3630 5643 7623 9592
0965 2320 4392 5798 7815 9654
1007 2333 4495 5955 8124 9749
1011 2428 4528 6232 8178 9793
1097 2572 4658 6274 8285 9983
1143 2680 4672 6428 8353
1186 2765 4726 6501 8466

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 267129
2nd Prize Rs.7000/- 47917
3rd Prize Rs.3500/-
02959 03593 08184 16580 25255
31650 38767 64275 75859 83759
4th Prize Rs.200/-
0021 0113 2541 2924 4633
5579 7524 7687 8259 9832
5th Prize Rs.100/-
0755 1198 2243 3808 5356
5498 5612 5780 5880 9210
6th Prize Rs.50/-
0036 1475 3077 4809 7088 8281
0115 1608 3085 4912 7147 8353
0214 1633 3182 4944 7167 8430
0370 1692 3231 4973 7171 8544
0406 1698 3361 5058 7223 8548
0598 1819 3450 5103 7262 8586
0664 1927 3475 5437 7326 8610
0805 2030 3485 5461 7342 8787
0907 2144 3592 5469 7399 8903
0911 2188 3651 5586 7407 9215
1056 2439 3890 5959 7514 9401
1077 2576 4160 6004 7710 9615
1170 2584 4186 6142 7758 9659
1206 2620 4201 6166 7789 9764
1283 2634 4413 6208 7800 9990
1352 2711 4669 6507 7871
1450 2828 4706 7047 8138

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 818267
2nd Prize Rs.7000/- 25334
3rd Prize Rs.3500/-
01260 05158 16530 28457 38706
46704 54818 58681 80366 91779
4th Prize Rs.200/-
0475 0805 0866 1135 1428
2918 4186 4615 5213 6117
5th Prize Rs.100/-
0433 1156 2939 4673 5114
5665 7794 8778 9535 9988
6th Prize Rs.50/-
0155 2205 3838 6248 7637 9322
0325 2334 3882 6362 7638 9358
0370 2505 4027 6444 7739 9369
0416 2556 4113 6480 7767 9427
0504 2567 4284 6584 7771 9456
0515 2686 4308 6589 7838 9472
0518 2687 4497 6661 7954 9543
0597 2987 4566 6814 8115 9639
0598 3034 4968 6819 8490 9735
0785 3085 4996 6849 8627 9764
0917 3160 5091 6971 8801 9819
0939 3228 5727 7090 8868 9918
0960 3250 5895 7130 8909 9931
1590 3286 5916 7206 8954 9934
1732 3309 5942 7243 8973 9940
2125 3769 5971 7259 8987
2153 3810 6231 7285 9318

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425203
2nd Prize Rs.7000/- 33571
3rd Prize Rs.3500/-
02189 10805 17439 21683 22549
23366 41198 50949 63583 81717
4th Prize Rs.200/-
2990 5839 5985 6444 6528
8607 8810 9260 9549 9737
5th Prize Rs.100/-
1301 1437 2140 2777 4104
5188 5960 6429 7227 8117
6th Prize Rs.50/-
0030 1847 2964 4868 7085 8319
0043 1855 3083 5032 7140 8523
0197 2022 3204 5179 7210 8625
0389 2077 3348 5186 7248 8627
0409 2138 3371 5252 7258 8839
0455 2151 3594 5511 7278 8883
0652 2167 3903 5647 7448 9060
0665 2282 3942 5686 7451 9323
0693 2384 3985 5763 7508 9363
0880 2413 4043 5781 7520 9408
1214 2460 4186 6001 7728 9436
1477 2499 4365 6191 7789 9644
1500 2581 4473 6243 8015 9717
1636 2603 4605 6279 8047 9786
1694 2642 4699 6753 8071 9829
1775 2706 4729 6871 8138
1790 2915 4786 7052 8159

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 449968
2nd Prize Rs.7000/- 73667
3rd Prize Rs.3500/-
16624 27405 38292 38650 49410
51446 62285 84437 95106 95917
4th Prize Rs.200/-
0126 1087 1225 2894 3515
6302 6595 8074 8584 9429
5th Prize Rs.100/-
0495 0765 1515 1532 1753
3763 6226 7576 8023 8533
6th Prize Rs.50/-
0001 1963 3532 5453 6829 8640
0100 1990 3570 5522 6869 8683
0203 2065 3758 5652 6944 8830
0242 2082 4130 5667 6968 8867
0476 2128 4222 5798 6997 8880
0815 2201 4224 5892 7166 8957
0869 2232 4245 5953 7261 9168
1051 2360 4537 5960 7358 9349
1094 2444 4548 6037 7712 9390
1103 2713 4719 6072 7788 9445
1179 2867 4820 6158 7903 9499
1415 2885 4882 6240 7960 9541
1467 3028 4977 6420 7963 9684
1491 3156 5055 6569 8186 9869
1812 3269 5183 6576 8238 9923
1824 3355 5219 6605 8384
1862 3368 5343 6614 8448

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 315901
2nd Prize Rs.7000/- 26839
3rd Prize Rs.3500/-
15633 26508 37318 48284 48762
59560 61646 72390 83649 94385
4th Prize Rs.200/-
0632 2627 3501 3640 4606
4848 4919 5832 6327 9509
5th Prize Rs.100/-
0813 1331 4753 4953 5332
6912 7408 7409 7525 8516
6th Prize Rs.50/-
0001 1305 3138 4421 6499 8688
0082 1516 3201 4580 6604 8764
0139 1742 3275 4623 7090 8950
0416 1844 3506 4834 7129 8956
0429 1916 3529 4901 7385 9024
0483 1934 3859 4947 7412 9053
0608 2019 3868 4960 7428 9130
0611 2065 3878 5305 7599 9310
0666 2268 4017 5366 7681 9427
0706 2337 4080 5673 7701 9437
0754 2454 4084 5723 7825 9572
0959 2585 4159 5739 8012 9780
1003 2629 4208 5777 8054 9809
1005 2827 4265 5890 8055 9825
1015 2894 4303 6106 8455 9831
1234 2898 4344 6112 8549
1290 2945 4418 6153 8684

# 80 రోజుల పోరాటం

>> వైద్యులు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించాలని సూచించారు. ఏమాత్రం ఆర్థిక స్తోమత లేని ఆనిరుపేద కుటుంబం బిడ్డ ప్రాణాలపై ఆశలు వదులుకుంది.పరిస్థితిని చూసి చల్లించిన ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి, పిల్లల వైద్యనిపుణులు శ్రీహర్ష, యస్.యన్.సి.యు వైద్యులు ఉమర్‌లు అత్యవసర మందులు,చికిత్సను ఆ పసికందుకు అందించి దాదాపు 80రోజుల పాటు నిరంతరం పర్యావేక్షించి నేడు ఆ పసికందు బరువు 2800 గ్రాములకు రావటంతో కన్న తల్లికి అందజేశారు.కార్పోరేట్ స్థాయిలో లక్షలు వెచ్చించి అందించాల్సిన వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు ద్వారా అందించటం కొసమెరుపు.దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్,చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య,డిప్యూడి డియం అండ్ హెచ్ఒ డా॥పుల్లయ్యల పర్యావేక్షణతో మెరుగైన వైద్యసేవలకు శ్రీకారం చుట్టారు. నాలుగు మండలాల్లోని దాదాపు 2.5లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి చింతూరు సిహెచ్‌సిని 100పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాల్సి ఉంది.

# గాడిన పడిన ఉచిత ఇసుక విధానం

>> వారికి అందచేస్తామన్నారు. రీచ్‌లు స్టాక్ యార్డ్‌ల సరఫరా సామర్థ్యం ఆధారంగా ఇన్‌వాయిస్ డెలివరీ తేదీ సమయం ఉంటుందని రవాణా దారులు నిర్దేశించిన సమయానికి అక్కడికి చేరుకుంటే సరిపోతుందని ముఖేష్ కుమార్ మీనా వివరించారు.

ఇకపై ముందుగా ఇన్‌వాయిస్‌లను బుక్ చేసుకోని, ఆయా రోజులలో షెడ్యూల్ చేయని వాహనాలు రీచ్/స్టాక్ యార్డ్ వద్ద వేచి ఉండటాన్ని అనుమతించబో మన్నారు. ఉచిత ఇసుక అందరికీ అందుబాటులోకి తీసుకురావలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఐవిఆర్‌ఎస్ విధానం ద్వారా ప్రతి రోజు వినియోగదారుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాల వారిగా ఇసుక నిల్వలు, లోడింగ్ పరిణామం, లబ్దిదారుల సంఖ్య అందుబాటులో కేటాయింపు తేదీ వంటి వివరాలతో ప్రతి రోజు శాండ్ బులెటిన్‌ను విడుదల చేయాలని నిర్ణయించా మన్నారు. వినియోగదారులకు బుకింగ్ సౌలభ్యాన్ని మెరుగుపరచి, రవాణాను సులభతరం చేసి కార్యకలాపాలను క్రమబద్ధికరించటమే ప్రభుత్వ ధ్యేయమన్న మీనా ఈక్రమంలో విజిలెన్స్ మెకానిజంను పటిష్టం చేసి కఠిన చర్యలకు సైతం వెనకాడబోమన్నారు.

# తిరుమలలో 'దాహో'కారం..

>> నీటిని ఆదివారం నుండి ఉదయం 6గంటలనుండి 10గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 3గంటల నుండి రాత్రి 7గంటల వరకు హోటళ్లు, జనతాక్యాంటీన్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు రేషన్ విధానంలా సరఫరా చేయనుంది. స్థానికులు ఉంటున్న బాలాజీనగర్‌వాసులకు వారానికి ఒకరోజు మాత్రమే నీటిని సరఫరా చేస్తామని టిటిడి ప్రకటించింది. అయితే 1,060ఇళ్లు,12వేలమంది జనాభా ఉన్న తిరుమల బాలాజీనగర్‌లో ఈ నీరు సరిపోదని, కనీసం మూడురోజులకోసారైనా సరఫరా చేయాలని కోరుతున్నారు. దీంతో అదనంగా నీళ్లుకావాలంటే ప్రైవేట్ ట్యాంకర్లద్వారా తిరుపతి నుండి నీటిని సరఫరా చేసుకోవచ్చని టిటిడి అధికారులు ప్రకటించడంతో స్థానికులు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ప్రైవేట్ నీళ్ళట్యాంకర్ల భారం తప్పదా!?:**

పుణ్యక్షేత్రం తిరుమలలో నీటి అవసరం ఎక్కువే. వినియోగం రోజుకు 43లక్షల గ్యాలన్ల నీరు అవసరమవుతుంది. ఈ నేపథ్యంలో జలాశయాల్లో నీరు అడుగంటిపోతుండటంతో టిటిడి అధికారులు నీటిని సరఫరాచేయలేక చేతులెత్తేశారు. దీంతో తిరుమలలో ఉంటున్న స్థానికులు, హోటళ్లు, మఠాలు అవసరమైన మేరకు నీటిని వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా తిరుపతి నుండి నీళ్లట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలుచేసుకోవచ్చని ,ఇందుకు టిటిడి విజిలెన్స్ అధికారుల అనుమతి తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఇప్పటికే స్థానికులకు నీటి సరఫరా విషయంపై ఇచ్చిన నోటీసుల్లో కొన్ని అంశాలు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తిరుపతినుండి ప్రైవేట్ నీళ్ళట్యాంకర్లు నీటిని కొనుగోలు చేయక తప్పదనేది అందరిలోనూ ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవైపు తిరుపతిలోనే ట్రాక్టర్ నీళ్లట్యాంకర్ 500రూపాయల నుండి 700 రూపాయలవరకు సరఫరా చేస్తున్నారు. లారీల ద్వారా నీటిని 1,500రూపాయలవరకు నీటిని విక్రయిస్తున్నారు. ఇప్పుడు తిరుమలకు నీటి సరఫరా చేయాలంటే ప్రైవేట్ నీళ్ల ట్యాంకర్లు యజమానులు అమాంతం ధర పెంచడమేగాక ఘాట్‌లో నీటిని సరఫరా చేయడానికి మరింతగా డిమాండ్ చేసే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మరీ తిరుమల లోని హోటళ్లు, మఠాలు, స్థానికులు తప్పనిసరిగా మరో మూడునెలల వరకు నీళ్లట్యాంకర్లు తెప్పించుకోవడం తప్పదు. మరీ ఈ సమయంలో టిటిడి కూడా పుష్కలంగా వర్షాలకోసం కారేరిష్టి వరుణయాగం చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు. ఈ యాగం వల్ల వానలు కురుస్తాయని, జలాశయాలకు నీరు చేరుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# భారీగా నిధులు

>> రైలు మార్గానికి కోటి రూపాయలు, చిక్‌జాజూర్-రాయదుర్గం-బళ్లారిల మధ్య 184 కిలోమీటర్ల విద్యుత్ రైలు మార్గానికి రూ.73.51 కోట్ల రూపాయలను కేటాయించారు. భద్రతా చర్యలలో భాగంగా ఆర్‌ఓబిలు, ఆర్‌యూబిల నిర్మాణానికి రూ.349.40 కోట్లు, ట్రాఫిక్ సదుపాయాల కల్పన కోసం రూ.145.84 కోట్ల రూపాయలను కేటాయించారు.

## వారం - వర్జ్యం

తేది : 25-08-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, శ్రావణమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.3.40,
భరణి సా.4.44,
వర్జ్యం తె.4.19-5.52,
దు.సా.4.51-5.41,
శుభసమయం : ఉ.7.00-7.40, సా.5.45-6.20
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి యోగదాయకంగా వుంటుంది. వస్తులాభం.

**వృషభం :** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ఆర్థికపరమైన లావాదేవీలు ఆశాజనకంగా వుంటాయి. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సంతానం నుండి ధనలాభం.

**సింహం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండటం అన్ని విధాల మంచిది. ప్రయాణాలు చేస్తారు.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి సంతోషకరం.

**తుల :** సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. సేవా కార్యక్రమాలలో చురుకుగా వుంటారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన శ్రమ ఫలితం దక్కుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు పొందుతారు.

**మకరం:** పారిశ్రామిక, కళా, సినిమా రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**కుంభం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైఎస్సార్సీలో పలువురు నేతలకు కీలక పదవులు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో వైకాంగ్రెస్‌పార్టీనిబలోపేతం చేసే దిశలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి కార్యచరణ చేపట్టారు.పార్టీ కార్యవర్గ పునర్‌నిర్మాణంపై దృష్టిపెట్టారు.అందులో భాగంగా కీలక మార్పులు, చేర్పులకు పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తాజాగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పార్టీ అనుబంధ విభాగాలకు రాష్ట్ర అధ్యక్షులను నియమించారు. అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకాలకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయం ఒకప్రకటన విడుదల చేసింది. దీంతో పలువురు నేతలకు కీలక పదవులు దక్కాయి. మహిళా, రైతు, మైనార్టీ, న్యాయ, గ్రీవెన్స్ విభాగాల అధ్యక్షులుగా ఇప్పటి వరకూ ఉన్న వరదు కల్యాణి, ఎంవీఎస్ నాగిరెడ్డి, ఖాదర్‌బాషా, మనోహార్‌రెడ్డి, నారాయణ మూర్తిలను మళ్లీ కొనసాగించారు. ఇక ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడిగా గౌతంరెడ్డికే మళ్లీ బాధ్యతలను అప్పగించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా వెన్నపూస రవీంద్రరెడ్డి రాష్ట్ర మున్సిపల్ విభాగం అధ్యక్షుడిగా రేపాల శ్రీనివాస్ రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షుడిగా నాగార్జున యాదవ్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షురాలిగా వంగపండు ఉష, రాష్ట్ర ఐటీ విభాగం అధ్యక్షుడిగా పోనమరెడ్డి సునీల్ నియమితులయ్యారు. అలాగే రాష్ట్ర వికలాంగుల విభాగం అధ్యక్షుడిగా బందెల కిరణ్ రాజు, రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఇద్దరు ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి , చంద్రశేఖరరెడ్డిని రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం అధ్యక్షురాలిగా చిన్నమ్మను నియమించారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 4న సిఎం చంద్రబాబు పట్టువస్త్రాలు



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వతేదీ వరకు జరగనున్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్స వాల్లో తొలిరోజు 4వతేదీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారని టిటిడి ఇఒ జె.శ్యామలరావు తెలిపారు. 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం జరుగుతుందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్స వాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, అశేష సంఖ్యలో విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు, పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఆలయ మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్‌స్క్రీన్లు ఏర్పాటు జరుగుతుందన్నారు.టిటిడిలోని అన్ని విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ శ్రీధర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవితో కలసి సుదీర్ఘసమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ ఈ ఏడాది శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తామని, పెరటాసి మాసం కూడా వస్తున్నందున భక్తుల రద్దీ అత్యధికంగా ఉంటుందన్నారు. అన్ని విభాగాల అధికారులతో,

> - భక్తులకు సాఫీగా వాహనసేవల వీక్షణ
> - మాఢవీధుల్లో గ్యాలరీలు, పెద్ద డిజిటల్ స్క్రీన్లు
> - బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి ఇఒ వివరణ

జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వార్షిక బ్రహ్మోత్స వాల్లో ముఖ్యంగా అక్టోబర్ 4వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి పెద్దశేషవాహనసేవ, అక్టోబర్ 8వతేదీ గరుడసేవ ముఖ్యమన్నారు. ఈ గరుడసేవరోజు తిరుమలకు ద్విచక్రవాహనాలను నిషేధిస్తున్నామన్నారు. భక్తులకు చక్కటి సేవలందించేందుకు 4వేలమంది శ్రీవారిసేవకులు, స్కౌట్స్ గైడ్స్,ఇతర విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి అదనపు సిబ్బంది ఏర్పాటు చేసుకుంటామన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, క్యూలైన్లలో అన్నప్రసాదం, పాలు,అల్పాహారం నిరంతరాయంగా వితరణ ఉంటుందన్నారు. తిరుమలలో తక్కువ గదుల లభ్యత ఉన్నందున ,తిరుమలలో గదులు లభించని భక్తులు తిరుపతిలో బస చేయాలని కోరుతున్నామన్నారు.

అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు దాతలకు గదులు కేటాయింపు రద్దుచేశామన్నారు. నిత్యం కామన్ కమాండ్ కంట్రోల్ కేంద్రం ద్వారా భద్రత పర్యవేక్షణ జరుగుతుందన్నారు. సుమారు 7లక్షల లడ్డూలు బఫర్‌స్టాక్ ఉంచతామన్నారు. 4వతేదీ నుండి 12వరకు జరిగే బ్రహ్మోత్స వాల్లో ఉదయం 8గంటలకు వాహనసేవలు మొదలవుతాయని, రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు. గరుడసేవ మాత్రం 8వతేదీ సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుందని తెలిపారు. ఈ ఏడాది సామాన్యభక్తులకు సకల ఏర్పాట్లు చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## శాశ్వత క్యూలైన్లతోనే ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ

**- అలిపిరిలో దివ్యదర్శనం టోకెన్లు పునఃప్రారంభం - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవేంక టేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న సామాన్య భక్తులకు మరింత సులభంగా టైమ్‌స్లాట్ సర్వదర్శనం (ఎస్ఎస్‌డి)టోకెన్ల జారీప్రక్రియ సులభతరం చేయనున్నట్లు టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. ఇందుకు టోకెన్ల జారీప్రాంతంలో శాశ్వత క్యూలైన్లు, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి మెట్లమార్గంలో దివ్యదర్శనం టోకెన్ల జారీని పునఃప్రారంభించేందుకు సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలించారు. శనివారం మధ్యాహ్నం టిటిడి ఇఒ జె.శ్యామలరావు, సివిఎస్‌ఒ శ్రీధర్, జెఇఒ వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్‌తో కలసి ఆయన తిరుపతిలో టైమ్‌స్లాట్ సర్వదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను టిటిడి జలప్రసాదాన్ని, లగేజీ కౌంటర్లను తనిఖీ చేశారు. కమాండ్ మాస్టర్ కంట్రోల్ రూమ్, ఎస్వీబిసి పాతపరిపాలన భవనాన్ని పరిశీలించారు.

## ప్రజాభివృద్ధికి అందరం పనిచేద్దాం

**-గ్రామసభల ద్వారా గ్రామాలు అభివృద్ధి - సిబిఐ మాజీ అధికారి జెడి లక్ష్మీనారాయణ**



**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజాభివృద్ధికి రాజకీయాలకతీతంగా అందరూ కలసి పనిచేద్దామని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామాలన్నీ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు,గ్రామ సభలద్వారా గ్రామాలు పూర్తిఅభివృద్ధి చెందుతాయని అన్నారు. చాలాకాలం తరువాత తిరుమలకు చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకుని స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గ్రామ సచివాలయ ఉద్యోగులకు చంద్రబాబు మంచి కబురు

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం మంచికబురు చెప్పింది. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాల స్థాయిలోనే బదిలీలకు అవకాశం కల్పిస్తోంది. బదిలీ కోరుకుంటున్న ఉద్యోగులు ఈ నెల 27 లోగా అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ లు పరిశీలించి వాటిని ప్రాదాన్యత కేటగిరీల వారీగా విభజిస్తారు. ఈనెల 29,30 తేదీల్లో బదిలీల కౌన్సిలింగ్ కు దరఖాస్తు చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు హాజరు కావాల్సి ఉంటుంది. పాలనా కారణాలు ఉంటే ఏ ఉద్యోగినైనా తప్పనిసరిగా బదిలీ చేసే అధికారం కూడా కలెక్టర్ లకు ఉంటుందని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. అలాగే ఏసీబీ, విజిలెన్స్ కేసులు ఉన్న ఉద్యోగులను బదిలీలకు అనర్హులుగా పేర్కొంది. బదిలీ అయిన ఉద్యోగులకు టీటీఏ గానీ మరే ఇతర ప్రయోజనాలు కూడా లభించవు. ఏ ఉద్యోగి తమ స్థానిక గ్రామ వార్డుల్లో పోస్టింగ్ కోసం దరఖాస్తు చేయకూడదు. నాన్ ఐటీడీఏ ప్రాంతాలతో పోలిస్తే ఐటీడీఏ ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యత ఇస్తారు. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్, విభిన్న ప్రతిభావంతులు వితంతువులు ,గిరిజన ప్రాంతాల్లో రెండేళ్ల మించి పన చేసిన వారు బదిలీకి అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది.

# నవంబరులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం: మంత్రి నారా లోకేశ్

**విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పాఠశాల విద్యలో అనుహ్యమైన మార్పులు తీసుకుని వస్తామని మానవవనరుల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేసారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నవంబరులో నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఉన్నత విద్య, నైపుణ్య గణనపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన పలు అంశాలపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు."ఎక్స్" వేదికగా ఆయన ఈ సమాచారాన్ని వెల్లడించారు.విద్యా సమీక్షలో లోకేష్ పరిశ్రమల యజమానులు, జాబ్ పోర్టల్స్ నిర్వాహకులతో మాట్లాడి మెరుగైన నైపుణ్య గణనకు సలహాలు తీసుకోవాలి. నైపుణ్య గణన తర్వాత యువతకు నైపుణ్యాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి. సర్వే ద్వారా వివరాలతో యువత విద్యార్హతలు ,ఉపాధి, నైపుణ్యాలను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుంది. ఈ సమాచారాన్ని ప్రముఖ కంపెనీలు నేరుగా చూసేందుకు అవకాశం కల్పింస్తాం. దీంతో కంపెనీలకు అవసరమైన నైపుణ్యమున్న యువతను నేరుగా ఎంపిక చేసుకునే విధానం అందుబాటులోకి వస్తుంది. పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధమయ్యాక మంగళగిరిలో ప్రయోగాత్మకంగా గణన చేపట్టాలి అని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో సైన్స్ ఫేర్, క్రీడా పోటీలు నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలు పెంపొందించేందుకు అవసరమైన కిట్లు అందించాలని సూచించారు. పాఠశాల విద్యఅధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో ఏ స్థాయిలో ప్రశ్నపత్రాలు లీకైనా కఠిన చర్యలు తీసుకుంటాం. బడుల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ కొనసాగుతోంది.

అనకాపల్లి అనాథ ఆశ్రమంలో కలుషిత ఆహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన నేపథ్యంలో ఇలాంటి ఘటపలే పునరావృతం కాకుండా వాటిల్లో నిరంతరం తనిఖీలు చేపట్టాలి. పాఠశాలల్లో ఆయాలు, రాత్రి కాపలాదారులకు పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించడానికి చర్యలు తీసుకోవాలి అనిలోకేశ్ ఆదేశించారు. యువతకు ఉపాధి కల్పించేందుకే నైపుణ్య గణన నిర్వహిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

# ఆచార్య నాగార్జున వర్సిటీలో అరబిక్ భాషపై సర్టిఫికేట్ కోర్సు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 24,ప్రభాతవార్త :** వర్సిటీలోని అంతర్జాతీయ విద్యార్థుల విభాగం ఆధ్వర్యంలో "సర్టిఫికేట్ కోర్సు ఇన్ అరబిక్ లాంగ్వేజ్" అనే మూడు నెలల వ్యవధి కలిగిన కోర్సును ప్రారంభిస్తున్నట్లు ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ సెల్ డైరెక్టర్ ఆచార్య పి.పద్మావతి తెలిపారు.ఈ కోర్సు తరగతులను గుంటూరులోని అభ్యుదయ మహిళా కళాశాల ప్రాంగణంలో ప్రతిరోజు సాయంత్రం రెండు గంటలపాటు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సుతో గల్ఫ్ దేశాల్లో,కార్పొరేట్ కంపెనీల్లో అపార ఉద్యోగావకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ ఉపకులపతి ఆచార్య గంగాధరరావు తెలియజేశారు.గుంటూరు పరిసర ప్రాంతాలవారికి అందుబాటులో ఉండేలా ఈ తరగతులను అభ్యుదయ మహిళా కళాశాల్లో నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈకోర్సుకు 8వ తరగతి చదివిన ప్రతి ఒక్కరూ అర్హులేనని,ఈ కోర్సుకు మూడు నెలలకు మొత్తం రూ.2,000లు రుసుము చెల్లించాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం తెలిపారు.గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు చేయాలనుకునేవారు,విద్యార్థులు సది వ్వినియోగం చేసుకోవాలని విశ్వవిద్యాలయ ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య రత్న షీలామణి తెలిపారు.ఈకోర్సును హైదరాబాద్ ఇఫ్లూ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి చేసి నిష్ణాతులైన డాక్టర్ షేక్ మహ్మద్ ఇషాక్ ఆధ్వర్యంలో తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు అభ్యుదయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ రోహిణిదేవి ని నేరుగా కలసి ప్రవేశాలు పొందవచ్చని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 0863-2231359, 9848139454లను సంప్రదించాలని ఆచార్య పద్మావతి సూచించారు.

# ఎక్కువసమయం నిరీక్షణ లేకుండా కంపార్టుమెంట్లలోని భక్తులకు దర్శనం

**- ఆలస్యం లేకుండా భక్తులను వదలాలి - అనధికార పార్కింగ్‌పై ఆగ్రహం**




**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వచ్చిన భక్తులు సాఫీగా స్వామివారిని వీలైనంత తక్కువసమయంలో దర్శనం చేసుకునేలా చూడాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. వైకుంఠం కంపార్టుమెంట్లలోంచి భక్తులను దర్శనానికి ఆలస్యం లేకుండా వదలాలన్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లనుండి భక్తులను దర్శనానికి పంపిన వెంటనే పారిశుధ్యచర్యలు చేపట్టాలని ఆదేశించారు. కృష్ణతేజ కూడలి వద్ద భక్తులు క్యూలైన్లలోనికి ప్రవేశించే మార్గాల వద్ద కొందరు ప్రైవేట్ ట్యాక్సీ, జీపు డ్రైవర్లు అడ్డంగా పార్కింగ్ చేయడాన్ని చౌదరి గమనించారు. దీనిపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనధికారిక పార్కింగ్ నివారించేందుకు స్థానిక పోలీసులతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం వేకువజామున 4గంటలనుండి ఉదయం 6గంటల వరకు వైకుంఠమ్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. భక్తులకు పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీని గమనించారు. ఈ తనిఖీల్లో వైకుంఠమ్ ఎఇఒ గంగాధరం, మునిరత్నం, విఎస్ఒ అల్లంసురేంద్ర ఉన్నారు.

# రూరల్ డిఎస్పీని ఢీ కొట్టిన వాహానం

**గాయాలతో చికిత్స పొందుతున్న అధికారి**

**వెంకటాచలం(నెల్లూరు) ఆగస్టు 24 ప్రభాతవార్త**

జిల్లా ఎస్పీ అదేశాలతో అక్రమంగా మత్తు పదార్దాలు రవాణా జరుగుతుందని సమాచారం రావడంతో రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు తెల్లవారు జామున వెంకటాచలం టోల్‌ప్లాజా వద్దకు పోలీసు సిబ్బందితో కలిసి వాహానాలు తనిఖీ చేపట్టారు.మత్తు పదార్దాలు రవాణా చేస్తున్న వాహానం ఆపినట్టే ఆపి,ఒక్క సారిగా డిఎస్పీ మీదకు వాహానం దూసుకెళ్లింది. దీంతో డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్‌రావు గాయాలు అయినాయి.వాహనం అపకుండా వేగంగా పోదలకూరు వైపు వెళ్లింది. పోలీసులు వాహానంను పట్టుకునేందుకు పోదలకూరు, సంగం, అత్మకూరు, పోలీసు స్టేషన్‌లకు సమా చారం ఇచ్చారు. దీంతో అత్మకూరు సమీపం లోనని మర్రిపాడు మండలం, కోనసముద్రం వద్ద వాహానాన్ని చేజ్ చేసిన అత్మకూరు సిఐ గంగాధర్ వాహానం అదుపుతప్పి పోలాల్లోకి దూసుకెళ్లింది.దీంతో సిఐ గంగాదర్‌కు స్వల్ప గాయాలు అయినా విచారిస్తున్నారు.

# వెన్నపూస రవీందర్‌రెడ్డికి వైఎస్సార్సీ తరపున రాష్ట్రస్థాయి పదవి



**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్‌సిపి పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా అనంతపురం మాజీ జడ్పి ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డిని నియమించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ తరుపున పోరాడేతత్వం ఉన్న రవీందర్‌రెడ్డికి ఈ పదవి అప్పగించడం విశేషం. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ తరపున రాప్తాడు జడ్పిటిసిగా గెలుపొందిన ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. అప్పట్లో కాంగ్రెస్ తరపున జిల్లా పరిషత్‌లో వివిధ సమస్యలపై గట్టిగా మాట్లాడి పార్టీ తరుపున మంచి పేరు తెచ్చుకున్నారు. మాజీ ఎ మ్మెల్సీ, మాజీ రాష్ట్ర ఎన్జీవో నేత వెన్నపూస గోపాల్‌రెడ్డి కుమారుడైన రవీంద్రారెడ్డి తనదైన శైలిలో పార్టీ కోసం కష్టపడ్డాడు. రాయలసీమ పశ్చిమ పట్టభద్రుల స్థానానికి వైసీపీ తరపున రవీంద్రరెడ్డి పోటీ చేసి టిడిపి అభ్యర్థి చేతిలో గతంలో ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రస్తుతం అధికారంలో ఉన్న నేపథ్యంలో పలు నియామకాలను పార్టీ తరపున వైసీపీ చేపట్టడం అందులో భాగంగా వెన్నపూస రవీంద్రారెడ్డికి వైసీపీ పంచాయితీ రాజ్ రాష్ట్ర విభాగం అధ్యక్షునిగా నియమించారు. ఈ నియామకం పట్ల వెన్నపూస రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో హార్షం వ్యక్తం చేస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు త ఎలియజేశారు. పంచాయితీ రాజ్ విభాగపు పటిష్టత కోసం, పార్టీ అభివృద్ధి కొరకు వైఎస్ఆర్‌సిపి పార్టీ ప్రజా ప్రతిని ధులను, నాయ కులను, కార్యకర్తలను కలుపు కుంటూ అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : VISAKHAPATNAM**

**"ape-Procurement Tender Notice"**

Tenders are invited from APEPDCL for supply of Meters, Furniture through ape-Procurement. For further details please visit **www.apeprocurement.gov.in** Phone No.: **0891-2582302, 303** Email: **cgm_pmm@apeasternpower.com**

Advt-26 **Chief General Manager (P&MM)**

# భక్తులకు అసౌకర్యం కలగకుండా తాగునీటికి చర్యలు

**- అదనంగా 11లక్షల గ్యాలన్ల నీరు సరఫరా - టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు తాగునీటి అసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఇఒ జె. శ్యామల రావు తెలిపారు. రోజువారీగా తిరుపతి నగరపాలకసంస్థ నుండి 11లక్షల గ్యాలన్లనీరు తిరుమలకు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తిరుమ లలో ప్రస్తుతం జలాశయాల్లో ఉన్న నీరు డిసెంబర్ ఆఖరువరకు వస్తుందని, ఎలాంటి ఇబ్బందులు లేదన్నారు. కైలాసగిరి రిజర్వా యర్ నుండి మరో 10ఎంఎల్‌డి తిరుపతికి సరఫరా కానుందన్నారు. తిరుపతికి నీటి సరఫరాను పెంచడానికి అదనపు పైప్‌లైన్ వేయడానికి టిటిడి 40కోట్లు రూపాయలు మంజూరు చేసిందన్నారు. తిరుపతి నగరపాలక సంస్థకు టిటిడి మొదటి విడతగా 5.62కోట్ల రూపాయలు విడుదల చేసిందన్నారు.

# విద్యుత్ సంస్థల్లో కోర్టుతీర్పుల ప్రకారం ప్రమోషన్లివ్వాలి

**విద్యుత్ బిసి, ఒసి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ సుప్రీంకోర్టు, ఏపి, తెలంగాణ హైకోర్టులు ిచ్చిన తీర్పుల మేరకు ప్రమోషన్లను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ బిసి, మరియు ఓసి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ప్రమోషన్లలో రిజర్వేషన్లలో జరుగుతున్న అనేక తప్పిదాలను సరిచేస్తూ గతంలో నాగరాజ్ మరియు జెర్నాల్‌సింగ్ కేసుల ద్వారా కొన్ని ప్రొసీజర్‌లు, పారామీటర్స్ ఫాలో అవ్వాలని తీర్పులిచ్చారని, అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యుపి 4414 ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రమోషన్లు ఇచ్చేప్పుడు కొన్ని పేరామీటర్స్ ఫాలో అవ్వాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ద్వారా ప్రమోషన్స్ పొందిన రిజర్వ్‌డ్ ఉద్యోగికి ఇన్ అడ్డిక్వాసి వుంటే తప్ప తరువాత ప్రమోషన్‌ను కాన్షిక్యుషియల్‌గా సీనియార్టి ఇచ్చి ప్రమోషన్స్ ఇవ్వకుండా క్యాచ్ ఆఫ్‌రూల్ ఫాలో అవ్వాలని ఎం నాగరాజ్ కేసులో చెప్పిన విధంగా కొన్ని ప్రమాణాలను పాటిస్తూ మాత్రమే ప్రమోషన్లనివ్వాలని తీర్పు ఇచ్చారని ఈ తీర్పు ఆధారంగా తెలంగాణ సెక్రటేరియెట్‌లో రివ్యూ చేసి కొంతమంది సీనియార్టిని రివైస్ చేసి రిజర్వేషన్ కూడా ఇచ్చారు. అంశాలన్ని పరిశీలించి 2011 నుండి రివ్యూ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని తీర్పు ఇస్తే, ఆతీర్పును అమలు చేయని నేపథ్యంలో విద్యుత్ బిసి ఓసి ఉద్యోగుల సంక్షేమసంఘాలు రెండు రాష్ట్రాల్ల కంటెంప్ట్ ఫైల్ చేయగా తెలంగాణలో అన్ని రకాల ప్రమోషన్లు నిలిపివేసి రివ్యూ చేస్తున్నారని, కానీ ఏపిలోమాత్రం ఒక వర్గానికి కొమ్ముకాసి, మిగతా వర్గాలను దూరం చేసుకున్న గత ప్రభుత్వ ఆదేశాలతో కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పాతపద్దతిలోనే ప్రమోషన్లు ఇస్తున్నారన్నారు.

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 3rd September 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 19.08.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | RAMACHANDRAPURAM | | | | |
| 521 | KATARI SURESH | 7406214 | 1 | 371371.2 | 73.8 |
| 522 | MOSALLA MANGA | 4457976 | 1 | 826212.79 | 177.5 |
| 523 | POSAPALLI RAVI | 4576322 | 5 | 472576.22 | 89.7 |
| 524 | PULUGURTHA PAPA | 4671439 | 1 | 27035.9 | 6 |
| 525 | BATTULA SHIVAPRASAD | 4493891 | 1 | 48901.67 | 10.5 |
| 526 | KOLLI KALYAN | 4498844 | 3 | 168928.74 | 33 |
| 527 | B S S MURTHY MARRIPUDI | 7400288 | 1 | 143678.38 | 27.8 |
| 528 | MORTA VARAPRASAD | 4653547 | 3 | 212611.22 | 41.5 |
| 529 | MEDISETTI VEERA VENKATA SATYANARAYANA | 4778305 | 1 | 101199.16 | 19.9 |
| 530 | KAATHETI GEETHA | 4601626 | 1 | 24795.1 | 5 |
| 531 | RAYI PAVAN | 4791331 | 1 | 27333.76 | 5.4 |
| 532 | RUDRAKSHALA NAGESH | 4418504 | 2 | 147835.68 | 29 |
| 533 | BORRA PAVAN KALYAN | 4676575 | 1 | 52233.52 | 11.2 |
| 534 | KUKKALA VENKATESH | 4799155 | 1 | 40713.38 | 7.9 |
| 535 | PITHANI SRINIVAS | 7391498 | 3 | 214111.79 | 43 |
| 536 | YANTAPALLI SATISH | 7641653 | 1 | 212646.92 | 41.2 |
| 537 | NANDIKOLLA VENKATA RAMANA | 4452252 | 1 | 187702.45 | 34.6 |
| 538 | LANKA RAJU | 4784925 | 1 | 48714.97 | 9.6 |
| 539 | DUGGANA SIVA SAI | 7528154 | 1 | 229788.82 | 45 |
| 540 | REDDIPALLI SURYA BHASKARI | 7525630 | 1 | 55703.64 | 12 |
| | RAZOLE | | | | |
| 541 | ANNAMNEEDI SRINIVASA RAO | 7722402 | 3 | 431532.77 | 83.8 |
| 542 | GUBBALA NOV KUMAR | 7842880 | 3 | 161027.23 | 30.2 |
| 543 | YERUBANDI VENKATA SUDHAKAR | 7651822 | 1 | 17031.23 | 3.4 |
| 544 | KANDREGULA SRINIVAS | 7559455 | 2 | 298205.07 | 58.7 |
| 545 | ACHANTA GOPALA KRISHNA | 7707002 | 3 | 746996.43 | 146.3 |
| 546 | YANDRA SUJATHA | 7740698 | 1 | 150547.96 | 29.9 |
| 547 | SUNDARANEEDI SURIBABU | 7650736 | 1 | 33178.75 | 7 |
| 548 | BONDADA GIRIDHAR | 7803468 | 3 | 192588.75 | 44.5 |
| 549 | DEVARAPALLLI SRINIVASA RAO | 7734717 | 1 | 114987.49 | 22.2 |
| 550 | GUDAPALLI RAJA RAMESH | 7598955 | 1 | 206043.38 | 40.6 |
| 551 | JILLELLA SRINIVAS | 7734694 | 1 | 178127.1 | 34.5 |
| | RAYAVARAM | | | | |
| 552 | CHALLA SURESH | 4544079 | 1 | 16441.13 | 3.5 |
| 553 | MATHA SURYA NARAYANA MURTHY | 4779890 | 2 | 70324.81 | 14.5 |
| 554 | PEKANA ASHOK | 4522282 | 1 | 18505.13 | 3.7 |
| | KOTHAKOTA | | | | |
| 555 | GOGETI GANESH | 4663548 | 1 | 58748.87 | 11.5 |
| 556 | NANDAMURI RAMESH | 7644263 | 2 | 122189.14 | 23.8 |
| 557 | YARRAMSETTY KIRAN KUMAR | 4726549 | 1 | 168277.59 | 33.5 |
| 558 | RONGALA KRANTHI | 4667745 | 1 | 86167.05 | 16.8 |
| 559 | KOTARI RAJU | 7865794 | 1 | 275170.19 | 54 |
| 560 | SOMIREDDY SIVA | 4656750 | 1 | 60840.73 | 12.3 |
| 561 | DOLA NAGESWARA RAO | 4779497 | 1 | 27481.8 | 5.5 |
| 562 | ADDURI DORABABU | 4789240 | 2 | 160864.84 | 33.4 |
| 563 | KOTA RAMANAMMA | 4792220 | 1 | 170583.64 | 33.7 |
| 564 | KOLANTI SRINU | 4573527 | 3 | 136523.35 | 27.6 |
| | MUMMIDIVARAM | | | | |
| 565 | GUDDATI SRIRAMAKRISHNA | 4799996 | 1 | 38597.14 | 7.6 |
| 566 | MATSA RAVI KRISHNA | 4786625 | 1 | 20269.43 | 4 |
| 567 | ANNABATHULA RAJARAJESWARI | 4784062 | 1 | 84314.83 | 19.5 |
| 568 | RAYAPUREDDY DURGAMANIKANTA | 7865710 | 2 | 354513.46 | 70.3 |
| 569 | CHAVAN MAHESH | 7554096 | 1 | 67315.35 | 13 |
| 570 | GUTTALA LAKSHMI DURGA | 4793058 | 1 | 35720.29 | 7 |
| 571 | MATTAPARTHI SANTHI KUMARI | 4785828 | 1 | 44373.91 | 9 |
| 572 | ARDANI RAMAKRISHNA | 4684050 | 1 | 14265.64 | 3 |
| 573 | CHINTA APPARAO | 4798449 | 1 | 41886.1 | 8.1 |
| 574 | MUMMIDIVARAPU DIVYABHARATI | 4609856 | 3 | 281317.46 | 54.3 |
| 575 | ANALA HARIBABU | 7570014 | 3 | 253371.07 | 48.7 |
| 576 | VEEDHI VIJAY | 7674959 | 1 | 137864.84 | 27.2 |
| 577 | YAVANMANDA NAGA RAJU | 4523127 | 3 | 1031756.44 | 204.8 |
| 578 | SAVARAPU PANDU | 4787351 | 1 | 159882.45 | 31.5 |
| | KOTHAPETA | | | | |
| 579 | DIVVI DIVYA | 7702937 | 1 | 46746.25 | 9 |
| 580 | TOTHARAMUDI SREENU | 4792189 | 1 | 46412.04 | 9 |
| 581 | ANALA PRASANTH | 4592378 | 1 | 83184.4 | 16.1 |
| 582 | MURKONDA NAGA DURGA PRASAD | 4777503 | 2 | 252344.12 | 49.4 |
| 583 | KADA VEERA VENKATA RAMANA | 7774219 | 2 | 211865.9 | 42.1 |
| 584 | DANGENTI GANGA SATYAVENI | 4798076 | 1 | 67337.58 | 14.4 |
| 585 | ADAPA SATYA | 4646314 | 1 | 20516.46 | 4 |
| 586 | GEDDADA DHANARAJU | 4794380 | 1 | 39745.26 | 7.8 |
| 587 | MAMIDISETTI DURGA | 7682159 | 1 | 91227.35 | 17.6 |
| 588 | NAIDU HARI PRASAD | 4779671 | 1 | 18714.14 | 3.8 |
| 589 | BASANABOYINA KEERTHI KALYAN | 4798503 | 3 | 314782.77 | 61.1 |
| 590 | GIDLA VEERAMANI | 7750518 | 1 | 185292.2 | 35.8 |
| 591 | CHINTA SIDDARDA KUMAR | 4657340 | 1 | 140365.8 | 27.1 |
| 592 | JONNADA MOHAN KUMAR | 7446967 | 1 | 27080.15 | 5.3 |
| 593 | ANYAM MANI CHAKRAVARTI | 7469511 | 2 | 402422.15 | 75.7 |
| 594 | KOTA SATISH | 4561054 | 1 | 70020.65 | 13.5 |
| 595 | VASAMSETTI DHANARAJU | 4798595 | 2 | 242858.37 | 46.9 |
| | CHODAVARAM | | | | |
| 596 | PENTA DURGARAJU | 7490445 | 1 | 57972.38 | 11.59 |
| 597 | POTNURI VINAY KUMAR | 4613467 | 2 | 125596.24 | 27.81 |
| 598 | PASUPULETI HEMA | 4800963 | 2 | 234053.6 | 45.66 |
| 599 | DARLA ANAND | 4388875 | 3 | 124614.49 | 25.53 |
| 600 | RONGALI SATYAVATHI | 7381578 | 1 | 494606.65 | 96.38 |
| 601 | GORLE SRAVAN KUMAR | 7824441 | 1 | 99882.91 | 25.56 |
| 602 | BATTU ASEERVADAM | 4782760 | 1 | 91372.46 | 19.53 |
| 603 | ABOTHU PAVANI | 4572594 | 3 | 268629.36 | 52.88 |
| 604 | CHINNAM RAJESH | 4613766 | 1 | 138482.25 | 29.28 |
| 605 | RAMUNAIDU CHINNI | 4787290 | 2 | 314892.2 | 61.09 |
| | TUNI | | | | |
| 606 | CHIKATLA CHANDRASEKAR | 7844244 | 2 | 204446.45 | 40.5 |
| 607 | KOLLURU PRADEEP KUMAR | 7580093 | 3 | 675789.9 | 127.1 |
| 608 | GETTA NAGENDRA | 7867841 | 1 | 75165.98 | 14.6 |
| 609 | PADAMATA CHAKRI | 7856915 | 1 | 221814.85 | 43.6 |
| 610 | ARSI BABURAO | 7547491 | 1 | 241840.16 | 47 |
| 611 | PALLA SWAMY | 7864764 | 1 | 75847.08 | 14.7 |
| 612 | MARRI KUSARAJU | 4437028 | 1 | 73753.62 | 15.8 |
| 613 | KARRI SAI | 7717304 | 1 | 83052.94 | 16.1 |
| 614 | GOSALA SATYANARAYANA | 7855009 | 1 | 209293.5 | 41 |
| 615 | GEDDAM DHARMA SAI | 7544201 | 1 | 88888.8 | 19 |
| 616 | VADDADI SATYANARAYANA | 7604181 | 2 | 377594.08 | 73.9 |
| 617 | GUDUPU SIVA | 7615751 | 2 | 249926.03 | 49.8 |
| 618 | GIDUTURI MADHUBABU | 7872247 | 2 | 280879.09 | 54.8 |
| 619 | LOKAVARAPU DURGA PRASAD | 7859477 | 2 | 81631.71 | 16.1 |
| | ANAKAPALLE | | | | |
| 620 | NELLURI NAG | 4464468 | 2 | 140075.89 | 27.5 |
| 621 | MEDISETTY SIVA NARAYANA | 4352764 | 1 | 38879.82 | 7.5 |
| 622 | GUDALA SATYANARAYANA MUDIRAJ | 7712426 | 1 | 310745.51 | 60.6 |
| 623 | SARELLA SHANTI DAYANI | 4789872 | 1 | 57513.98 | 11.2 |
| 624 | ANAPARTHI PRASANNA LAXMI | 7776370 | 1 | 113164.39 | 22.1 |
| 625 | ANGULURI RAGHAVAN | 7486642 | 5 | 2400637.37 | 453.3 |
| 626 | MADDILA DORABABU | 4574332 | 1 | 199903.9 | 38.8 |
| 627 | BODEDA APPARAO | 4791418 | 2 | 39787.97 | 7.8 |
| 628 | KOTA SIVA RAJASEKHAR | 7424123 | 2 | 396640.67 | 76.5 |
| 629 | KUKKARA NAGA VENKATESH | 4363590 | 1 | 102853.08 | 20 |
| 630 | VEGI LAVANYA | 7731028 | 1 | 760366.15 | 148.6 |
| 631 | NAGIREDDI VENKATARATNAM | 4786781 | 1 | 141941.9 | 27.7 |
| 632 | BINDU ZACHARIA | 4779869 | 1 | 209413.76 | 41.1 |
| 633 | NARAYANA RAO MAROJU | 7837826 | 1 | 1010908.83 | 185.8 |
| 634 | ADAPA RAMESH | 4474516 | 3 | 117245.07 | 22.9 |
| | VADLAPUDI | | | | |
| 635 | MATHAM SUVARNA KUMAR | 4615344 | 1 | 16286.1 | 3.2 |
| 636 | BATHULA MANOJ KUMAR | 4409901 | 1 | 12097.06 | 2.4 |
| 637 | NASEEMA BEGUM | 4633659 | 3 | 115447.76 | 22.5 |
| | YELAMANCHILI | | | | |
| 638 | DIGUMARTHY CHANTI | 4762024 | 1 | 20312.07 | 4.06 |
| 639 | ADABALA SRINU | 4792056 | 1 | 116385.79 | 22.86 |
| 640 | MINAKUTI GANESH | 4777854 | 1 | 62287.68 | 12.19 |
| | VIJAYWADA - KANURU | | | | |
| 641 | AVULA BAJI | 3922389 | 1 | 249219.66 | 47 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank** VISAKHAPATNAM | 25 August 2024

# నల్ల మందు పేలుడుతో భార్యభర్తలు మృతి

## ప్రాణాపాయస్థితిలో బాలుడు

**గంగవరం,ఆగస్టు 24, ప్రభాతవార్త :** పవిత్రమైన శుక్రవారం వేళ తమ బిడ్డతో కలిసి దైవ ప్రార్థన చేశారు. ఆ రాత్రే వారి పాలిట కాలరాత్రిగా మారుతుందని ఎవరూ ఊహించలేక పోయారు. తమ బిడ్డతో ఇంట్లో ఆనందంగా గడుపుతుంటే ఊహించని రీతిలో ఇంట్లో నిల్వ ఉంచిన నల్లమందు డంప్ ఆకస్మికంగా పేలిపోయింది. కారణాలు ఏ విధంగా జరిగిందని సంబంధిత అధికారులు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఖాదర్‌బాషా నిర్లక్ష్యంతో తాను నిర్వహించే టపాకాయల వ్యాపారానికి సంబంధించి నల్లమందు డంప్‌ను తన ఇంట్లో నిల్వ ఉంచుకోవడమే అతను చేసిన మొదటి తప్పు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నల్లమందును తన ఇంట్లో ఉంచుకోవడంతో అతనితో పాటు అతని భార్య మృతి చెందడం, ఏ సంబంధం లేని పసిగుడ్డు అతని కుమారుడు తీవ్ర ప్రాణాపాయస్థితో ప్రాణాలు కొట్టుమిట్టాడుతున్న హృదయ విధారకమైన సంఘటన ఇది. వివరాల్లోకి.. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం గంగవరం పంచాయతీ పరిధిలోని మారేడుపల్లె సమీపంలో పలమనేరు, శంకర్‌రాయల్‌పేట రహదారి పక్కన పసలమందలో నివాసముంటున్న ఖాదర్‌భాషా టపాకాయలు తయారు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఖాదర్‌భాషా తాను నివాసం ఉంటున్న ఇంట్లోనే భారీ ఎత్తున నల్లమందు సామాగ్రిని, టపాకాయలను అక్రమంగా నిల్వ ఉంచడంతో ప్రమాదవశాత్తు తాను నిల్వ ఉంచిన నల్ల మందు డంప్ ఆకస్మికంగా పేలడంతో ఖాదర్‌భాషా(40)తో సహా భార్య రిహానా(35), కుమారుడు నవాజ్‌భాషాలు మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డారు. తన ఇంటి పక్కనే హేమంత్‌కుమార్‌కు చెందిన పశువుల కొట్టంలో ఉన్న రూ.2 లక్షలు విలువ చేసే రెండు పాడి ఆవులు, రెండు దూడలు దుర్మరణం చెందగా ఇల్లు పూర్తిగా కుప్పకూలిపోయి దాదాపు రూ.20 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. విషయం తెలుసుకున్న వెంటనే గంగవరం అర్బన్ సిఐ బొడ్డు ప్రసాద్ సిబ్బందితో సంఘున స్థలాన్ని పరిశీలించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించి, శిథిలాల కింద చిక్కుకున్న రిహానాను స్థానికుల సహాయంతో బయటకు తీసి, తీవ్రంగా గాయపడ్డ ఖాదర్‌భాషా, నవాజ్‌భాషాలను 108 వాహనంలో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో తిరుపతి రూయాకి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దంపతులు శనివారం ఉదయం మృతి చెందినట్లు సిఐ బొడ్డు ప్రసాద్ తెలిపిరు. సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



తెలంగాణ నుండి చిల్లకల్లుకు తరలిస్తున్న లిక్కర్‌ను స్వాధీనపర్చుకున్న స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి

# చిల్లకల్లుకు రవాణా చేస్తున్న తెలంగాణ లిక్కర్ పట్టివేత


**జగ్గయ్యపేట, ఆగస్టు 24, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు గ్రామానికి కారులో రవాణా చేస్తున్న లిక్కర్‌ను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది శనివారం తనిఖీల్లో కనుగొన్నారు. 51.68 లీటర్ల పరిమాణం కలిగిన 288 మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ మణికంఠరెడ్డి తెలిపారు. చిల్లకల్లు గ్రామానికి చెందిన మల్లెల అనిల్ అను పేరుగల నిందితుడిని అరెస్ట్‌చేసి, ఫోన్‌పే ద్వారా లిక్కర్ విక్రయ డబ్బులు స్వీకరిస్తున్నట్లు తెలుసుకుని రెండు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈనేరంలో ఇంకా ఎవరిపాత్ర అయినా ఉన్నదా అనే కోణంలో కూడా దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# అమరావతి రైతులతో సమావేశమైన ప్రపంచబ్యాంకు ప్రతినిధులు

విజయవాడ ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు ఈ రెండు బ్యాంకుల ప్రతినిధుల రాజధాని బృందం ఏపీ రాజధాని నగరం అమరావతిలో పర్యటించారు. నీరుకొండలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో రాజధాని రైతులతో కొందరు ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి అభివృద్ధి భూ సమీకరణ జీవనోపాధి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజధాని అభివృద్ధి పథంలో ఉండగా 2019 లో అధికారంలోకి వచ్చిన వైకాపా అమరావతిని సర్వనాశనం చేసింది. ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. మూడు రాజధానులకు వ్యతిరేకంగా మేం శాంతియుతంగా ఉద్యమించాం. అయినా వైకాంగ్రెస్ పార్టీ పా ప్రభుత్వం మాపై కక్షగట్టి సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మిమ్మల్ని జైలుకు పంపించారా? అని అడిగారు. ఎంతమంది జైలుకు వెళ్లారన్న ప్రతినిదులు ప్రశ్నకు రైతులు సమాధానమిస్తూ దాదాపు 150 మంది వరకు వెళ్లారని చెప్పారు. జగన్ ప్రభుత్వ వైఖరి కారణంగా 250 మంది వరకు మానసిక క్షోభతో మరణించారని చెప్పారు. తాము ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామన్నారు. మీరు సీఆర్డీఏకు స్వచ్ఛందంగానే భూములు ఇచ్చారా, ఎలాంటి రాజధానిని కోరుకుంటున్నారు, ప్రస్తుత ప్రభుత్వం అమరావతి నిర్మిస్తుందని నమ్మకం ఉందా., అని బ్యాంకుల ప్రతినిధులు రైతులను ప్రశ్నించారు.

అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉందని, ఈ ప్రాంతం అన్ని విధాలా అనువైందని రైతులు తెలిపారు. రాజధానిలో గతంలో ఎలాంటి పంటలు పండేవి, ప్రస్తుతం నీటి వసతి ఎలా ఉంది? అని బ్యాంకుల ప్రతినిధులు అడిగారు. ప్రస్తుతం సేద్యం లేదు కదా? మీ జీవనోపాధి ఎలా? అని రైతులను ప్రశ్నించారు. తాము కౌలు పైనే ఆధారపడి జీవిస్తున్నామని వివరించారు. ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులు నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఏఐఎస్‌ల నివాస సముదాయాలను చూశారు. వాటి గురించి సీఆర్డీఏ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నీరుకొండలోని ఎస్ఆర్ఎం, ఐనవోలులోని విట్ విశ్వవిద్యాలయాల ప్రాంగణాలకు వెళ్లారు. మరో బృందంలోని సభ్యులు రాజధానిలో రైల్వే అనుసంధానతను పరిశీలించారు. మంగళగిరి కృష్ణా కెనాల్ జంక్షన్ రైల్వే స్టేషన్లను చూశారు. ంగారం పండే భూములను చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని నిర్మాణానికి పైసా తీసుకోకుండా ఇచ్చాం.

బాబు మళ్లీ సీఎం కావడంతో అమరావతి అభివృద్ధికి రెక్కలొచ్చాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు ముందుకొచ్చిందని తెలిసి సంతో షించాం . ఇది అమరావతి పునర్నిర్మా ణానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఉదారంగా రుణ మిచ్చి అభివృద్ధికి తోడ్పడాలి అని రాజధాని రైతులు ప్రపంచ బ్యాంకు ఏడీబీ ప్రతినిధులను కోరారు.



# వానపల్లిలో నిన్న హామీ.. నేడు అమలు

## - చంద్రబాబు హామీ మేరకు ఇద్దరికి ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేసిన కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 24, ప్రభాతవార్త:** కొత్తపేట మండలం వానపల్లి గ్రామసభలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని 12 గంటల్లోనే అమలు చేసి చూపించారు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్. శుక్రవారం జరిగిన వానపల్లి గ్రామసభలో కొత్తపేట మండలం వానపల్లి గ్రామ పంచాయతీ సంఘంపాలెంకు చెందిన ఇళ్ల భగవాన్ (దివ్యాంగుడు), కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన చింతపల్లి నాగమల్లేశ్వర కిరణ్‌లకు ఎలక్ట్రి క్ స్కూటర్లు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మేరకు శనివారం ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కటి రూ.1.5లక్షల విలువ కలిగిన ఎలక్ట్రిక్ స్కూటర్లను కలెక్టర్ శనివారం అమలాపురం కలెక్టరేట్‌లో అందజేశారు. కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ వీరిరువురికి జిల్లా రవాణా అధికారి ఆధ్వర్యంలో డ్రైవింగ్ పరీక్ష నిర్వహించి సక్రమంగా డ్రైవింగ్ చేస్తున్నారని నిర్ధారణకు వచ్చిన తర్వాత వారు కోరిన రంగు గల స్కూటర్లను అందజేయడం జరిగిదన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన మరుసటి రోజే వాహనాలను అందజేయడం సంతోషంగా ఉందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, కొత్తపేట రెవెన్యూ డివిజినల్ అధికారి జివివి సత్యనారాయణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ పాల్గొన్నారు.

# రూ.18లక్షల విలువైన 350 కేజిల గంజాయి పట్టివేత

## వ్యాన్ సీజ్ - ఇద్దరు వ్యక్తుల అరెస్టు, నిరంతరం వాహనాల తనిఖీని కొనసాగిస్తాం:ఎస్పీ పంకజ్‌కుమార్ మీనా

**చింతూరు ఆగస్టు24 ప్రభాతవార్త** గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన చోట సిసికెమెరాల ఏర్పాటు చేస్తామని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24గంటలు వాహనాల తనిఖిని కొనసాగిస్తామని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు. మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో రూ॥18 లక్షల విలువైన 350కేజిల గంజాయి పట్టు బడటంతో శనివారం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణాను అడ్డుకట్టవేయటానికి 100రోజుల కార్యచరణ చేపట్టామని, కొత్తచట్టం బియన్‌యస్ ప్రకారం గంజాయితో సంబంధం ఉన్నవారిపై పిడియాక్ట్ కేసుపెడతామని, ఇతర రాష్ట్రాల పోలీసులతో సమన్వయం చేసుకోని గంజాయి అక్రమ రవాణాను అడ్డుకుంటామని అన్నారు. శుక్రవారం మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధి నుంచి వాహనంలో భారీ ఎత్తున గంజాయి రవాణా అవుతున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమా చారం ప్రకారం మోతుగూడెం యస్.ఐ.గోపాల్, ఆయన సిబ్బంది వాహనాల తనిఖి చేపట్టారని, అటుగా వచ్చిన టియస్07యుఎ 3969 నెంబరుగల అశోకాలైల్యాండ్ వ్యాన్‌ను తనిఖీ చేయగా బ్యాగుల్లో దాచిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయని, అందుల్లో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని గంజాయిన సీజ్‌చేశామని తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరిని పోలీసులు విచా రించగా ఒరిస్సాలోని కుర్మ నూర్‌కు చెందిన రెడ్డి అనే వ్యక్తి వద్ద మహారాష్ట్రకు చెందిన అన్సార్ ఆలీ, యూనస్ ముస్తాక్‌లు గంజాయి కొనుగోలు చేసి, మోతుగూడెం సమీపంలోని అడవిలో వ్యానులో లోడ్ చేసి మహారాష్ట్ర లోని లాతూర్‌కు తరలిస్తున్నట్టు విచారణలో తెలిపారని, మహారాష్ట్రకు చెందిన సంతోష్ అనే వ్యక్తి ,ఒరిస్సాకు చెందిన రెడ్డి పరారిలో ఉన్నారని, పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ॥18 లక్షలు ఉంటుందనిగంజాయితో పాటు లిక్విడ్ గంజాయిని ఒక సీసాలో ఉండగా సీజ్ చేసినట్టు తెలిపారు. సమావేశంలో చింతూరు సిఐ యం.గజేంద్ర కుమార్, మోతుగూడెం యస్.ఐ.గోపాల్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎయస్‌పి

# 26న దుర్గమ్మ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 24, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 26న కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నామని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. ఆలయ రాజగోపురం వద్ద ఉదయం 8 గంటలకు రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణునికి పూజాది కార్యక్రమాలు, అనంతరం గోపూజ, సాయంత్రం 5 గంటల కు దేవస్థాన పురాణ పండితులతో ఉపన్యాసం, సాయంత్రం 6.30గంటలకు ఉట్టికొట్టు వేడుకలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ దుర్గమ్మ, శ్రీ కృష్ణభగవానుని అనుగ్రహం పొందాలన్నారు.

- దుర్గమ్మ సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి:

దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ దర్శించుకున్నారు. ఆయన అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో పాల్గొన్నారు. ఆయన దుర్గమ్మ ను దర్శించుకున్న తరువాత దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

- నిత్యాన్నదానానికి రు.3లక్షల విరాళం:

దుర్గమ్మ ఆలయంలోజరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన ఎంవి సంధూజ, ఎం స్నిగ్ధ లు రు3లక్షలను విరాళంగా శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

- దుర్గమ్మను దర్శించుకున్న ఎండోమెంట్ కమీషనర్:

దుర్గమ్మను శనివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝుణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం



నిత్యాన్నదాన పథకంకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ వారి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

# కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక

**విజయవాడ,ఆగస్టు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఆంధ్రప్రదేశ్‌లో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదికను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ సమర్పించారు. భారత్ నెట్ ప్రాజెక్టును మరింత విస్తృతంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని సురేష్‌కుమార్ కేంద్రమంత్రిని కోరారు. ఏపీ సైబర్ నెట్ మెనేజింగ్ డైరెక్టర్ నెట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేనేషన్‌కుమార్‌లు పలు అంశాలు కేంద్రమంత్రి పెమ్మసానికి వివరించారు. ఏపీలో కచ్చితంగా భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై తగిన చర్యలు తీసుకుంటామని పెమ్మసాని అధికారులకు తెలిపారు. ఎక్కడా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై ఉదాశీనత ఉండదని, అన్నింటిని పరిశీలించి ప్రాధాన్యతను ఇస్తామన్నారు.



కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో భారత్ నెట్ ప్రాజెక్టు అమలుపై నివేదిక అందచేస్తున్న ఫైబర్‌నెట్ అధికారులు

# తిరుపతిలో అనాధ బాలికపై అత్యాచారం

## - కేసు నమోదు చేసిన పోలీసులు

**తిరుపతి,ఆగస్ట్ 24ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో యువతులు, మహిళలపైనేగాక బాలికలు, చిన్నారులపై కూడా కామాంధులు అత్యాచారాలు, హత్యాచారం చేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. తిరుపతిలో 9వతరగతి చదువుతున్న అనాధబాలికపై యువకుడు అత్యాచారం చేసిన ఘటన శనివారం వెలుగుచూసింది. తిరుపతిలో ఓ అనాధబాలికపై బుధవారం అత్యాచారం చేయడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. బాధితురాలు తిరుపతిలోని జువైనల్‌హోమ్‌లో ఉంటోంది. నేరచరిత్ర కలిగిన బాలికలతో బాటు అనాధ బాలికలు ఈ జువైనల్‌హోమ్‌లో ఉంటున్నారు. ఈ గృహంలో స్థానిక నెహ్రూ మున్సిపల్ పాఠశాలలో 9వతరగతి బాలిక చదువుతోంది. రిషి అనేయువకుడు స్టడీ అవర్‌సమయంలో బాలికపై మాయమాటలతో అత్యాచారం చేశాడు. ఒంటిపై గాయాలతో జువైనల్‌హోమ్‌కు వెళ్లిన బాలికను తోటి విద్యార్థులతోబాటు సిబ్బంది ప్రశ్నించారు. దీంతో జరిగిన విషయాన్ని వారికి బాధిత బాలిక వివరించింది. ఈ క్రమంలో జరిగిన ఘటనపై తిరుపతి వెస్టు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికను వైద్యపరీక్షల కోసం రుయా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడుకోసం దర్యాప్తుచేస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎవరినీ వదలేది లేదు

## కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి స్పష్టకరణ

**హైదరాబాద్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కేసుతో సంబంధం వున్న ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని విచారిస్తామని ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు కీలకంగా వున్న నలుగురు నిందితులు అరెస్టయ్యారని, పరారీలో వుండి అమెరికాలో తల దాచుకున్న ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, మీడియా అధినేత శ్రవ ణ్ రావులను కూడా త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ తెలిపారు. వీరికి మొదట బ్లూకార్నర్ నోటీసులు జారీ చేయాలనుకున్నామన్నారు.

# జీవిత ఖైదీ మహేష్‌రెడ్డి అనారోగ్యంతో మృతి

**అనంతపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త బ్యూరో.** పెద్దవడుగూఉ వైసీపీ నేత, జీవిత ఖైదీ చిన్నవడుగూరు ఉమా మహేందర్‌రెడ్డి (53) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఒక కేసులో శిక్ష అనుభవిస్తూ కడప జైల్లో కొద్ది కాలంగా ఉ న్నారు. శనివారం అస్వస్థతకు గురి కావడంతో కడప జైలు సిబ్బంది తిరుపతి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలో ఉమా మహేశ్వరరెడ్డి చనిపోయినట్లు తెలిసింది. దీంతో ఉమామహేశ్వరరెడ్డి మృతదేహాన్ని పెద్దవడుగూరు మండలంలోని చిన్న ఒడుగూరు గ్రామానికి తరలించారు. ఉమామహేశ్వరరెడ్డి చాలా కాలం తెలుగుదేశం పార్టీలో కొనసాగారు. టిడిపి జిల్లా నేతలు దివంగత పరిటాల రవీంద్ర, ప్రస్తుత హిందూపురం ఎంపి బికె.పార్థసారధి లాంటి నేతలతో మంచి సంబంధాలు కొనసాగించారు. టిడిపి హయాంలో ఉమా మహేశ్వర్‌రెడ్డి తుంగభద్ర నార్త్ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పనిచేయగా ఆయన సతీమణి అప్పట్లో పెద్దవడుగూరు జడ్పిటిసిగా పని చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో కొనసాగారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టిడిపి నుంచి వైసీపీలో చేరారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కె.పెద్దారెడ్డి విజయం కోసం పని చేశారు. చిన్నవడుగూరు గ్రామానికి చెందిన మహేష్‌రెడ్డి వివిధ పార్టీలలో రాజకీయ నాయకునిగా వెలగొంది శనివారం హార్ట్ ఎటాక్‌తో మృతి చెందినట్లు ఆయన కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

జేసి దివాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడైన లాయర్ ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు. గత కొంత కాలంగా మొదట అనంతపురం జైల్లోనూ, ఆ తర్వాత కడప జిల్లాను శిక్ష అనుభవించారు. మహేష్‌రెడ్డి మృతి పట్ల వివిధ పారీలకి చెందిన నేతలు సంతాపం ప్రకటించారు.

# సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఆందోళనలో విఆర్ఓలు

**విజయవాడ, ఆగస్టు 24, ప్రభాత'వార్త'** గత ప్రభుత్వ హయంలో సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో ఎన్నోసార్లు తమ ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి, రెవెన్యూ మంత్రికి తాము విన్నవించినా ఇప్పటి కూటమి ప్రభుత్వంలో కూడా ఎటువంటి ఫలితం లేదని ఏపి రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు ఒక ప్రకటనలో వెల్లడించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో తమపై ఒత్తిడి తెచ్చి అసంబద్ధమైన డేటాతో విఆర్ఓల లాగిన్‌లో లక్షలాది సర్టిఫికెట్లు పంపించడం జరిగిందని, దానిపై తాము ఉన్నతాధికారులకు, మంత్రికి విన్నవించగా క్యాస్ట్ సర్టిఫికెట్ల విషయంలో రోజుకు 5 లేదా 6 మాత్రమేచేయాలని చెప్పారని కానీ ప్రస్తుతం ఉన్నతాధికారులు క్యాస్ట్‌సర్టిఫికెట్లు 50 నుండి 100 వరకు రోజుకు చేయాలని తమపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ అధికారులంతా సుమోటో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను ఆగస్టు 25, 26 రెండు రోజులు రివెరిఫికేషన్ చేసి ప్రతి దరఖాస్తుకు చెక్‌లిస్టు తయారు చేసి తహసీల్దార్‌సంతకంతో సదరు దరఖాస్తుదారునికి అందించాలని ఆదేశించారని ఆమేరకు చెక్‌లిస్టులు తయారు చేసుకోవాలని తహసీల్దార్ ఆదేశించారన్నారు.

# ఘట్‌కేసర్‌లో డ్రగ్ తయారీ కేంద్రంపై ఎక్సైజ్ పోలీసుల దాడి


**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** ఒక కంపెనీలో చిరుఉద్యోగిగా జీవితం ప్రారంభించిన నిందితుడు డ్రగ్స్ తయారీ కేంద్రాన్ని స్థాపించి డ్రగ్ ప్రపంచానికి డాన్‌గా ఎదగాలని కలలు గని ఆ కలలు తీరకముందే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖకు చిక్కి కటకటాల పాలైన సం ఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ తయారు చేస్తున్న అడ్డాపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు శాఖ అధికా రులు శుక్రవారం రాత్రి దాడిచేసి 30 లక్షల విలువైన ఆల్ఫ్రాజోలంతోపాటు తయారీసామాగ్రిని స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. సంఘటన వివరాలను శనివారం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి మీడియా సమావేశంలో వెల్లడించారు. సూర్యాపేట్‌కు చెందిన మేన శ్రీనివాస్ బిఎస్సీ చదువుకుని ఓ కంపెనీలో కెమిస్ట్‌గా జీవితాన్ని ప్రారంభించాడు. రాత్రికిరాత్రి కోటీశ్వరుడు కావాలని దురాశతో ఆల్ఫ్రాజోలం తయారీ కేంద్రం ఏర్పాటు చేయా లని శ్రీనివాస్ తన మిత్రులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాటి లక్ష్మణ్‌లను సంప్రదిస్తే వారు అందుకు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రధాన నిందితుడు శ్రీనివాస్ కూకట్‌పల్లి వైజంక్షన్‌లో గల నర్మదా కెమికల్స్ యాజమాని రాజేశ్వరావు నుండి ఆల్ఫ్రాజోలం తయారీ ఫార్మ్యాలాకు కావాల్సిన ముడిసరుకును క్రయవిక్రయాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చున్నట్లు తెలిపారు. తయారుచేసిన డ్రగ్‌ను పెద్దఎత్తున సరఫరా చేసి విక్ర యించేందుకు నిజామాబాద్ జిల్లాకు చెందిన సునీల్ అలియాస్ శ్రీనివాస్ సంప్రదించి కోనుగోలు ఒప్పందం చేసుకున్నాడు. డ్రగ్స్ తయారీతో పాటు సరుకు విక్రయం పూర్తయిన తర్వాత ఆల్ఫ్రాజోలం కేంద్రం ఏర్పాటుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం పంచాయతీ పరిధిలోని దివ్యా నగర్‌లోని గేటేడ్ కమ్యూనిటీ కాలనీని ఎంచుకున్నాడు. దివ్యానగర్‌లోని ఓ ఇంటిని అద్దెకు తీసుకుని జీడిమెట్లలో ఓ షాపు నుండి ఆల్ఫ్రాజోలం తయారీకి కావాల్సిన ముడి సరుకు కోనుగోలు చేసి డ్రగ్ తయారీని ప్రారంభించాడు. ఇదిలా ఉండగా డ్రగ్స్ తయారు చేస్తున్నారని ముందస్తు సమాచారం అందుకున్న పోలీసులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో స్టేట్ టాస్క్‌ఫోర్స్ టీం అడిషనల్ ఎస్‌పి భాస్కర్ అక్రమ డ్రగ్ తయారుదారులైన శ్రీనివాస్ కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. డ్రగ్ కేంద్రాన్ని గుర్తించి శుక్రవారంరాత్రి దాడిచేసి మేన శ్రీనివాస్‌తోపాటు చంద్రశేఖర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా డ్రగ్స్ తయారీగుట్టును వెల్లడించినట్లు తెలి పారు. వీరికి సహకరించిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన వారిలో నాచారంలోని రాఘవేంద్రనగర్‌కు చెందిన మేన శ్రీనివాస్, గాజుల రామారానికి చెందిన కాకర చంద్ర శేఖర్), నాగోల్‌కు చెందిన పోలిశెట్టి రాంబాబు, వనస్థలిపు రానికి చెందిన తాటి లక్ష్మణ్, కూకట్‌పల్లికి చెందిన రాజేశ్వర్‌రావును అరెస్టుచేసి వారి నుండి 30 లక్షల విలు వైన మూడు కిలోల ఆల్ఫ్రాజోలం మత్తుపదార్థంతో పాటు ఉత్పత్తికి ఉపయోగించే ముడిసరుకు, సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

25-8Pg5.qxd:25-8Pg5.qxd 1/1/02 5:52 AM Page 1



# నేషనల్ కాన్ఫరెన్స్‌లో నేతల తిరుగుబాటు

## కాంగ్రెస్‌తో పొత్తు ప్రభావం



**శ్రీనగర్, ఆగస్టు 24:** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలో టికెట్ల కేటాయింపు మొదలైంది. దీంతో పార్టీలోని పలువురు నేతల్లో అసమ్మతి ఎగసిపడుతుంది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పొత్తు పెట్టుకుంది. దీంతో పలు సీట్లు కాంగ్రెస్ పార్టీకి కేటాయించింది. ఈ నేపథ్యంలో సీట్లు దక్కని నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలువురు నేతలు తిరుగుబాటు బావుటా ఎగురవేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో ఆపార్టీకిరాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోదిగాలని వారంతా నిర్ణయించుకున్నారు. చీనాబ్ వ్యాలీతోపాటు బనిహాల్ ప్రాంతాల్లోని పలువురు కీలకనేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వేళ ఈ పరి ణామం నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనాయక త్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు 60-30 స్థానాల్లో అభ్యర్థులను బరిలో దింపాలని ఒప్పందం చేసుకున్నాయి. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ వదులుకున్న స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బరిలో దింపుతుంది. అలాంటి వేళ.. నేషనల్ కాన్ఫరెన్స్‌లోని పలు వురు కీలక నేతలు పార్టీని వీడాలని నిర్ణయిం చారు. అదీకాక.. కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్న సంగతి అందరికి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకుంటామని ఇప్పటికే నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, మాజీ సిఎం ఒమర్ అబ్దుల్లా.. తన ఎన్నికల మేనిఫెస్టో విడుదల వేళ ప్రకటించిన విషయం విదితమే. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి దాదాపు దశాబ్దం తర్వాత జరుగుతున్న ఎన్నికలు ఇవి. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జరుగుతున్న తొలి ఎన్నికలు కావడంతో.. అన్ని రాజకీయ పార్టీలు అభ్యర్థులను బరిలో నిలిపేందుకు తీవ్ర ఆసక్తిని కనబరుస్తున్నాయి. మొత్తం 90స్థానాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీకి మూడు దశల్లో ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు అక్టోబరు 4వ తేదీన వెలువడనున్నాయి. తొలి దశ పోలింగ్‌కు సంబంధించిన ఎన్నికల నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే విడుదల చేసిన సంగతి తెలిసిందే.

# ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ జడ్జి అరెస్ట్

**ఢాకా, ఆగస్టు 24:** ఇండియా సరిహద్దులో బంగ్లాదేశ్ సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని ఆ దేశ సైనికులు అదుపులోకి తీసుకున్నారు. సిల్హెట్ వద్ద దేశం దాటేందుకు మాజీ జడ్జి షంషద్దీన్ చౌదరి మాణిక్ ప్రయత్నించినట్లుగా స్థానిక మీడియా తెలిపింది. సిల్హెట్‌లోని కనైఘాట్ సరిహద్దు మీదుగా భారత్‌కు వెళ్లేందుకు ప్రయత్నించిన షంషద్దీన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సైనిక ఉన్నతాధికారులు తాజాగా వెల్లడించారు. కాగా అవామీ లీగ్ నాయకుడు ఫిరోజ్‌ను అతని నివాసంలో అరెస్టు చేశారు. బంగ్లాదేశ్



మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ ఆగస్టు 8న తాత్కాలిక ప్రభుత్వ సలహాదారుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం హసీనా ప్రభుత్వంలో పనిచేసిన మాజీ విదేశాంగ మంత్రి హసన్ మహమూద్, మాజీ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దీపూ మోని, పలువురు ఉన్నతాధికారులను సైనికులు అదుపులోకి తీసుకున్నారు. అవామీలీగ్ పార్టీకి చెందిన నాయకుల ప్రాణాలకు ముప్పు ఉండడంతో వారు సైనిక స్థావరాల్లో ఆశ్రయం పొందుతున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. కాగా మాజీ న్యాయశాఖ మంత్రి అనిసుల్ హుక్, మాజీ ప్రధాని సలహాదారు సల్మాన్ ఎఫ్ రహ్మా ఢాకా నుంచి పారిపోవడానికి ప్రయత్నించడంతో సైనికులు వారిని అరెస్టు చేశారు. ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. హసీనాపై హత్య అభియోగాలు సహా పలు కేసులు నమోదయ్యాయి. ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఆమెను తమకు అప్పగించాలని తాజాగా బిఎన్‌పి సెక్రటరీ జనరల్ మీర్జా ఫక్రుల్ ఇస్లామ్ ఆలంగిర్ డిమాండ్ చేశారు.



# ఆమోదనీయ నేతగా ప్రధాని మోడీ

## ఇప్సాస్ ఇండియాబస్ సర్వేలో 70% రేటింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ప్రధానిమోడీ అన్నివిధాలా సమర్థుడైన ప్రధాన మంత్రి అని దేశంలో 70శాతం మంది ఆమోదం తెలిపారు. ఇప్సాస్ ఇండియాబస్ పిఎం అప్రూవల్ రేటింగ్ సర్వే ఆగస్టు నెలకుగాను నిర్వహించిన సర్వేలో ప్రధాని మోడీకే 70శాతం మంది ఓటు వేసారు. గత మేనెలలో కూడా ఇదేవిధంగా ఆయనకు రేటింగ్స్ ఆమోదం లభించింది. ప్రధానిగా మోడీ పనితీరుకే ఎక్కువ మంది మార్కులు వేసారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోడీ పాపులారిటీ ఎక్కడా తగ్గలేదు. ప్రత్యేకించి ఉత్తరభారతావనిలో ప్రథమ శ్రేణి నగరాల్లో మరింతగా ఉన్నట్లు తేలింది. కేవలం రెండునెలలు మాత్రమే అయినందున ఈ సర్వేలో పాలనాపరంగానే ఎక్కువ మార్కులు లభించాయి. అందులోనూ కొన్ని ప్రాంతాల్లో అంటే విద్య, పరిశుభ్రత, హెల్త్‌కేర్ రంగాల్లో చేపట్టిన మార్పులు సంస్కరణలకు మోడీకే ఎక్కువ మార్కులు వచ్చాయి. అయితే దక్షిణాదిజోన్‌లో ప్రధానిమోడీకి తక్కువ రేటింగ్ వచ్చిందని రేటింగ్ ఏజెన్సీ వెల్లడించింది. మేనెలలో నిర్వహించిన సర్వేలో మోడీకి 70శాతం మార్కులు వచ్చాయి. సర్వేలో పాలొనగన్న అభ్యర్తులంతా కూడా ప్రధానిగా ఆయన అవిరళ కృషిచేస్తున్నట్లు మెచ్చుకున్నారు. అదేరీతిలో ఆయన పాపులారిటీ పెరుగుతూ వచినచంది. ఇప్సాస్ రేటింగ్‌సర్వే మేనెలలో నిర్వ హించిన సర్వేలో కూడా ఇదే తీరులో 70శాతం ఆమోదం పలికారు. ఇప్పటికీ ప్రధానిమోడీ అద్భుతమైన కృషిచేస్తున్నారని తమకు ఎక్కువ రేటింగ్ మార్కులు వచ్చాయని సంస్థ వెల్లడిం చింది. ఆగస్టు నెలలో నిర్వహించిన ఇప్సాస్ సర్వేలో కూడా మోడీ పట్ల ప్రజలు ఎక్కువ మొగ్గ చూపించారు. మేనెలకంటేకూడా ఎక్కువ రేటింగ్ వచ్చిందనిచెపుతోంది. ఆగస్టులో నిర్వ హించిన సర్వేతో మోడీకి ప్రజల మద్దతు ఘనం గానే ఉన్నట్లు తెలుస్తోంది. దక్షిణాదిలో మాత్రం మరికొంత మెరుగుపడాల్సిన అవసరం ఉందని సర్వేసంస్థ ప్రస్తావించింది.

# కోల్‌కతా అత్యాచార నిందితుడికి పాలిగ్రాఫ్ పరీక్ష!




**కోల్‌కతా, ఆగస్టు 24:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా వైద్యురాలిపై హత్యాచార ఘటనలో సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు నిందితుడు సంజయ్‌రాయ్ సహా మరో ఆరుగురికి పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. నిందితుడు సంజయ్ ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా జైల్లో ఉండగా అక్కడే లై డిటెక్టర్ పరీక్ష చేపట్టారు. ఇక, ఈ కేసులో ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, బాధితురాలిపై హత్యాచార ఘటన చోటుచేసుకున్న రోజు డ్యూటీలో ఉన్న మరో నలుగురు వైద్యులు, మరో సివిల్ వాలంటీర్‌కు కూడా నేడు పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహి స్తున్నారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ బృందం కోల్‌కతా చేరుకుంది. ప్రస్తుతం ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. పాలిగ్రాఫ్ టెస్టునే లై డిటెక్టర్ అని కూడా పేర్కొంటున్నారు. దర్యాప్తు అధికారులు ప్రశ్నిస్తున్నప్పుడు నిందితులు నిజాలు చెబుతున్నారా లేదా అబద్ధమాడుతున్నారా? అనే విషయాన్ని దీని ద్వారా గుర్తించవచ్చు. ఇందులో ఎటువంటి ఔషధాలు, మత్తు మందులు వినియోగించరు. కేవలం వ్యక్తి శరీరానికి కార్డియో కఫ్‌లు లేదా తేలికపాటి ఎలక్ట్రోడ్‌లతోపాటు ఇతర పరికరాలు మాత్రమే అమర్చుతారు. వీటితో ఆ వ్యక్తి బిపి, శ్వాసక్రియ రేటును పర్యవేక్షిస్తారు. నిందితుడు సమాధానాలు చెప్పే సమయంలో వారి శరీరం ఎలా స్పందిస్తుందో వీటివల్ల తెలుసుకోవచ్చు. ఒకవేళ నిందితుడు అబద్ధం చెప్పినప్పుడు అతడి శరీరంలో మార్పులు కనబడతాయి. ముఖ్యంగా బిపి, శ్వాసక్రియ రేటు మారుతుంది. తద్వారా నిందితుడు చెప్పేది వాస్తవమా? కాదా? అని వాటికిచ్చిన నంబర్ ఆధారంగా దర్యాప్తు అధికారులు గ్రహిస్తారు. అయితే ఇందులో వ్యక్తి వాస్తవాలను దాచేందుకు ఆస్కారం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరీక్షను 19వ శతాబ్దంలో ఓ ఇటలీ క్రిమినాలజిస్ట్ తొలి సారి వినియోగించినట్లు నివేదికలను బట్టి తెలుస్తోంది.

## సందీప్‌ఘోష్ పై సిబిఐ కేసు నమోదు



ఆర్జికార్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ కేసునమోదుచేసింది. కోల్‌కత్తా హైకోర్టు ఇప్పటికే దర్యాప్తుచేస్తున్న సిట్‌నుంచి సిబిఐకి దర్యాప్తు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేయడంతో సిబిఐ తాజా కేసునమోదుచేసింది. ఘోష్ హయాంలో కళాశాలలో అనేక ఆర్థికపరమైన అవకతవకలు జరిగాయని ఆయనపై అభియోగాలు ఆరోపణలు వెల్లువెత్తాయి. అప్పటి డిప్యూటి సూపరింటెండెంట్ స్వయంగా ఉన్నతాధికారులకు ఫిర్యాదులుచేసారు కూడా. ఆర్జికర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ డిప్యూటి సూపరింటెండెంట్ అఖ్తర్ ఆలీ ఫిర్యాదులమేరకు సిట్ దర్యాప్తుచేపట్టిన సంగతి తెలిసిందే. ఇపుడు హైకోర్టు ఆదేశాలతో సిబిఐ దర్యాప్తునుప్రారంభించింది. కాగా ఘోష్ కళాశాల ప్రిన్సిపాల్‌గా రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. 31 ఏళ్ల పిజి విద్యార్థినిపై హత్యాచారం కేసు దరిమిలా వెల్లువెత్తిన నిరసనల నేపథ్యంలో ఆయన రాజీనామాచేసారు. అయితే ఆ తర్వాత రెండురోజులకే మరో కళాశాలలో ఉన్నతపదవిలో నియమించడంపై హైకోర్టు, సుప్రీంకోర్టులు కూడా చురకలువేసాయి. దీనితో ఆయన్ను హత్యాచారం కేసు పరంగా విచారిస్తున్న సిబిఐ కొత్తగా ఆయన ప్రిన్సిపాల్‌గా ఉన్న కాలంలో కొనసాగించిన అవినీతి, అవకతవకలపైనా దర్యాప్తు చేస్తోంది.

# మోడీ ఉక్రెయిన్ పర్యటనపై అమెరికా స్పందన



**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పర్యటనపై వైట్‌హౌస్ స్పందించింది. ఈ పర్యటనతో శాంతి కోసం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఫలితం రావాలని ఆకాంక్షించింది. ఇది ఎంతో ముఖ్యమైనదని ప్రపంచ దేశాలు మోడీ పర్యటనపై ఆసక్తి కనబరుస్తున్నాయని పేర్కొంది. ఈ పర్యటన ద్వారా రష్యా, ఉక్రెయిన్ సంఘర్షణకు ముగింపు పలికినట్టయితే.. అది బాగా ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామని అమెరికా సెక్యూరిటీ కౌన్సిల్ అధికార ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు.

శుక్రవారం ఉదయం ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్న మోడీ ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్‌లో శాంతి పునఃస్థాపన కోసం జరిగే ప్రతీ ప్రయత్నంలో క్రియాశీలక పాత్ర పోషించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఉద్ఘాటించారు. ఇంకెంతమాత్రమూ సమయం వృథా చేయకుండా కూర్చొని మాట్లాడుకోవాలని, యుద్ధానికి ముగింపు పలకాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపునిచ్చారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ తటస్థంగా కాకుండా, శాంతివైపు ఉందని మోడీ చెప్పారు. వాణిజ్యం, రక్షణ, ఆరోగ్యసేవలు, ఔషధాలు, వ్యవసాయం, విద్య వంటి రంగాల గురించి అడిగితెలుసుకున్నారు. మోడీ-జెలెన్‌స్కీలమధ్య జరిగిన చర్చల గురించి విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ మీడియాతో మాట్లాడారు. ప్రాంతీయంగా శాంతి, సుస్థిరతల స్థాపన జరిగేలా వినూత్న పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం చర్చలు జరుపుకోవాల్సిన ఆవశ్యక తను జెలెన్‌స్కీకి మోడీ నొక్కి చెప్పారని తెలి పారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వానికి ఉక్రెయిన్ మద్దతు పలికినట్లు పేర్కొన్నారు. కాగా గత నెలలో మాస్కో వెళ్లిన మోడీ రష్యా ఉక్రెయిన్ యుద్ధం గురించి అధ్యక్షుడుపుతిన్‌తో చర్చలు జరిపారు. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకూ పరిష్కారం దొరకదని, చర్చలు, దౌత్యం ద్వారానే దేనికైనా పరిష్కారం లభిస్తుందని ఆయనకు తెలిపారు. ఇంకెంత మాత్రం సమయం వృథా చేయకుండా చర్చల దిశగా అడుగు ముందుకు వేయాలని సూచించారు.

## అసోం అత్యాచార ఘటన..

# తప్పించుకోబోయి నిందితుడు మృతి

**గువాహటి, ఆగస్టు 24:** అస్సాంలో పదోతరగతి చదువుతున్న బాలికపై ముగ్గురు మృగాళ్లు సామూహిక అత్యాచారానికి పాల్పడిన కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకొంది. ప్రధాన నిందితుడు తఫజుల్ ఇస్లాంను అరెస్టు చేసిన పోలీసులు శుక్రవారం దర్యాప్తులో భాగంగా అతడిని ఘటనా స్థలానికి తీసుకువెళ్లారు. దర్యాప్తు చేస్తుండగా నిందితుడు ప్రాణభయంతో తప్పించుకునే ప్రయత్నంలో చెరువులోకి దూకాడు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి నిందితుడిని బయటకు తీయడానికి ప్రయత్నించారు. రెండు గంటల అనంతరం రెస్క్యూ బృందం నిందితుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుంది. అస్సాంలోని నాగావ్ జిల్లాకు చెందిన ఓ బాలిక (14) ట్యూషన్ అనంతరం సైకిల్‌పై ఇంటికి బయల్దేరింది. ఆ దారిలో బైక్‌పై వచ్చిన ముగ్గురు వ్యక్తులు ఆమెను అడ్డగించి సమీపంలోని చెరువు వద్దకు లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడి పారిపోయారు. గాయాలపాలై, అపస్మారకస్థితిలో పడి ఉన్న బాలికను స్థానికులు గమనించి రక్షించారు. ప్రాణాలతో బయటపడిన బాధితురాలు ప్రస్తుతం నాగావ్ జిల్లాలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ దారుణ ఘటనకు పాల్పడిన నిందితులను అరెస్టు చేయాలని, మహిళలు, బాలికకు మెరుగైన భద్రత కల్పించాలని స్థానికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ ఘటనతో ప్రమేయమున్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

# బుల్డోజర్ న్యాయం సమర్థనీయం కాదు: ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** మధ్యప్రదేశ్‌లోని ఛత్తాపూర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన వ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చివేయడంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ మండపడ్డారు. బుల్డోజర్‌తో న్యాయం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆపేయాలని ఎక్స్ వేదికగా పోస్టు చేసారు. నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి నేరంచేస్తే కోర్టు వారిని శిక్షిస్తుందని, ఆరోపణలు మోపిన వెంటనే ఆ వ్యక్తిని శిక్షించడం, వారి ఇంటిని కూల్చేయడం అంటే అది చట్టాన్ని పాటించకపోవడం చట్టాన్ని కాపాడే వారికి ఉల్లంఘించేవారికి మధ్య చాలా వ్యత్యాసం ఉంటుంద న్నారు. ప్రభుత్వాలు నేరస్థుల్లా ప్రవర్తించకూడదని, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, మానవత్వం వీటిని పాటించాలని, రాజధర్మం నెరవేర్చలేని వారుప్రజాశ్రేయస్సుకు దేశ సంరక్షణకు పనిచేయలేరని అన్నారు. ఇటీవలే ఒక ఆధానయత్మికవేత్త ఆరోపణలకు నిరసనగా ఛత్తాపూర్ జిల్లాలో నిరసనప్రదర్శనలు జరిగాయి. నిరసన సమయంలో పలు హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలకు కారణమైన ఒకవ్యక్తి ఇంటిని బుల్డోజర్‌తో కూల్చేయడం గమనార్హం. ఇక నిరసనల్లో ఇద్దరు పోలీసులకు గాయాలవడంతో పాటు పలు వాహనాలు దెబ్బతిన్నాయని పోలీసులు తెలిపారు. నిరసనలో పాల్గొన్న 150 మందిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

# జల్నా ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు

## 22 మంది కార్మికులకు గాయాలు ముగ్గురి పరిస్థితి విషమం



**జల్నా(మహారాష్ట్ర), ఆగస్టు 24:** జల్నానగరంలోని ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఒక ఫ్యాక్టరీలో బాయిలర్ పేలిపోవడంతో 22 మంది కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. గజకేసరి స్టీల్‌మిలులలో ఈ పేలుడు సంభవించింది. మధ్యాహ్నం వేళలో జరగడంతో సకాలంలోనే అక్కడికి అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు వెళ్లారు. ఈ పేలుడులో కొంతమేర వేడెక్కిన ఇనుపసామగ్రి కార్మికులపై పడింది. ముగ్గురు కార్మికులను ఛత్రపతి శంభాజీనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వారి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తేలింది. తుక్కునుంచి ఫ్యాక్టరీ ఇనుప కడ్డీలను తయారుచేస్తోంది.

హటాత్తుగా జరిగిన ఈ ప్రమాదం ఎవ్వరూ ఊహించనిదని ప్రత్యక్ష సాక్షులు చెపుతున్నారు. పోలీసులు గాయపడిన కార్మికుల నుంచి వాంగ్మూలాలు తీసుకుంటున్నారు. కంపెనీ యజమానిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

# బంగ్లాలో రాజకీయ అనిశ్చితి వేళ..

## భారీ వరదలు: 15 మంది మృతి, 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం



**ఢాకా, ఆగస్టు 24:** రాజకీయంగా అనిశ్చితి ఎదుర్కొంటున్న బంగ్లాదేశ్‌పై మరో పిడుగు పడింది. ప్రకృతి ప్రకోపానికి పొరుగు దేశం అతలాకుతలం అవుతోంది. భారీ వరదలు పోటెత్తుతుండడంతో లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. సుమారు 50 లక్షల మంది ప్రజలు వరదల్లో చిక్కుకుపోగా, దాదాపు 15 మంది మరణించినట్లుగా స్థానిక మీడియా పేర్కొంది. సుమారు 5 నదులు కట్టలు తెగి పొంగిపొర్లుతున్నాయి. దీనివల్ల 11 జిల్లాలపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు వెల్లడించారు. 'మూడు దశాబ్దాల్లో దేశం చూసిన అత్యంత దారుణమైన వరదలు ఇవే. దేశవ్యాప్తంగా ప్రజలు వరదల్లో చిక్కుకుపోయారు. వర్షాలు కొనసాగుతుండటం వల్ల పరిస్థితులు మరింత దిగజారే అవకాశం ఉంది' అని వాతావరణ మార్పుల డైరెక్టర్ లియాకత్ అలీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న ప్రజలకు సహాయక చర్యలు అందిస్తోంది. వరద బాధితుల కోసం ఆహారం, అత్యవసర వైద్య సేవలు అందించడానికి 3,176 షెల్టర్లను, 639 వైద్య బృందాలను నియమించినట్లుగా అధికారులు పేర్కొన్నారు. అయితే వీధుల్లో భారీగా వరదనీరు చేరడంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతున్నదని, అత్యవసర వస్తువుల రవాణా క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఇటీవల దేశంలో నెలకొన్న ఘోరమైన రాజకీయ నిరసనలు, హింస వల్ల ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అధికారం చేపట్టింది.

# పుణే ఫౌద్‌లో కుప్పకూలిన ప్రైవేటు హెలికాప్టర్



**పూణె, ఆగస్టు 24:** నగరానికి సమీపంలోని ఫౌద్ వద్ద ప్రైవేటు హెలికాప్టర్ ఒకటి కూలిపోయింది. నలుగురుతో వెళుతున్న ఈ హెలికాప్టర్ హటాత్తుగా గింగిరాలు తిరుగుతూ కూలిపోవ డంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎడబ్ల్యు 139 జుహు ముంబయినుంచి పైకి లేచింది. ముంబయినుంచి హైదరాబాద్‌కు రావాల్సి ఉన్న ఈ హెలికాప్టర్ మార్గమధ్యంలోనే ఫౌద్ వద్ద కూలిపోయింది. అయితే ఈప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని, కెప్టెన్ ఆనంద్‌కు కొంతమేరగాయాలయ్యాయని, సదర్ ఆసుపత్రికి చికిత్సనిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్లోబల్ వెక్ట్రా హెలికార్ప్ కంపెనీ ఈ హెలికాప్టర్ సర్వీసులు నడుపు తోంది. కెప్టెన్‌ను ఆసుపత్రిలో చేర్చామని మరో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని కంపెనీ వెల్లడించింది. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తుచేయాల్సి ఉందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. అలాగే గడచిన మేనెలలో కూడా ప్రైవేటు హెలికాప్టర్ కూడా ఒకటి ఇదే తరహా ప్రమాదానికి లోనయింది. శివసేన డిప్యూటి నేత సుష్మ అంధారేను పికప్‌చేసుకునేందుకు వచ్చిన హెలికాప్టర్ హటాత్తుగా కూలింది. కాప్టర్ పైలట్ ప్రమాదానికి ముందే కిందకు దూకేయడంతో ప్రాణాపాయంనుంచి తప్పించుకున్నారు. కాగా పశ్చిమ మహారాష్ట్రలోని పూణె, సతారా జిల్లాలకు ఒక మోస్తరునుంచి భారీ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరించింది. ఆరెంజ్ హెచ్చరికలను కూడా జారీచేసింది. మధ్య అరేబియా సముద్ర ప్రాంతంలో అల్పపీడన వాతావరణం అలుముకుంది. మహారాష్ట్ర తీరం వెంబడి ఈ హెచ్చరికలుండటంతో రానున్న 48 గంటల్లో మహారాష్ట్రలోని ఎక్కువ ప్రాంతాల్లో ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని చెపుతున్నారు.

# ప్రధాని, సిఎంలను ప్రశంసించిందని ట్రిపుల్ తలాక్




**లక్నో, ఆగస్టు 24:** రాష్ట్రంలోని బహ్‌రైచ్ జిల్లాలో అర్షద్‌తో 19 ఏళ్ల మరియం షరీఫ్‌కు ఇటీవలే వివాహం అయింది. ఆ జంట తాజాగా అయోధ్యలో పర్యటించింది. ఈ సందర్భంగా అయోధ్యలో జరిగిన అభివృద్ధి రామాలయ నిర్మాణం, నగరాభివృద్ధిపట్ల సంతోషం వ్యక్తం చేసింది. ఆక్రమంలో ప్రధాని నరేంద్రమోడీతో పాటు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌లను ప్రశంసించింది. ప్రధానిగా దేశానికి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి యోగి చేస్తున్న సేవలను ఆమె కీర్తించింది. దీనితో బహ్‌రైచ్‌లోని అత్తింటికి చేరుకున్న తర్వాత ఆమెకు కష్టాలు ఆరంభం అయ్యాయి. ప్రధాని, సీఎంలను ప్రస్తుతించడంపట్ల ఆమె భర్తఅర్షద్ సహించలేకపోయాడు. ఇదే విషయం ఆతడు తన కుటుంబసభ్యులకు తెలిపాడు. దాంతో ఆమె కష్టాలు మరింత అధికమయ్యాయి. ప్రధాని సీఎంలను ప్రశంసించడాన్ని సహించలేకపోయిన భర్త అర్షద్ ఆమెకు ట్రిపుల్ తలాక్ చెప్పాడు. అంతేకాకుండా వేడివేడి పప్పునుసైతం ఆమె ముఖంపై విసిరికొట్టాడు. అత్తా మామ, మరుదులు ఆడపడుచు ఇలా అత్తింటిలోని వారంతా ఒక్కటై ఆమెను హింసించడం ప్రారంభించారు. దీనితో ఆన్‌లైన్‌లో ఆమె మహిళా పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సైతం ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేసింది. అలా అత్తింటివారిపై పోలీసులు కేసు నమోదు చేసారు. అనంతరం వారిని అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు బహ్‌రైచ్ జిల్లా ఎస్పీ విరుద్ శుక్లా వెల్లడించారు.

# ఢిల్లీలో భారీ వర్షాలు:పార్కులోని వరదనీటిలో మునిగి బాలుని మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** ఢిల్లీలో కురుస్తున్న భారీ వర్షాలకుగాను అమన్‌విహార్‌పోలీస్ స్టేషన్ పరిధిలోని రోహిణి సెక్టార్‌లో డిడిఎ పార్కువద్ద ఒక వర్షపునీటి గుంతలోపడి ఏడేళ్ల బాలుడు ప్రమాదకర పరిస్థితిని తెచ్చుకున్నాడు. తరుణ్ అనే ఈ బాలుడు వర్షపునీటిధాటికి ఒక గుంతలో పడిపోయాడు. బాలుడి పరిస్థితి వెంటనే తెలుసుకున్న ఆప్రాంత పోలీసులు ఆప్రాంతానికి హుటాహుటిన వెళ్లి బాలుడిని రక్షించి ఆసుపత్రికి తీసుకునివెళ్లారు. అయితే వైద్యులు పరీక్షించి బాలుడు చనిపోయాడని నిర్ధారించారు. పార్కులో వర్షపునీరు పేరుకునిపోయి ఒక చెరువులాగా తయారయింది. ఈ చెరువులోనికే తరుణ్ ముందు కొట్టుకునిపోయాడని, అందువల్లనే చెరువులో మునిగిపోతున్న తరుణంలోనే తమకు అందిన ఫిర్యాదుతో అప్రమత్తం అయినట్లు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, ఇందుకు సంబంధించి తగిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. అమన్ విహార్‌లో ఈబాలుడు నివసిస్తున్నాడని, ఆరో తరగతి చదువుతున్నట్లు తెలిపారు. ఆతని తండ్రి ఒక గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తాడని, తల్లిగృహిణి అని పోలీసులు వివరాలు సేకరించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఛాత్‌ఘాట్‌వద్ద జిల్లాపార్కులో వర్షపునీరు ఎక్కువ రావడంతో అక్కడ ఒక చెరువు తయారయింది. పార్కులో వేసిన కాంక్రీటు బెంచ్‌లు కూడా ఈ వర్షపునీటిలో మునిగిపోయాయి. అయితే ప్రమాదాన్ని పసిగట్టి ఈ చెరువుచుట్టూ కంచెనిర్మించారు. ఈ చెరువు సమీపానికి ఎవ్వరూ వెళ్లవద్దని హెచ్చరికలు కూడా మున్సిపల్ అధికారులు చేస్తున్నారు. కానీ ఏడెనిమిది మంది చిన్నపిల్లలు ఈ హెచ్చరికలను బేఖాతరుచేసి చెరువులోకి వెళుతున్నారని అధికారులు తెలిపారు. పార్కులో పనిచేసే గార్డు చెరువులో మునిగిపోయిన బాలుడిని గుర్తించి ఫిర్యాదుచేసాడని పోలీసులు తెలిపారు. బాలుడు పార్కులోకి వెళ్లిన విషయం కుటుంబానికి తెలియదని ఆ బాలుడి బంధువు జస్వంత్‌సింగ్ తెలిపారు. ఇలాంటి చెరువులపట్ల తగిన రక్షణ చర్యలు తీసుకోవడంలేదని అధికారులపై బాలుడి కుటుంబం ఆగ్రహం వ్యక్తంచేసింది. సరైన హెచ్చరికలతో బోర్డులు ఏర్పాటుచేయాలని, పార్కులో అనునిత్యం పర్యవేక్షణ ఉండాలని వారు కోరుతున్నారు.

## మన్యం ప్రాంతానికి వరంగా చింతూరు సిహెచ్‌సి

7వపేజీ తరువాయి....

అలజడితో వైద్యసేవలను మెరుగు పర్చటానికి ప్రభుత్వం ఎంతో కృషి చేసింది.ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకోవటంతో అక్కడ పరిస్థితులు ఒక్కొక్కటిగా మారుతూ వచ్చాయి.ప్రత్యేక వైద్య నిపుణుల కొరత కొట్టవచ్చి నట్లు కనిపిస్తున్నా,పూర్తి స్థాయిలో సౌకర్యాలు లేకున్నా,100పడకల ఆసుపత్రి అవశ్యకత ఉన్నా చింతూరు సిహెచ్‌సి ద్వారా అందిస్తున్న వైద్యసేవలు ఈ ప్రాంత ప్రజలకు వరప్రసాదంగా మారాయి.ఒకప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి అంటే చిన్న చూపు చూసిన ప్రజలు నేడు ప్రభుత్వ ఆసుపత్రికి క్యూకడుతున్నారు అంటే అతిశయోక్తి కాదు.ఈ నేపధ్యంలో చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న సిహెచ్‌సి పరిధిలో ఎన్నో సంచలనాత్మక ఘటనలకు కేంద్ర బిందువు అవుతుంది.మొన్నటి వరదల్లో ఒకేసారి 257మంది గర్భిణీలను చింతూరు సిహెచ్‌సికి తరలించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం సంచలనం.ప్రవేటు వైద్యంతో లక్షలు వెచ్చించలేని పేద కుటుంబాలకు చింతూరు సిహెచ్‌సి ద్వారా ప్రాణదానం పొందిన కేసులు ఎన్నో ఉన్నాయి.ప్రాణాలపై ఆశలు వదులుకున్న పసి కందును అక్కడి వైద్యులు 80రోజులు పోరాటం చేసి రక్షించిన చిన్న ఘటన సంచలనంగా మారింది.చింతూరు ఏరియా ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు(స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్) శుక్రవారం ఒక చారిత్ర ఘట్టానికి వేదిక అయ్యింది.నెలలు నిండకుండానే కేవలం 936 గ్రాముల బరువుతో పుట్టిన పసికందు ప్రాణాలను కాపాడటానికి అక్కడి పసిపిల్లల వైద్యుడు శ్రీహర్ష, ఎస్.ఎన్.సి.యు వైద్యాధికారి ఉమర్‌ల 80రోజుల పోరాటం ఫలించింది. నేడు ఆ పసికందు బరువు 2800గ్రాములకు పెరగటంతో కన్నతల్లికి అందజేసి ఆసుపత్రి నుంచి డిశార్జి చేశారు.తన బిడ్డ ప్రాణాలు దక్కాయన్న ఆనందం ఆ తల్లి కళ్ళల్లో కనిపించింది.ఆమె ఆనందబాష్పాలతో ముఖం తడిసిముద్దయింది.ఆదివాసీ ప్రాంతం నుంచి ఆ పసికందు ప్రాణాలను కాపాడి చరిత్ర సృష్టించారు చింతూరు ఏరియా ఆసుపత్రి వైద్యులు సిబ్బంది.ఇక అసలు విషయానికి వస్తే వరరామచంద్రాపురం మండలం దారపల్లి గ్రామానికి చెందిన అందెల సుభద్ర అనే మహిళ జూన్ 3న పురిటినొప్పులతో చింతూరు ఏరియా ఆసుపత్రిలో చేరి 7వ నెల కాన్పులో మగశిశువుకు జన్మనిచ్చింది.నెలలు నిండకపోవటంతో కేవలం 936 గ్రాముల బరువు మాత్రమే ఉన్న ఆ నవజాత శిశువు బ్రతకటం కష్టమని,అవయవాలు కూడా సరిగా ఎదగలేదని భావించిన వైద్యులు మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించాలని సూచించారు. ఏమాత్రం ఆర్ధిక స్తోమత లేని ఆదివాసీ కుటుంబం బిడ్డ ప్రాణాలపై ఆశలు వదులుకుంది.పరిస్థితిని చూసి చలించిన ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కోటిరెడ్డి,పిల్లల వైద్యనిపుణులు శ్రీహర్ష,యస్.యన్.సి.యు వైద్యులు ఉమర్‌లు ఆత్మధైర్యం నింపి దులు, చికిత్సను ఆ పసికందుకు అందించి దాదాపు 80రోజుల పాటు నిరంతరం పర్యవేక్షించి నేడు ఆ పసికం దు బరువు 2800 గ్రాములకు రావటంతో కన్న తల్లికి అందజేశారు.కార్పోరేట్ స్థాయిలో లక్షలు వెచ్చించి అందించాల్సిన వైద్యాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని యస్.యన్.సి.యు ద్వారా అందించడం కొసమెరుపు.దీనిపై జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్,చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య,డిప్యూటి డియంఅండ్‌హెచ్‌ఓ డా.పుల్లయ్య పర్యవేక్షణతో మెరుగైన వైద్యసేవలు శ్రీకారం చుట్టారు.ఈ ఏడాది ఇదే ఆసుపత్రిలో పుట్టి బరువు తక్కువ ఉన్న మొత్తం 65 మంది చిన్నారుల్లో 1800గ్రాముల నుండి 2000గ్రాముల ఉన్న చిన్నారులు 16మంది,1500గ్రాముల నుండి 1800గ్రాముల ఉన్న 9మంది,1000గ్రాముల(కేజీ) కంటే తక్కువ బరువుతో పుట్టిన ముగ్గురు చిన్నారులకు యస్.యన్.సి.యు ద్వారా వైద్యసేవలు అందించి వారికి ప్రాణదానం చేశారు. మన్యంలోని మారుమూల చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ఇటువంటి అరుదైన వైద్యానికి శ్రీకారం చుట్టడం చరిత్ర తిరగరాయడమే కదా.ఇలా మరెన్నో చారిత్రక ఘట్టాలకు తెరలేపుతూ మన్యంలో మెరుగైన ప్రజల వైద్యం పట్ల అధ్భుత పనితనం చేస్తూ అంటూ వైద్యశాఖాధికారులు చింతూరు ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులు ముందుకు రావటం ఏజెన్సీకి గర్వకారణం.నాలుగు మండలాల్లోని దాదాపు 2.5లక్షల మంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించటానికి చింతూరు సిహెచ్‌సిని 100పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాల్సి ఉంది.ఇప్పటికే జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య సైతం చింతూరు సిహెచ్‌సిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపి ఉన్నారు. ఇటీవలే ముంపు మండలాలకు చెందిన బిజెపి నాయకులు సైతం వెంకయ్య సైతం కేంద్రమంత్రితో తమ ప్రాంతంలోని చింతూరు సిహెచ్‌సిని 100పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని దరఖాస్తు ఇచ్చి ఉన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర విభజన సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి శ్రీకారం చుట్టేవిధంగా మరో సారి ప్రభుత్వం వచ్చిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టిసారించాలని, మన్యం ప్రాంత ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, ఆమె భర్త మఠం భాస్కర్ కృషితో ఈ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన వైద్యసౌకర్యాలు అందించటానికి కృషిచేయాలని కోరుతూ పసిబిడ్డల ప్రాణాలు రక్షించిన వైద్యాధికారులకు చేతులెత్తి నమస్కరిస్తూ చింతూరు నుంచి ప్రభాతవార్త అందిస్తున్న ఈ ప్రత్యేక కథనం.

## విశాఖ రైల్వేజోన్‌పై అధికారులతో విశాఖ ఎంపి శ్రీభరత్ భేటీ


విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

విశాఖపట్నం డివిజనల్ రైల్వేమేనేజర్ కార్యాలయంలో శనివారం విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం.శ్రీభరత్, స్థానిక శాసనసభ్యులతోకలిసి రైల్వేకు సంబంధించిన వివిధ అంశాలపై ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుతం విశాఖపట్నం పార్లమెంటుపరిధిలో కొనసాగుతున్న రైల్వేప్రాజెక్టులు, రైల్వే లైన్ల అభివృద్ధి, కొత్త రైళ్ళ ప్రతిపాదనలు, తదితర ముఖ్యమైన అంశాలపై చర్చించారు. అమృత్ భారత్ స్కీం కింద విశాఖపట్నం, సింహాచలం, కొత్తవలస స్టేషన్లకు మంజూరైన నిధులు, వాటి పనుల పురోగతిని సమీక్షించిన ఎంపి శ్రీభరత్ ఈ ప్రాజెక్టుల ప్రాంతీయ రవాణా మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విశాఖపట్నంలోని పోర్టులు, స్టీల్‌ప్లాంట్, ఇతర పరిశ్రమలు, రైల్వే మార్గాల ద్వారా భారీగా రవాణా చేస్తున్న నేపథ్యంలో, ప్రత్యేక లైన్ల ఏర్పాటు, ప్రత్యేక మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన వివరాలను అధికారులతో చర్చించారు. దువ్వాడ స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు స్టాప్ ఇవ్వాలనే ప్రతిపాదనను కూడా అధికారుల ముందుకు ఉంచారు. దీనిపై సానుకూల స్పందన లభించింది. ఇది దువ్వాడ ప్రాంత ప్రయాణికులకు అనేక ప్రయోజనాలను అందిస్తుందని శ్రీభరత్ అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం బెంగుళూరు మధ్య ప్రత్యేక రైలును వారంలో మూడురోజుల నుంచి, వీలైనంత త్వరగా ఈ సర్వీసును ప్రారంభించాలన్న ప్రాధాన్యతను, ప్రత్యేక వేసవి ప్రయాణికుల కోసం వివిధ ప్రాంతాలకు రైళ్లను నడిపే ప్రతిపాదనలను ఆయన వివరించారు. ఇది రెండు నగరాల మధ్య రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరచడమే కాకుండా, ఆర్థిక, వ్యాపార సంబంధాలను కూడా బలపరుస్తుందని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్‌పై కూడా ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. రైల్వేజోన్‌కు సంబంధించిన నిధులు, భూమి కేటాయింపు తదితర విషయాలను సమీక్షించారు. రానున్న రోజుల్లో జోన్ అభివృద్ధి పనుల పురోగతిపై మరింత స్పష్టత ఇవ్వాలని అధికారులను హామీ ఇచ్చారు. గాజువాకలో రైల్వేకు సంబంధించిన పనుల గురించి చర్చించారు. తుంగ్లాం భూసమస్య పట్ల వద్ద రైల్వే డ్రైనేజ్ సమస్య వంటివి, సింహాచలం, మర్రిపాలెం, గోపాలపట్నం, కంచరపాలెం వంటి ప్రదేశాల్లో రైల్వేకు సంబంధించిన పలు అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. సమీక్ష సమావేశంలో గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, విశాఖ పట్నం పార్లమెంటరీ అధ్యక్షుడు గండిబాబ్జి,విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు, ఈ సమావేశంలో డివిజన్ రీజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్, డివిజనల్ ఇంజనీర్ జగదీశ్వరరావు, డివిజన్ ఆపరేషన్స్ మేనేజర్ తన్మయ్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఐసిహెచ్ సునీల్ పాల్గొన్నారు.

## రూ.18 లక్షల విలువైన 350 కేజీల గంజాయి పట్టివేత

### అశోక్‌లైల్యాండ్ వ్యాన్ సీజ్-ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ -గంజాయి అక్రమ రవాణా అడ్డుకట్టకు సిసికెమెరాల ఏర్పాటు -నిరంతరం వాహనాల తనిఖీని కొనసాగిస్తాం : చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా

చింతూరు ఆగస్టు24 ప్రభాతవార్త




గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయటానికి అవసరమైన చోట సిసికెమెరాల ఏర్పాటు చేస్తామని, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 24గంటలు వాహనాల తనిఖీని కొనసాగిస్తామని చింతూరు ఎయస్‌పి పంకజ్‌కుమార్ మీనా అన్నారు. మోతుగూడెం పోలీసు స్టేషన్ పరిధిలో రూ.18లక్షల విలువైన 350కేజీల గంజాయిని పట్టుబడటంతో శనివారం చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. మోతుగూడెం ఎస్.ఐ.గోపాల్, ఆయన సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు.అటుగా వచ్చిన టియస్07యుఎ 3969 నెంబరుగల అశోక్ లైల్యాండ్ వ్యాన్‌ను తనిఖీ చేయగా బ్యాగుల్లో దాచిన గంజాయి ప్యాకెట్లు బయటపడ్డాయని,అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని గంజాయిని సీజ్‌చేశామని తెలిపారు. పట్టుబడ్డ ఇద్దరిని పోలీసులు విచారించగా ఒరిస్సాలోని కుర్మనూరుకు చెందిన రెడ్డి అనే వ్యక్తి వద్ద మహారాష్ట్రకు చెందిన అన్వార్ అలీ,యూసఫ్ ముస్తాక్‌లు గంజాయి కొనుగోలు చేసి,మోతుగూడెం సమీపంలోని అడవిలో వ్యాన్‌లో లోడ్ చేసి మహారాష్ట్రలోని లాతూర్‌కు తరలిస్తున్నట్లు విచారణలో తెలిపారని,మహారాష్ట్రకు చెందిన సంతోష్ అనే వ్యక్తి ,ఒరిస్సాకు చెందిన రెడ్డి పరారీలో ఉన్నారని,పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు రూ.18లక్షలు ఉంటుందని , ఈ గంజాయితో పాటు లిక్కర్ గంజాయిని ఒక సీసాలో ఉండగా సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో చింతూరు సిఐ ఎం.గజేంద్రకుమార్, మోతుగూడెం ఎస్.ఐ.గోపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెనర్జీస్ ప్రమాదంలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

విశాఖపట్నం ఆగస్టు 24, ప్రభాతవార్త

సెనర్జీస్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శుక్రవారం పరవాడ ఫార్మాసిటిలో సెనర్జీస్‌లో యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రిడియంట్స్ ప్రమాదం జరిగింది ఈ సంఘటనలో నలుగురు కార్మికులు రోకు అంగిరెడ్డి, కె.సూర్యనారాయణ, పి.లాలింగ్, కె.వైజ్ తీవ్ర గాయాల పాలయ్యారు. దీంతో వారిని చికిత్సకోసం వీరిని ఇండస్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ జార్ఖండ్‌కు చెందిన రోయ్య అంగిరెడ్డి(22) మృతిచెందారు. పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

## జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులతో



### పాడేరు జిల్లా ఆస్పత్రి స్టాఫ్ నర్స్ ఆత్మహత్యాయత్నం -జిల్లా ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత. ఐదు గంటలకు పైగా నిరసన -జిల్లా ఆస్పత్రిలో కొలువుతున్న స్టాఫ్‌నర్స్ జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ హామీతో నిరసన విరమణ

పాడేరు, ఆగస్టు24,ప్రభాతవార్త

గత ఆరు నెలలుగా జీతాలు రాక చదువుతున్న పిల్లలకు ఫీజులు కట్టలేక అప్పులు పుట్టక ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది నలభై మాత్రలు మింగి ఆత్మహత్యా యత్నానికి పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ గా విధులు నిర్వహిస్తున్న భాను అనే మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడారు.దీంతో పాడేరు జిల్లాహెచ్ ఆస్పత్రిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన స్టాఫ్‌నర్స్ భానును అత్యవసర చికిత్సలు చేసి ప్రాణాపాయం నుంచి వైద్యులు కాపాడారు. పాడేరు జిల్లా ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన స్టాఫ్ నర్స్ భాను ఉదంతంతో ఈ సంఘటనను నిరసనగా పాడేరు జిల్లా ఆస్పత్రిలో విధుల నిర్వహిస్తున్న వైద్య కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు శనివారం ఉదయం విధులు బహిష్కరించి తక్షణమే బకాయి పడిన ఆరునెలల జీతాలను చెల్లించాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలంటూ సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో జిజిహెచ్ ఎదుట ధర్నా నిర్వహించారు.సిఐటియు నాయకులు ఎల్.సుందర రావు, ఎఐటియుసి నాయకులు అప్పారావు, ఆయుష్ బాబు, పార్వతి, సత్యవతి, లక్ష్మి, రమణ, కొండమ్మ, రాజకుమారి, అనంత, సరోజిని, భవాని, మాధవాత స్టాఫ్ నర్స్‌ను పరామర్శించారు ఆమె ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ చొరవతో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు..

గత ఆరు నెలలుగా జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన స్టాఫ్ నర్స్ సంఘటనపై అలాగే జిజిహెచ్ ఉద్యోగులు ఐదుగంటలనిరసనగా ఆస్పత్రి ఎదుట ధర్నా నిర్వహిస్తున్న సమాచారం తెలుసుకున్న అల్లూరి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ స్పందించారు. ఆరు నెలలు జీతాలు తక్షణమే చెల్లించాలని చర్యలు తీసుకుంటామంటూ ఫోన్‌లో జిల్లా ట్రెజరీ అధికారితో కలెక్టర్ మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిటిఒను కలెక్టర్ ఆదేశించారు. దీంతో జిల్లా కలెక్టర్ హామీతో వైద్య ఆరోగ్య కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నిరసనను విరమించారు.

## ఇసుక మాఫియాకు అడ్డాగా గోస్తనీ పరీవాహక ప్రాంతం

పద్మనాభం, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఇసుక అక్రమ తవ్వకాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడంతో భీమిలి నియోజకవ్గం పద్మనాభం మండలం రేవిడి పరిసర ప్రాంతల్లోని గోస్తనీ పరివాహక ప్రాంతంలో ఇసుక అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భీమిలి ప్రాంతంలో ఎక్కడా అధికారికంగా ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయలేదు.కానీ నదిలో నుంచి ఇసుక మాత్రం యధేచ్ఛగా అక్రమ రవాణా జరుగుతుండడంతో అధికార యంత్రాంగంపై పలువురు అనుమానాఉ వ్యక్తంచేస్తున్నారు. వర్షాలు కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఇసుక రీచ్‌లు వరద నీటితోనిండిపోవడంతో తవ్వకాలు సాగక ఇసుకకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇదే అదనుగా అక్రమార్కులు ఇసుక తవ్వకాలకు తెరతీశారు. ప్రభుత్వం గతంలో ఉన్న ఇసుక నిల్వలను వినియోగదారులకు అందచేస్తుంది. అయితే ఆ ఇసుక నిల్వల కూడా నిందుకోవడంతో వినియోగదారులు నుండి వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అక్రమార్కులు గోస్తని పరివాహక ప్రాంతం ఇసుక తిన్నెలపై కన్నేశారు. దీంతో తవ్వకాలు జరిపిప్రతిరోజు రాత్రి వేళ లారీలతో తరలించి సొమ్ము తీసుకుంటున్నారు. రేవిడికి సమీపంలో ఉన్న రెడ్డివారి కల్లాల వద్ద గోస్తని పరివాహక ప్రాంతంలో అత్యంత దారుణంగా తవ్వకాలు జరుపుతున్నారు. అక్కడ జిరాయితీ భూములను ఆను కుని నదీ పరివాహక ప్రాంతం ఉండడంతో జిరాయితీ భూముల పేరుతో తెలివిగా నదిలోని ఇసుకను తరలించి సమీపంలోని పొలాల్లో నిలువ చేస్తున్నారు. అక్కడ నుంచి రాత్రివేళ లారీలతో లారీలతో తగరపువలస వైపు జాతీయ రహదారిగుండా యధేచ్ఛగా తరలించుకు పోతున్నారు. అక్కడ ఇసుక తవ్వకాలు వైఎస్ఆర్ సిపి నాయకులు జరుపుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తుండగా వారికి వెనుకనుంచి కూటమి పార్టీ నాయ కులు అండ ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి తిలాపాపం తలా పిడికెడు అన్న చందంగా అక్రమ సంపాదనలో అందరూ భాగ స్వాములు అయి పంచుకుంటున్నట్టు స్థానికులు చర్చించుకుంటున్నారు. సమారు 30 అడుగులు లోతు వరకు తవ్వకాలు జరిపి నదిని గుల్ల చేస్తున్నారు. అక్కడ ఏర్పడిన పెద్దపెద్ద గోతులు చిన్న చెరువులను తలపిస్తున్నాయి. రేవిడి పరిసర ప్రాంతాల నుంచి ప్రతి రోజు 20 వరకు తారాస లారీలతో ఇసుకను తరలించి ఒక్కొక్క లారీని రూ.50వేల నుంచి రూ.70 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్టు తెలు స్తుంది. గత కొన్ని రోజులుగా అక్కడ బహిరంగంగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహా రించడంపట్ల పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. దీంతో నదీ పరివాహక ప్రాంతంలోని ఇసుక తిన్నెలు కరిగిపోయి పర్యా వరణానికి ముప్పువాటిల్లడంతోపాటు నది ప్రవాహా దిశ మారి పొలాల్లోకి, గ్రామాల్లోకి వరద నీఉ ముంచెతేత అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటిఐనా అధికార యంత్రాంగం స్పందించి అక్రమ తవ్వకాలను నిరోధించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవహరించండి

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం అమలులో పారదర్శకంగా వ్యవహరించాలని ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా అధికారులను రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ ముకేష్‌కుమార్ మీనా ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అగనంపూడి వద్ద ఏర్పాటు చేసిన ఇసుక డిపోను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి సందర్శించారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను అవలంభిస్తున్న పద్ధతులను పరిశీలించారు ఇసుక, నిల్వలు సరఫరా విధానం, బుకింగ్ ప్రక్రియ ఇతర అంశాలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. లోడింగ్, బుకింగ్ ప్రక్రియలు వేర్వేరుగా నిర్వహిస్తున్నారా అని ఆరా తీశారు. ఇసుక నిల్వలను పరిశీలించిన ఆయన సమీపంలో ఉన్న పినిమడక సచివాలయాన్ని సందర్శించారు అక్కడ జరుగుతున్న బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు. నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. బిల్ బుక్కులను రసీదు బుక్కులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఇసుక సరఫరా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగురూకత వహించాలని అ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం 58వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉన్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీకి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈక్రమంలో ఇసుక కోసం వచ్చిన పౌరులతో ముకేష్ కుమార్ మీనా మాట్లాడారు. అక్కడ పరిస్థితులగురించి అధికారులు సిబ్బంది సహకారం ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ మైన్స్ విభాగం అధికారులు సిబ్బంది వారి వెంట ఉన్నారు.

## ఫార్మాబ్లాస్ట్ బాధితులకు వైఎస్ఆర్ సిపి ఆర్థికంగా అండ

విశాఖపట్నం ఆగస్టు 24, ప్రభాతవార్త

ఫార్మాబ్లాస్ట్ బాధితులకు వైఎస్ఆర్‌సిపి ఆర్థికంగా ఆదుకుంటుందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ తెలిపారు.బీచ్‌రోడ్డులో ఆయన కేంప్ కార్యాలయంలో జరిగిన విలేకరులసమావేశంలో మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున గాయపడిన ప్రతి ఒక్కరికి లక్ష చొప్పున సహాయం ఎక్కడికక్కడ పార్టీ నాయకులు అందిస్తారని ఆయన వెల్లడించారు. బ్లాస్ట్ తరువాత సహాయ చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం ఏ మాత్రం సక్రమంగా స్పందించని మంత్రులు పరిశ్రమల్లో రక్షణ చర్యల్లోనూ అంతులేని నిర్లక్ష్యం అదేపనిగా గతంలో తమ ప్రభుత్వంపై విమర్శలు చేసారని తెలిపారు. 4రోజుల క్రితం ఎచ్చెర్లలో తమ పార్టీ కార్యకర్త ప్రసాద్ పై అధికార పక్షం వారు దాడి చేయగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారని ఆయన తెలిపారు. ఇక నైనా ఇలాంటివి ఆపాలని వాటిని సభ్య సమాజం అంగీకరించదని ఆయన స్పష్టం చేసారు. ఈ దాడితో ప్రమేయం ఉన్న వారందరిపై హత్య కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమండ్ చేసారు.

## అధికారులూ తీరు మార్చుకోవాల్సిందే..

అనకాపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఇంతవరకూ జరిగింది వేరు ఇకపై వేరు, అధికారులు తీరు మార్చుకోకుంటే ఇబ్బంది పడతారు. కంపెనీలో సరైన భద్రతా చర్యలు లేక కార్మిక కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. ఇకపై అన్నీ మారాలని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కంపెనీల యాజమాన్యాలు జిల్లా అధికారులతో శనివారం అనకాపల్లి జీవీఎంసీ హాలులో జరిగిన సమీక్షా సమావేశంలో హోం మంత్రిత్వ పాటు ఎంపీ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా అధికారుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్ యంగా అధికారులపై తీరుపై మండిపడ్డారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ కంపెనీలలో భద్రతా చర్యలు చేపట్టకపోవడం వలన తరచూ ఉద్యోగులు ప్రమాద బారిన పడి వారి కుటుంబ కుటుంబాలు రోడ్డున పడుతున్నారని అన్నారు అలాగే కంపెనీ యాజమాన్యాలు కూడా నష్టపరిహారాలు వారికి చెల్లించుకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రతి పారిశ్రామికవేత్త కంపెనీలో పూర్తి సేఫ్టీ పద్ధతులను పాటించాలని కోరారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీ ప్రమాద ఘటనలో 17మంది మరణిత్రించడంతోపాటు 20మందికి తీవ్ర గాయాలు 18మంది స్వల్ప గాయాలు కావడం దురదృష్టకరమైన సంఘటన అన్నారు ప్రమాద ఘటన జరిగిన తదుపరి ఇలాంటి సమావేశం నిర్వహించుకోవడం దురదృష్ణకరమైన సంఘటన అన్నారు. ప్రమాద ఘటన జరిగిన తదుపరి ఇలాంటి సమావేశం నిర్వహించుకోవడం బాధాకరమన్నారు. బల్క్ డ్రగ్స్ పరిశ్రమలలోరియాక్టర్ వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి పారిశ్రామికవేత్త వారి కంపెనీకి సంబంధించి పూర్తి సేఫ్టీ పద్ధతులు పాటించవలసిన అవసరమం ఎంతైనా ఉందన్నారు. సేఫ్టీ కిట్స్ కూడా లేని పరిశ్రమలు ఉన్నాయని అధికారులు తనికీలు నిర్వహించి అటువంటి కంపెనీ యాజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఉద్యోగులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విధులులోకి తీసుకోవాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు భవిష్యత్తులో పెద్ద ప్రమాదాలుగా మారే పరిస్థితి వస్తుందని ప్రతి పారిశ్రామికవేత్త ఎస్ఓపి పాటించాలన్నారు. నిన్న జరిగిన సంఘటన చివరిదిగా ఉండాలని భవిష్యత్తులో చివరిదిగా ఉండాలని భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా పారిశ్రామికవేత్తలు స్టేఫ్టీ పద్ధతులను పాటించాలన్నారు. ఏ ఒక్కరూ ప్రాణం నష్టపోకూడదని అందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని మంత్రి కోరారు. ఒక్కొక్క రికి కోటి రూపాయలు చొప్పున చెక్కులను ఎక్స్ గ్రేసియా గా అందజేయడం జరిగిందన్నారు. వైద్యం పొందుతున్న ఉదో ్యగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయి సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసి రెడ్, ఆరెంజ్ జోన్‌లో ఉండే కంపెనీలను ఈ కమిటీ పరిధిలోకి తీసుకువస్తామన్నారు.ప్రతి కంపెనీలో ప్రమాదం జరిగే అవకాశం ఉన్న సమయంలో అలారం ఏర్పాట్లు మాక్ డ్రిల్స్ నిర్వహణ, అవసరమైన ఉద్యోగులకు సేఫ్టీకిట్స్ అందుబాటులో ఉంచాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ ఒకపక్క ఇండస్ట్రీస్ రావాలి, అదే సమయంలో సేఫ్టీకి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలి ఎరవైనాసరే ప్రాపర్ ఎస్ఓపీ ఫాలో అయితే ఇటువంటి సంఘటనలు జరగవు అన్నారు. అవసరమైన టెక్నాలజీస్‌ను అడాప్ట చేసుకుని స్మెల్ ను గుర్తించే సెన్సార్స్ వస్తున్నాయి. ఇండస్ట్రీస్ మేనేజ్ మెంట్‌లు కూడా లేటెస్ట్ టెక్నాలజీలను వినియోగించుకోవాలన్నారు. ఆలోచన విధానంలో మార్పులు రావాలని ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం పట్ల అవగాహన ఉండాలన్నారు. ప్రస్తుతం పరిశ్రమల శాఖలో ఉన్నవారికి సరైన స్థాయిలో ట్రైనిరగ్ అవసరమ న్నారు. అదేవిధంగా అన్ని ఫ్యాక్టరీలలో నాలుగు రోజులపాటు ఉద్యోగుల విషయంలో ట్రైనింగ్ ఇస్తే ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కావన్నారు. జిల్లా కలెక్టర్ విజయక్రిష్ణన్ మాట్లాడుతూ ప్రతీ పరిశ్రమ తమ భద్రతా ప్రమాణాలను సమీక్షించుకోవాలన్నారు. ఇంటర్నల్ సేఫ్టీ ఆడిట్ వల్ల అనేక సమస్యలు తొలగుతాయని తెలిపారు. ప్రతీ పరిశ్రమలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవా లసిన చర్యలు అనుకోని సంఘటన జరిగినప్పుడు చేపట్టావలసిన చర్యలుగురించి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. జిల్లా స్టేఫ్టీ కమిటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని పరిశ్రమల ను తరచూ తనిఖీ చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి సుందరపు విజయ్‌కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, తమ తమ అభిప్రాయలను సూచనలను పారిశ్రామి కవ్తేతలకు అధికారులకు తెలియజేశారు. ప్రమాదాలలో జోరోజోన్‌గా ఉండేందుకు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు చివరిగా అచ్యుతాపురం సెజ్‌లో ఎసెన్షియా కంపెనీ ప్రమాదాలో మరణించిన 17మంది ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈసమావేశంలో జిల్లా ఎస్పీ దీపిక పాటిల్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా పరిశ్రమల శాఖ, బ్రాయిలర్‌స ఆఫ్ ఫ్యాక్టరీస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏపీఐఐసీ అధికారులు వివిధ పారిశ్రామిక వేత్తలు సంఘ సభ్యులు జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో ఏపీకి అన్యాయం

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏపీకి తీరని అన్యాయం చేసిందని శనివారం మురళీనగర్ హైవేలో ఉన్నబొచ్చా కన్వెన్షన్ హాల్‌లో బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది బిజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అద్యక్షుడు రవీంద్ర మేడపాటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు పి విష్ణు కుమార్‌రాజు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజు విచ్చేసారు. ఈసందర్భంగా బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి మాట్లాడుతూ అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసే విధంగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఏపీకి తీరని ఆన్యాయం చేసిందని భవష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రజాప్రతినిధులు సంఖ్య పెరగాలంటే సభ్యత్వాలు ఎంతో అవసరమని తెలిపారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించలేదని జగన్మోహన్‌రెడ్డి అనడం దుర్మార్గమని ఈప్రమాదాన్ని జగన్మోహన్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.ప్రమాదం జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బాధితులు ఆశ్చర్యపోయే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షతగ్రాతులను పరామర్శించారు. ఇది దేశ జలెవ్వరూ హర్షించరని అన్నారు. వారితో రాహుల్‌గాంధీ కలిసి ఎన్నికలకు వెళ్లడం దుర్మార్గమనిఎమ్మెల్యే విష్ణు కుమార్‌రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ విశాఖలో ఊహించని పరిణామాలను చూస్తున్నామని పరిశ్రమల్లో ప్రమాదాలు పునరావృత్తం కాకూడదని అన్నారు.వైసీపీ ప్రభుత్వం గ్రామపంచాయితీలను నిర్వీర్యం చేసిందని కూటమి ప్రభుత్వం రూ.8వందల కోట్లను గ్రామపంచాయితీలకు విడుదల చేసిందని తెలిపారు. ఈకార ్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీవిశ్వనాధరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్ బీజేపీ రాష్ట్ర కోశాధికారి ఎం నాగేంద్ర బీజేపీ2 జిల్లా ఇంచార్జి పుట్ట గంగయ్య, బీజేపీ రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి ఏ కేశవకాంత్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఈపీడీసీఎల్ సివిఓగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ ప్రసాద్

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఏఈపీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌గా నియమించబడిన కింజరావు రామకృష్ణ ప్రసాద్ శనివారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంతం విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సంస్థ సిఎండి ఇమ్మడి పృథ్వీతేజ్‌ను కలిసారు. అనంతరం సంస్థ కార్పొ రేట్ కార్యాలయంలోని విజిలెన్స విభాగంలో సివిఓగా కింజరావు రామకృష్ణ ప్రసాద్ బాధ్య తలు స్వీకరించారు.ఆయన మాట్లాడుతూ ఈపీడీసీఎల్ పరిధిలోని శ్రీకాకుళం విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి, సర్కిళ్ల వినియోగదారులు దీర్ఘకాలంగా పరిష్కారం కాని విద్యుత్ సంబందిత ఫిరా ్యదులు విద్యుత్ చౌర్యానికి సంబందించిన ఫిర్యాదులను నేరుగా టోల్‌ఫ్రీ నెంబర్ 1912కి తెలియచేయవచ్చని తెలిపారు.

## 27న మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక

రాజవొమ్మంగి, అగష్టు 24, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల ఉపాధిహామీ కార్యాలయం వద్ద ఈనెల 27న ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరుగుతుందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వర రావు తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉపాధిహామీ సిబ్బంది అందరూ హాజరు కావాలని ఏపిఓ సురేష్‌కుమార్ కోరుతున్నారు.


SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, తేది: 14-08-2024

**ఋణగ్రహీత చిరునామా:** 1) శ్రీ ఉప్పు సూర్యచంద్ర రావు, తండ్రి: ఉప్పు రాములు, డి.నెం.3-35, వినాయక గుడి వీధి, కొత్తూరు, ఆరుగొలను, పశ్చిమగోదావరి జిల్లా-534146. 2) శ్రీ తడికమళ్ళ సూర్యేశ్వర గుప్తా, తండ్రి: టి. పాండురంగ గుప్తా, ఫ్యాక్టరీ రోడ్డు, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా-534350. 3) శ్రీ తణుకు రవికుమార్, తండ్రి: టి.వీరబ్రహ్మం, డి.నెం.37-10-157/1, జి.వి.ఎమ్.సి. పార్కు దగ్గర, మసీదు లేన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. 4) శ్రీమతి అడ్డగర్ల లలిత కుమారి, భర్త: శ్రీ ఎ.విజయ కృష్ణ, డి.నెం.1-176, ఆరుగొలను గ్రామం, తాడేపల్లిగూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534146. **హామీదారు:** శ్రీ కవల వెంకట నరసింహం, తండ్రి: శ్రీ కె.సూర్యనారాయణ, డి.నెం.5-16-34, ఎకెపి రోడ్డు, కొవ్వూరు, పశ్చిమగోదావరి జిల్లా-534350.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది. 05-07-2021న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.02-07-2021** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.1,07,65,783/-** (అక్షరాల ఒక కోటి ఏడు లక్షల అరవై అయిదు వేల ఏడు వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) + **తేది.03.07.2021** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.20.10.2021న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.24-10-2021న (సాక్షి : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు)** మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.05-07-2021న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1094/2019, తేది: 27-02-2019 ప్రకారం శ్రీ కవల వెంకట నరసింహం, తండ్రి : కె. సూర్యనారాయణ గారు తనఖా పెట్టిన స్థిరాస్తి:** పశ్చిమ గోదావరి జిల్లా (ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా), కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్, కొవ్వూరు మండలం, కొవ్వూరు మున్సిపల్ ఏరియా, కొవ్వూరు గ్రామం, వార్డు నెం.9, సమీప డోర్ నెం.9-11-11బి, ఆర్.ఎస్.నెం.698లోని మొత్తం 356.66 చ॥గ॥లు (3 ఐటమ్స్‌గా విభజించినారు అనగా 180 చ॥గ॥లు, 17.97 చ॥గ॥లు, 158.69 చ॥గ॥లు =356.66 చ॥గ॥లు) విస్తీర్ణంతో గల ఖాళీ స్థలం.

**ఐటమ్ నెం.1:** మొత్తం 980 చ॥గ॥ల విస్తీర్ణంలో రోడ్డు కటింగ్ కోసం వదలగా మిగతా 922 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపు 497 చ॥గ॥లలో దక్షిణం వైపు 180 చ॥గ॥ల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** విట్టల రామ నరసింహ శాస్త్రీ గారి సరిహద్దుగోడ, **ఉత్తరం:** క్రింద తెలిపిన 2వ ఐటమ్‌కు చెందినది, **దక్షిణం:** పీసపాటి తులసీ కామేశ్వరి గారి సరిహద్దుగోడ.

**ఐటమ్ నెం.2:** మొత్తం 980 చ॥గ॥ల విస్తీర్ణంలో రోడ్డు కటింగ్ కోసం వదలగా మిగతా 922 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపు 497 చ॥గ॥లలో మొదటి ఐటమ్ యొక్క ఉత్తరం వైపు 17.97 చ॥గ॥ల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** విట్టల రామ నరసింహ శాస్త్రీ గారి సరిహద్దుగోడ, **ఉత్తరం:** క్రింద తెలిపిన 3వ ఐటమ్‌కు చెందినది, **దక్షిణం:** పైన తెలిపిన 1వ ఐటమ్‌కు చెందినది.

**ఐటమ్ నెం.3:** మొత్తం 980 చ॥గ॥ల విస్తీర్ణంలో రోడ్డు కటింగ్ కోసం వదలగా మిగతా 922 చ॥గ॥ల విస్తీర్ణంలో తూర్పు వైపు 497 చ॥గ॥లలో రెండవ ఐటమ్ యొక్క ఉత్తరం వైపు 158.69 చ॥గ॥ల ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** విట్టల రామ నరసింహ శాస్త్రీ మరియు మిరియాల రామకృష్ణ సుబ్రహ్మణ్యం గార్ల సరిహద్దుగోడ, **ఉత్తరం:** కప్పగంతుల బుచ్చి వెంకట రామ సూర్య సత్యనారాయణ ఫణికుమార్ గారికి చెందినది, **దక్షిణం:** పైన తెలిపిన 1వ ఐటమ్‌కు చెందినది.

**ఐటమ్ నెం.1 నుండి 3ల మొత్తం విస్తీర్ణం 356.66 చ॥గ॥ల ఖాళీ స్థలం అన్ని ఈజీమెంటరీ హక్కులు మొదలగు వాటితో కలదు.**

తేది: 23-08-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్ వారి కార్యాలయం
31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
Tele No.0891-2957045, E mail : ro2.drtvpatnam@gmail.com

**ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన**

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)

**ఓ.ఎ.నెం.65/2013 లోని ఆర్.పి.నెం.162/2014**

1. **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, సిరిపురం, విశాఖపట్నం** మరియు **మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్ మరియు ఇతరులు** మధ్యనున్న **ఓ.ఎ.నెం.65/2013**నకు సంబంధించి బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ వారిచే రికవరీ సర్టిఫికేట్ **తేది.28.10.2014** జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపటమైనది.

2. రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ.2,72,79,530.21 పై** (అక్షరాల రెండు కోట్ల డెబ్బై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల ముప్పై రూపాయల ఇరవై ఒక్క పైసలు మాత్రమే) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికెట్ డెబ్‌టార్స్ (ఋణగ్రహీతలు) నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.162/2014** నందలి తీర్మాణములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

సిడి -1 : **మెస్సర్స్ ధనుంజయ టగ్ & బోట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : పొన్నాడ సత్యనారాయణ,** నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -2 : **పొన్నాడ సత్యనారాయణ,** తండ్రి : శ్రీ ఖండేశ్వర స్వామి, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -3: **శ్రీ మల్లాడి ఏడుకొండలు,** తండ్రి : శ్రీ జగన్నాథం, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ.

సిడి -4: **శ్రీమతి పొన్నాడ వినయ కుమారి,** భర్త : శ్రీ సత్యనారాయణ, నివాసం : డి.నెం.47-3-140/ఎ, పినపాతువారి వీధి, ఏటిమోగ, కాకినాడ - 533002.

సిడి -5: **శ్రీమతి మల్లాడి వీర వేణి,** భర్త : శ్రీ ఏడు కొండలు, నివాసం : డి.నెం.47-2-79, రామాలయం వీధి, ఏటిమోగ, కాకినాడ. వేరొక చిరునామా: TAPP చర్చ్ ఎదురు వీధి, సాంబమూర్తి నగర్, డైరీ ఫార్మ్, కాకినాడ.

సిడి -6: **శ్రీమతి బోరా అప్పాయమ్మ,** భర్త : లేటు సూరి, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం. (మరణించినారు).

సిడి -7: **శ్రీమతి బోరా ఆదిలక్ష్మి,** తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, నివాసం : డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.

సిడి -8: **శ్రీమతి చల్లా బంగారమ్మ,** తల్లి : లేటు శ్రీమతి బోరా అప్పాయమ్మ, భర్త : చల్లా రాంబాబు, నివాసం : ఇ.నెం.10-162, మెహర్‌నగర్, పాత గాజువాక, విశాఖపట్నం (వేరొక నివాస చిరునామా) డి.నెం.52-13-12, పాత రేసువానిపాలెం, ఇండోర్ స్టేడియం దగ్గర, విశాఖపట్నం.

3. **తేది.31-08-2024 (తేది.31-08-2024 వరకు వడ్డీ లెక్కించబడినది) నాటికి రూ.9,66,68,357.34 పై.** + తదుపరి వడ్డీ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు నుండి రికవరీ ప్రొసీడింగ్స్ కొరకు మినహాయించి సంతృప్తి భాగంలో ప్రకారం చెల్లించవలసియున్నది.

4. సర్టిఫికెట్ డెటార్స్ యొక్క షెడ్యూల్డ్ ఆస్తులు క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. ఇ-వేలం తేదీ, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరు తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.

**బిడ్లు దాఖలుకు ఆఖరు తేదీ : 30.09.2024 (సా॥4.00 గం॥ల వరకు) ఇ-వేలం తేదీ : 03.10.2024**

| షెడ్యూలు & ఐటమ్ నెం. | ఆస్తి విస్తీర్ణం | రిజర్వు ధర (రూ.) | బయానా (రూ.) | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ. | వేలం సమయం |
|---|---|---|---|---|---|
| డి-షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 | 162 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస ఖాళీ స్థలం<br>Location Co-Ordinates: 16.972067, 82.194335 | 16,20,000/- | 1,62,000/- | 10,000/- | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |
| డి-షెడ్యూలు లోని ఐటమ్ నెం.2 | 208 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస ఖాళీ స్థలం<br>Location Co-Ordinates: 16.971994, 82.194450 | 20,80,000/- | 2,08,000/- | 10,000/- | |

**వేలం యొక్క సమయం:** వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.

5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ **https://www.bankeauctions,com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వారు: శ్రీ ధరణి కృష్ణ,** సంప్రదించవలసిన నెం. **9948182222, E-Mail id: andhra@c1india.com.**

6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహాసీయడమైనది.

7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును **ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్** ద్వారా **అకౌంట్ నెం.31313605026, అకౌంట్ పేరు: SARB కలెక్షన్ అకౌంట్, బ్యాంక్ & బ్రాంచ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB విశాఖపట్నం, IFSC Code: SBIN0006846**నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో సమర్పించవలెను మరియు పూర్తిచేసిన స్వీయ ధృవీకరించబడిన కాపీలు, బిడ్ ఫారమ్స్‌ను పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా **తేది.01.10.2024 సా॥4.00 గం॥లలోపు** అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు భాద్యత వహించబడదు.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం పూర్తి నియమ నిబంధనలు, విచారణలు, మార్గదర్శకత్వం, షెడ్యూలు ఆస్తి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ వై. శ్రీకాంత్, చీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8099444378, ల్యాండ్ లైన్ నెం.0891-2739126) & శ్రీ బందారు సూర్యారావు (మొబైల్ నెం. 9666909050),** బ్రాంచి ఈ-మెయిల్ ఐడి: **sbi.10077@sbi.co.in** వారిని సంప్రదించవలెను. **దిగువ సంతకందారు సఫలీకృత బిడ్డరు పేరున అమ్మకం నిర్ధారణ చేసిన తరువాత సదరు విజేత అయిన బిడ్డరుకు బ్యాంకు యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు దానికి సంబంధించిన టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్‌ను అందజేస్తారు.**

**ఆస్తి యొక్క వివరములు: షెడ్యూలు- డి**

**(4వ ప్రతివాదికి చెందిన ఆస్తులు): ఐటమ్ నెం.1 : డాక్యుమెంట్ నెం.5415/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.1తో 162 చ॥గ॥లు లేదా 136.08 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.2 (52 అ॥లు), **పడమర :** పుంత దారి (52 అ॥లు), **ఉత్తరం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు (29 అ॥లు), **దక్షిణం :** ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (27 అ॥లు).

**ఐటమ్ నెం.2: డాక్యుమెంట్ నెం.5414/2007 ప్రకారం 4వ ప్రతివాది శ్రీమతి పి. వినయకుమారి గారి పేరున గల ఆస్తి :** ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ సబ్ రిజిస్ట్రార్, పెదపూడి మండలం, రామేశ్వరం గ్రామ పంచాయితీ వద్ద పంచాయితీ ఎల్‌పి నెం.11/1985, పట్టా నెం.758, సర్వే నెం.58 లోని ప్లాట్ నెం.3తో 208 చ॥గ॥లు లేదా 174.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.4 (52 అ॥లు), **పడమర :** ప్లాట్ నెం.2 (52 అ॥లు), **ఉత్తరం :** 20 అ॥ల వెడల్పు రోడ్డు (36 అ॥లు), **దక్షిణం:** ఇతరులకు చెందిన ఖాళీ స్థలం (36 అ॥లు).

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 21వ రోజు అగస్టు 2024న జారీచేయబడినది)**

సం/- (బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.బంగారాజు)
రికవరీ ఆఫీసర్-II, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం




### విశాఖ రైల్వేజోన్‌పై...

# అధికారులతో శ్రీభరత్ భేటీ

- కొత్త రైళ్లకు ప్రతిపాదనలు
- అమృత్‌భారత్‌తో రైల్వేస్టేషన్ల ఆధునీకరణకు సూచన
- విశాఖ బెంగుళూరు మధ్య ప్రత్యేక రైలుపై విజ్ఞప్తి

6లో

# జగన్ శవ రాజకీయాలు మానుకోవాలి

● టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక, ఆగస్టు 24, ప్రభాతవార్త

అనకాపల్లి శుక్రవారం ఫార్మ కంపెనీలో జరిగన ఘోర ప్రమాదంలో మరణించిన కారి ్మకులు కుటుంబాలను, బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శవరాజకీయాలు మానుకోవాలి అని , రాజకీయ పరమైన విమర్శలు చేశారు అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతను సక్రమంగా నిర్వహించింది. కేజీహెచ్ దగ్గర వైసీపీ నేతలు బాధితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. లీగల్ హెయర్ లేకుండా చెక్కులు ఇవ్వరని వైసీపీ నేతలకు తెలియదా అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో పరిశ్రమల్లో భద్రత లేదని ఎన్నోసార్లు చెప్పాం, అని తెలిపారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం భద్రత గురించి పట్టించుకోలేదు అని ఆ ఫలితమే ఎస్సెన్షియా ప్రమాదం శవ రాజకీయాల మీదు పుట్టి హత్యారాజకీయాల మీద ఎదిగారు బాధితులను పరమార్శించేందుకు కొచ్చిన జగన్ నవ్వుతున్నారు అన్నారు. జగన్ మూలల శవ రాజకీయాలు తండ్రి చనిపోతే అధి కారం కోసం సంతకాలు చేశారు. 2019లో ఎన్ని కల బాబాయి శవంతో రాజకీయం చేశారు. ప్రజల నమ్మకాన్ని స్టేట్ డిజాస్టర్‌కి చెందిన 1500 కోట్లు నిధుల్ని డైవర్ట్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా - మిగతా 9లో

### మన్యానికి వరంగా ...

# చింతూరు సిహెచ్‌సి

- ప్రత్యేక నిపుణుల కొరత
- 100 పడకల కోసం ఎదురుచూపు
- అసౌకర్యాలతోనే మెరుగైన వైద్యానికి శ్రీకారం
- పసికందు ప్రాణాల కోసం వైద్యుల 80 రోజుల పోరాటం
- 936 గ్రాముల నుంచి 2800 గ్రాములకు
- చింతూరు యస్.యన్.సి.యులో చారిత్రక ఘట్టం



చింతూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త

గత టిడిపి ప్రభుత్వంలో చింతూరుకు ఏరియా ఆసుపత్రి, 220కేవి విద్యుత్ సబ్‌స్టేషన్, చింతూరు కేంద్రంగా ఐటిడిఎ, ఎటపాక సబ్‌డివిజన్, ఆర్టీసి బస్టాండు, జిసిసి ఏర్పాటుతో మన్యం ప్రాంతంలో ఉన్న చింతూరులో అభివృద్ధికి బాటలు వేశారు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. ప్రతి చిన్న వైద్యానికి భద్రాచలం వెళ్ళే దుస్తితి నుండి అప్పుడు కాళ్ళవాపు సృష్టించిన - మిగతా 6లో

### అధికారులూ..

● రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత
● అధికారుల సమీక్షలో ఫైర్ అయిన ఎంపి, ఎమ్మెల్యేలు

# తీరు మార్చుకోవాల్సిందే



6లో

# వైసిపి హయాంలో ఏపికి అన్యాయం

- భవిష్యత్తులో రాష్ట్రంలో బీజేపీ ప్రజాప్రతినిధుల సంఖ్య పెరగాలి
- సభ్యత్వాలు ఎంతో అవసరమని ఎంపీ సీఎం రమేష్ వెల్లడి



6లో



### శ్రీప్రకాష్ స్కూల్‌లో..

# కృష్ణాష్టమి సంబరాలు

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థల నందు శ్రీకృష్ణ ష్టమిని పురస్కరించుకుని సంబరాలు ఘనంగా జరిగాయి. ఈకార్యక్రమం నందు చిన్న బాలవనం నుంచి 2వ తరగతి చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలలో అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రీకృష్ణుడిని పూజించి వెన్న , మీగడలను నైవేద్యంగా సమర్పించి ఉట్టి సంబరాలలో ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు కృష్ణ శతక పద్యాలను పఠించి కృష్ణుడి జననం, లీలలను నృత్య గానాలతో ప్రదర్శించి ఆహుతులను అలరించారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని కళ్ళుకు కట్టినట్లు ప్రదర్శించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తిరుపతి ప్రక్షాళన పై హర్షం వ్యక్తం

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

తిరుపతి ప్రక్షళనపై హర్షం వ్యక్తం చేస్తు న్నాను .. గత వైసీపీ ప్రభుత్వంలో తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనం ప్రజలకు గగన మైపోయింది. జగన్ హయాంలో దర్శనాలు సేవలు ఆన్లైన్‌లో విడుదల చేసిన క్షణంలో మొత్తం అయిపోయినట్లు చూపించేది నేడు చంద్రబాబు పాలన మూడు నెలలు కాకముం దే తిరుపతి ప్రక్షాళన మొదలయ్యింది. ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 నుంచి 200 రూపాయలకు తగ్గించారు. నవంబర్ నెల దర్శనాల కోసం శనివారం ఉదయం ఆన్లైన్ దర్శనాలు విడుదల చేస్తే సాయంత్రం వరకు ఖాళీలు చూపించడం దర్శనాల రేటు తగ్గించడం ఎంతైనా హర్షణీయమని మీడియా కోఆర్డినేటర్, జిల్లా టీడీపీ కె. గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

### ఉచిత ఇసుక విధానం అమలులో..

# పారదర్శకంగా వ్యవహరించండి

● ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా
● అగనంపూడి ఇసుక డిపో సందర్శన



6లో



# ఏపిఈపిడిసిఎల్ సివిఎోగా రామకృష్ణ ప్రసాద్ బాధ్యతలు

6లో

# ఇసుక మాఫియాకు అడ్డాగా.. గోస్తనీ పరీవాహక ప్రాంతం

● నిషేధం ఉన్నా..రేవిడి ప్రాంతంలో అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు
● జాతీయ రహదారి గుండా యథేచ్ఛగా తరలింపు
● చోద్యం చూస్తున్న అధికారులు



6లో

### ఫార్మా బ్లాస్ట్ బాధితులకు

# వైసిపి ఆర్థికంగా అండ

- వైసిపి సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ



6లో

### గుట్టుచప్పుడుగా..

# ఇసుక అక్రమ రవాణా

- పోలీసులకు చిక్కిన భారీ వాహనాలు
- జరిమానా విధించిన పోలీసులు

9లో

## రవీంద్రభారతిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



ఆనందపురం, ఆగస్టు, 24, ప్రభాతవార్త

మండలంలోని వెల్లంకి లో ఉన్న రవీంద్రభారతి పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఆర్.ఉమామహేష్ మాట్లాడుతూ సంప్రదాయాలు భక్తిప్రపత్తులతో కృష్ణుడిని కొలుస్తున్న ఆయా రాష్ట్రాల వారి సంప్రదాయాలు మన భారతీయ సంస్కృతికి విలక్షణమైన అందాన్ని తెస్తున్నాయని చెప్పారు. పలువురు చిన్నారులు వేసిన రాధాకృష్ణులు,గోపికల వేషధారణలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలోనార్త్ ఆంధ్ర జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్, సిజిఎం జి.ఆర్ వసంత,తల్లిదండ్రులు,చిన్నారులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్‌బిసిఐగా బి.అప్పలనాయుడు బాధ్యతల స్వీకరణ



పాడేరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు స్పెషల్ బ్రాంచ్ సి ఐ గా బి.అప్పలనాయుడు భాధ్యతలు స్వీకరించారు.ఈయన విశాఖ రేంజ్ లో విధులు నిర్వహిస్తూ పాడేరు ఎస్ బి సి ఐ గా బదిలీపై వచ్చారు.పాడేరు ఎస్ బి సి ఐ గా ఉన్న హిమగిరి నీ అరకు సి ఐ గా బదిలీ చెడిన విషయం విధితమే.

## హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలి

### అల్లూరి జిల్లా జెసి డా.అభిషేక్ గౌడ్



పాడేరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ఉండాలని వారి పట్ల వివక్షత చూపించకూడదని హెచ్ఐవి, ఎయిడ్స్ కి గురికాకుండా ప్రజల్ని విద్యార్థులకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ్ పేర్కొన్నారు .యూత్ ఫెస్ట్ 2024-2025లో భాగంగా శనివారం, అల్లూరి జిల్లా లో జాయింట్ కలెక్టర్ డా.అభిషేక్ గౌడ్ ,ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ, నిర్మూలన సంస్థ, అల్లూరి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గవర్నమెంటు డిగ్రీ కళాశాలలోని విద్యార్థులతో పాడేరు గవర్నమెంటు డిగ్రీ కళాశాల నుండి చెక్ పోస్టు 5కె రెడ్ రిబ్బన్ రన్ (మారాధన్) నిర్వహించారు. 5కె రెడ్ రన్ మారథాన్‌లో విజేతలకు బహుమతులను జిల్లాజాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సి. జామల్ బాషా ప్రదానం చేసారు. అల్లూరి జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రామచందర్,డీ ఎం డి ఓ చిరంజీవి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల వివక్షత చూపించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లాలోని పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి , ఎన్ ఎస్ఎస్ కో- ఆర్డినేటర్,పీడీ, ఎన్జిఒ సిబ్బంది పాల్గొన్నారు.

## పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుండెపోటుతో మృతి



నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిశంకర్ నాయక్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చెందిన రవి శంకర్ ఈ ఏడాది మార్చి 17వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. రవిశంకర్ నాయక్ పాయకరావుపేటలోని కాపురం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి తీవ్రమైన గుండెపోటు రావడంతో కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా నొప్పి అధికం కావడంతో చికిత్స పొందు మృతి చెందినట్లు వారి బంధువుల ద్వారా తెలిసింది. పాయకరావుపేట వచ్చినప్పటి నుంచి దాతల సహాయ సహకారాలతో కళాశాల అభివృద్ధికి పాటుపడ్డారు. విద్యార్థులకు సక్రమమైన బోధన అందించడంలోనూ క్రమశిక్షణలో తీర్చిదిద్దడంలోనూ రవి శంకర్ నాయక్ మంచి పేరు సంపాదించారు. ప్రిన్సిపాల్ గా రవిశంకర్ నాయక్ బాధ్యతలు చేపట్టిన అనంతకాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. అందరితో ఐక్యతతో . రవి శంకర్ నాయక్ ఒక్కసారిగా మృతి చెందినట్లు వార్త తెలియడంతో ఆట అధ్యాపకులు ఇటు విద్యార్థులు తీవ్రత దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## పాఠశాల భవనానికి స్థలం చూపించండి సారూ...!

### తహసిల్దార్ కు రేవళ్ల సర్పంచ్, టిడిపి నేతల వినతి




కొయ్యూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

ఎన్నో వినతులు, విజ్ఞప్తులు అనంతరం తమ గ్రామానికి ప్రాథమిక పాఠశాల మంజూరు చేయడంతో పాటు నూతన భవనానికి జిల్లా కలెక్టర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో పాఠశాల భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని చూపించాలంటూ మండలంలోని రేవళ్ళ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, పలువురు టిడిపి నేతలు శనివారం తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. రేవళ్లు గ్రామంలో స్కూలు కావాలని, కొత్త పాఠశాల భవనం మంజూరు చేయాలని కొన్ని ఏళ్ల తరబడి గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఇటీవల గ్రామంలో పాఠశాల తాత్కాలిక ప్రాతిపదికన పునః ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే గ్రామానికి శాశ్వత పాఠశాలతో పాటు నూతన భవనాన్ని కూడా మంజూరు చేస్తానంటూ జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని తెలియజేస్తూ సర్పంచ్ జలుమూరి వెంకటలక్ష్మి స్థానిక టిడిపి నేతలతో కలిసి శనివారం మండల తహసిల్దార్ వారికి స్కూల్ భవనం నిర్మాణం కొరకు అవసరమైన స్థలాన్ని సమగ్రా సర్వే చేసి స్థలం సేక సేకరణ చేయాలంటూ, అలాగే ఇప్పుడు తాత్కాలిక పాఠశాల నడుస్తున్న భవనం యొక్క స్థల స్థితిగతులను గుర్తించాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడ బాలరాజు,అరకు పార్లమెంటు తెలుగు యువత కార్యదర్శి కురుజు శ్రీనుబాబు, స్థానిక టీడీపీ నేతలు బేతాళ అప్పారావు, మట్టపర్తి అప్పలరాజు, చవాకుల స్వామి,లోతా రమణ పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్...

### సమన్వయంతో పని చేయండి అధికారులకు సూచన..



నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

మండలంలోని ఏపీఐఐసీ ద్వారా భూ సేకరణ చేసిన పలు గ్రామాలను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి ,ఆర్డిఓ జయరాం లతో పాటు ఏపీఐఐసీ అధికారులు తో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా జాతీయ రహదారిని కలుపుకొని కాగిత మీదుగా పార్టీ మీదకి భూ సేకరణ చేసే రహదారికి సంబంధించిన భూములను పరిశీలించారు అందుకు సంబంధించిన మ్యాప్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన మీకు అధికారులు పూర్తిస్థాయిలో వివరించారు. అనంతరం పాటి మీద, అమలాపురం ,డి ఎల్ పురం ప్రాంతాల్లో భూసేకరణ చేసిన ఏపీఐఏసి భూములను పరిశీలించారు ప్రధానంగా బల్క్ డ్రగ్స్ కు సంబంధించి ఎంత భూ సేకరణ చేశారు. ఏపీఐఐసీకి ఎంత భూ సేకరణ చేశారు అనేది స్పష్టంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పరిహారం ఎంతవరకు చెల్లించాం ఇంకా ఎంత మేరకు చెల్లించాల్సి ఉంది పూర్తిస్థాయిలో వివరాలు తెలియచేయాలని ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పరిహారం చెల్లించినప్పటికీ ఎందుకు భూములను స్వాధీనుపర్చుకోలేదని ఎందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆమె ప్రశ్నించారు. అనంతరం డిఎల్ పురం సముద్ర తీరంలో పర్యటించారు ఆర్ఎన్ఆర్ ప్యాకేజ్ విషయం పై ఆరా తీశారు. ముందుగా బల్క్ డ్రగ్స్ సేకరణ చేసిన భూముల ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమెతోపాటు ఏపీఐఐసీ జెడ్ ఎం రామామణి ,తాసిల్దార్ అంబేద్కర్ రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఆర్డీవో జయరాం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు, వీఆర్వోలు, ఏపీఐసీ సిబ్బందితో సమీక్ష జరిపారు. ఇందుకు సంబంధించి నివేదికలు సిద్ధం చేయాలని నిర్లక్ష్యం వహించవద్దని ఆదేశించారు.

## పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుండెపోటుతో మృతి

నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిశంకర్ నాయక్ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం చెందిన రవి శంకర్ ఈ ఏడాది మార్చి 17వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టారు. రవిశంకర్ నాయక్ పాయకరావుపేటలోని కాపురం ఉంటున్నారు. శుక్రవారం రాత్రి తీవ్రమైన గుండెపోటు రావడంతో కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా నొప్పి అధికం కావడంతో చికిత్స పొందు మృతి చెందినట్లు బంధువుల ద్వారా తెలిసింది. పాయకరావుపేట వచ్చినప్పటి నుంచి దాతల సహాయ సహకారాలతో కళాశాల అభివృద్ధికి పాటు పడ్డారు. విద్యార్థులకు సక్రమమైన బోధన అందించడంలోనూ క్రమశిక్షణలో తీర్చిదిద్దడంలోనూ రవి శంకర్ నాయక్ మంచి పేరు సంపాదించారు. ప్రిన్సిపాల్‌గా రవిశంకర్ నాయక్ బాధ్యతలు చేపట్టిన అనంతకాలంలోనే మంచి పేరు తెచ్చుకున్నారు. అందరితో ఐక్యతతో రవి శంకర్ నాయక్ ఒక్క సారిగా మృతి చెందినట్లు వార్త తెలియడంతో ఆట అధ్యాపకులు ఇటు విద్యార్థులు తీవ్రత దిగ్భ్రాంతికి లోనయ్యారు.

## పరిహారం కోసం పటిష్టంగా ఉద్యమిద్దాం : సిపిఎం నాయకులు



నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

ఏపీఐఐసీ భూసేకరణ విషయంలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించే విషయంలోనూ అందరం కలిసికట్టుగా ముందడుగు వేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు, వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు సూరకాసుల గోవిందు అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పాటిమీద గ్రామం లో ఏపీఐఐసి భూసేఖరణ లో భూములు, ఇల్లు లు కోల్పోయిన రైతులు తో ముఖాముఖి నిర్వహించారు. సిపిఎం అప్పలరాజు రాజు, సూరకాసుల గోవిందు లు కలిసి పూర్తిస్థాయిలో మాట్లాడారు పరిహారం విషయమై జిల్లా స్థాయి అధికారులు దృష్టికి తీసుకు వెళ్దామని చెప్పారు. కృష్ణ, మున్నా, నానాజీ, గురునాద్, అప్పలకొండ, నానాజీ, చందనాడ ఎంపీటీసీ గంటా తిరుపతి రావు, చందనాడ సర్పంచ్ తల్లా భార్గవ్, చందనాడ ఉపసర్పంచ్, తమ్మయ్యపేట గోవింద్, ఉప్పులూరి రమేష్, ముసిలినాయుడు, రావి బాబురావు, సత్తిబాబు, బుల్లియ్య, ఈశ్వరరావు,తాతారావు,అచ్చిబాబు, అప్పరావు, రాము, వరహాలు, నూకరాజు,వెంకటేష్ లు, నాగేష్, గోవింద్, యతీమణి బాబ్జి,చంటి,కిరణ్ నరేంద్ర,అంజి, రోకల్ల పెద్ద శ్రీను, బాదాంపల్లి శ్రీను, పెంటకోట చిన్నమ్మలు, రమణ, నూకరాజు, అప్పారావు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సత్తెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

ఉపమాక లో సత్తెమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు .ముందుగా అమ్మవారి ఘటాలను గ్రామంలో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు . కొప్పిశెట్టి కొండబాబు ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## అబద్ధాలుకు కేరాఫ్ అడ్రస్ జగన్ రెడ్డి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్




అనకాపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

అబద్ధాలు జన్మ నక్షత్రంగా పుట్టిన జగన్ రెడ్డి తప్పుడు ప్రచారాలే లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ శాసన మండల సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. అచ్యుతాపురంలో సెజ్ ప్రమాద ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు అన్ని విధాల అండగా నిలబడితే నిస్సిగ్గుగా జగన్ రెడ్డి దుష్ప్రచారాలను చేస్తున్నాడని ధ్వజమెత్తారు. 31 కోట్లు బాధితులకు అందిస్తున్న పరిహారంపై కూడా దిగజారి ప్రకటన చేస్తున్న జగన్ రెడ్డిని ప్రజల క్షమించరని అన్నారు. ప్రమాదంలో నష్టపోయిన ప్రతి ఒక్కరికి పరిహారం అందించి అన్ని విధాల ఆదుకునేందుకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే ధర్నా చేస్తానని అనకాపల్లిలో జగన్ రెడ్డి ప్రకటించడం దేనికి సంకేతం అని, నష్టపోయిన ప్రజలకు లబ్ధి చేకూర్చడం జగన్ కి ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. సంఘటన జరిగిన నిమిషాల వ్యవధిలోనే ప్రభుత్వ యంత్రాంగం అంబులెన్స్ లో వచ్చి వైద్యం అందిస్తే ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయం అందలేదని జగన్ ఏ విధంగా మాట్లాడుతారు? మీ అబద్ధాలు నమ్మబోమని ముఖం మీద కొట్టినట్లుగా చెప్పిన జనం 11 సీట్లకే పరిమితం చేసిన జగన్ వైఖరిలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. ప్రజల్లో అపోహలు సృష్టించి రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నాడని అన్నారు. విశాఖ ఎల్జి పాలిమర్స్ లో ప్రమాదం జరిగినప్పుడు బాధితులు అందరికీ పరిహారం ఇచ్చి వైసిపి ప్రభుత్వం ఆదుకొందని జగన్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎల్జీ పాలిమర్స్ ప్రమాద సమయంలో జగన్ ప్రకటించిన పరిహారం పూర్తిస్థాయిలో ఇప్పటికీ అందలేదని చెప్పారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ కార్యదర్శి కొట్నీ రామకృష్ణ దొర, కాంద్రేగుల సత్యనారాయణ, మళ్ల శివన్నారాయణ, దూలం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలంగా పనిచేస్తున్న కూనవరం రేంజ్ ఆఫీసర్‌ను బదిలీ చేయండి

### డీఎఫ్ఓ కు ఎన్ డి ఏ నాయకుల వినతి

చింతూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త



దీర్ఘకాలంగా కూనవరం రేంజ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఆ అధికారిని వెంటనే బదిలీ చేయాలని ఎన్డీఏ నాయకులు చింతూరు డిఎఫ్ ఒ కు వినతి పత్రం అందించారు. ఆ వినతి పత్రంలో రేంజ్ ఆఫీసర్ గిరిజన ప్రజల్ని ఇబ్బంది కలిగిస్తునందున ఇక్కడ నుండి బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి పాయం వెంకయ్య, మండల బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు ఇల్లా. చిన్నారెడ్డి ,యస్.డి అసిఫ్ , జనసేన నాయకులు మడివి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు ఎ న్యూమరేషన్ చేసి పరిహారం చెల్లించాలి

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం.




చింతూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో నష్టపోతున్న నిర్వాసిత ప్రజానికానికి ఖచ్చితమైన ఎ న్యూమరేషన్ చేసి పరిహారాన్ని తక్షణమే చెల్లించాలని నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ పునరావాసం కల్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎర్రంపేటలో సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వరదల కాలంలో ముంపుకు గురైన ప్రజల నివాసాలు పంట పొలాలు పరిగణలోకి తీసుకోవాలని ప్రాజెక్ట్ నిర్మాణం సాంకేతిక కారణాల రీత్యా ముంపు అధికంగా లేకుండా చూడాలని కాపర్ డ్యాం నిర్మాణంతో ము%శీ%ప్పు మండలాల్లో ప్రతి ఏటా బ్యాక్ వాటర్ ప్రభావంతో చిన్నపాటి వరదలకే నాలుగు మండలాల్లో ముంపు అధికంగా ఉంటుందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 45.72 మీటర్లు ఎత్తు కడితే రాష్ట్రంలో ముంపు ప్రాంతం విపరీతంగా పెరిగిపోవడంతో పాటు పోరుగు రాష్ట్రాలతో సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. 41.15 మీటర్లు దిగువ స్థాయికి కడితే పోరుగు రాష్ట్రాలతో ఈ సమస్య ఉండదని రాష్ట్రంలో ముంపు ప్రాంతం కూడా గణనీయంగా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి పోలవరం కుడి ఎడమ కాలువల సామర్థ్యాన్ని మరింత పెంచి వెడల్పు చేసి గోదావరిలో వరదలు ఉన్నప్పుడు అధిక నీటిని తీసుకోవడం వంటి ప్రయత్నాలు ఆలోచించాలని నిపుణులు చెబుతున్నా కానీ ప్రభుత్వాలు పెడచవిన పెడుతున్నాయన్నారు. 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టును నిర్మిస్తే భూగర్భంలో పెద్ద మార్పులు జరిగి దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు నిర్వాసితులకు ముంపూ ఏర్పడుతుందన్నారు. వరదల కాలంలో నిర్వాసితులకు ప్రతిసారి మారుతున్న ప్రభుత్వాలు 2000.. . 3000 ఇచ్చి సరిపెడుతున్నారని శాశ్వత పరిష్కారం మాత్రం చూపించడంలో విఫలం అవుతున్నారని అన్నారు. పోలవరం నిర్వాసితులకై ఏజెన్సీ నాలుగు మండలాలతో పాటు ఏడు మండలాలలో కూడా సిపిఎం పార్టీ పోలవరం పోరు పాదయాత్రను జయప్రదంగా నిర్వహించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో సిపిఎం పార్టీ బలోపేతం చేసి దీర్ఘకాలిక సమస్యలు స్థానిక సమస్యలతో పాటు అన్ని రకాల ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ప్రజా నాట్యమండలి కళాకారుల రంగం కూడా సంసిద్ధం కావాలని దాని కోసం ప్రతి ఒక్కరు కార్యకర్తల ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. తొలుత పార్టీ జెండాను సీనియర్ సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. అమరులైన పలు సిపిఎం నాయకులు గుర్తు చేసుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు లోత రామారావు, జిల్లా సభ్యులు పూణెం సత్యనారాయణ, మర్లపాటి నాగేశ్వరరావు. గిరిజన సంఘం సిపిఎం నాయకులు మట్ల వాణిశ్రీ, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్. కొమరం పెంటయ్యా, మండల కార్యదర్శి. జిల్లా నాయకులు పల్లపు వెంకట్. ఎంపీపీ కారం లక్ష్మి. పులి సంతోష్, నాయకులు సీసం సురేష్, ఐ వి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి..!

### కొమ్మిక ఆశ్రమ పాఠశాల సోషల్ - ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్

### ఐటిడిఏ పిఓ వి అభిషేక్ ఆదేశం



కొయ్యూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి .అభిషేక్ స్పష్టం చేశారు. మండలంలో శనివారం పర్యటించి కొమ్మిక, రావణా పల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలను తనిఖీ చేశారు. కొమ్మిక ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం, తెలుగు పాఠ్యాంశాలను బోధించారు. సాంఘిక శాస్త్రంలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్. సింహాచలానికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఏ టి డబ్ల్యూఓ ను ఆదేశించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని సూచించారు. అనంతరం రావణా పల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. అక్కడే విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను సక్రమంగా అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అంతకుముందు కంటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. మలేరియా మరణాలు జరగకుండా తగిన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే బాలారంలో నిర్మాణంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాన్ని పిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి నవంబరు 14 వరకు బిజెపి సభ్యత్వ నమోదు



గాజువాక, ఆగస్టు, 24, ప్రభాతవార్త

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమ అవగాహన సదస్సు విశాఖ జిల్లా మురళీనగర్ లో శనివారం జరిగింది. ముఖ్య అతిధిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, అనకాపల్లి ఎంపి సియం రమేష్,నార్త్ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి నవంబరు 14 వరకు దేశ వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందని అన్నారు. ప్రపంచంలో అత్యధిక సభ్యులున్న ఏకైక రాజకీయ పార్టీ బిజెపి అని అన్నారు. దేశం కోసం ధర్మం కోసం నిజాయితీగా పనిచేసే పార్టీ బిజెపి అని గుర్తు చేసారు. విశాఖ జిల్లాలో కనీసం ఐదు లక్షల సాధారణ సభ్యత్వ నమోదు, లక్ష మంది క్రియాశీలక సభ్యత్వ నమోదు చేయాలని అన్నారు. అందుకు గాను పోను నంబరు 8800002024 కి మిస్సిడ్ కాల్ ఇవ్వాలని అన్నారు. నమో యాప్, క్యూఆర్ కోడ్,మరియు బిజెపి.ఒఆర్జి వెబ్ సైట్ ద్వారా కూడా సభ్యత్వ నమోదు చేయవచ్చునని అన్నారు. ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియపరుస్తూ తయారు చేసిన కరపత్రాలు పంపిణీ చేయాలని అన్నారు. అనంతరం సోము వీర్రాజుని గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో గాజువాక నాయకులు బాటా.శ్రీను,కృష్ణంరాజు, సోంబాబు,గూటూరు.శంకరరావు,నాగేశ్వరావు,అప్పలరాజు,రంగనాయకులు,గురప్ప,అశోక్,సురేష్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, రాష్ట్ర కార్యదర్శి కాశీరాజు,కోసాదికారి నాగేంద్ర,కార్యదర్శి సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతుడికి త్రీవీల్ స్కూటీ...!

### అందించిన ఐటిడిఏ పిఓ అభిషేక్



కొయ్యూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త


తనకు త్రీ వీల్ స్కూటీ మంజూరు చేయాలంటూ మండలం లోని శరభన్నపాలెం గ్రామానికి చెందిన వనగల వెంకటేశ్వర్లు అనే విభిన్న ప్రతిభావంతుడు మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో దరఖాస్తులను సమర్పించిన నేపథ్యంలో ఈ మేరకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సానుకూలంగా స్పందించి వెంకటేశ్వర్లు కు రు.1లక్ష 13 వేల విలువైన టీవీఎస్ స్కూటీని శనివారం కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. లబ్ధిదారుడు వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేస్తూ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రెల్లి కుల రిజర్వేషన్ పెంచాలంటూ ఆందోళన

గొలుగొండ ఆగస్టు, 24, ప్రభాతవార్త

ఎస్సీ కేటగిరీలో ఉన్న రెల్లి కులస్తుల రిజర్వేషన్లను పెంచాలంటూ కృష్ణాదేవిపేట లో రెల్లికులస్తు లు ఆందోళన చేపట్టారు. ప్రస్తుతం తమ కులానికి ఉన్న ఐదు శాతాన్ని 10 శాతంగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీ చేపట్టి రెల్లి కుల ఎస్సీలకు మరో ఐదు శాతం రిజర్వేషన్ పెంచేలా చర్యలు తీసుకోవాలని సంఘాల సభ్యులు నినాదాలు చేశారు.

## ఐటీడీఏ పివో 'సారు'... అయ్యారు కాసేపు 'టీచరు'..!



కొయ్యూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

నిత్యం ఏదోఒక అధికారిక కార్యక్రమం తో బిజీబిజీగా గడిపే ఐటీడీఏ పివో అభిషేక్ శనివారం కొద్దిసేపు టీచర్ గా మారి విద్యార్థిని విద్యార్థులకు పాఠాలు బోధించారు. శనివారం మండలానికి విచ్చేసిన ఆయన మండలంలోని కొమ్మిక, రావణాపల్లి ఆశ్రమ పాఠశాలలను సందర్శించి, విద్యార్థులకు అందుతున్న విద్య తీరును ఆరా తీశారు. అంతటితో ఆగకుండా ఆయనే స్వయంగా తరగతి గదులకు వెళ్లి, తరగతి బోర్డుపై రాస్తూ విద్యార్థులకు పలు పాఠ్యాంశాలను బోధించి స్థానికులను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఏటిడబ్ల్యూఓ క్రాంతికుమార్, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొవ్వొత్తులతో నిరసన తెలిపిన వాసవి మహిళలు



అనకాపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

కలకత్తాలో జరిగిన దారుణ సంఘటనకు నిరసనగా అనకాపల్లిలో వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి గుడి జంక్షన్ లో శనివారం సాయంత్రం మహిళలు కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ జంగాల ఫణి మాట్లాడుతూ కలకత్తాలో ఒక ట్రైన్ డాక్టర్ పై జరిగిన అత్యాచారం, హత్య కేసులో దోషులను కఠినంగా శిక్షించాలని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా సరైన చట్టాలు తీసుకురావాలని అన్నారు. మహిళలకు అన్యాయం చూడాలని భయపడే విధంగా చట్టాలను తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ జి.సువర్ణ, ట్రెజరర్ డి. సునీత, వాసవి క్లబ్ వనిత సభ్యులు మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి : కలెక్టర్‌కు రైతులు వినతి ..

నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త



ఏపీఐఐసి భూములను పరిశీలించేందుకు మండలం లోని ఉన్న తీరప్రాంతాల్లో శనివారం సాయంత్రం పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. డియల్ పురం మాజీ ఎంపిటిసి గింజల వెంకటరమణ గ్రామంలో రెవిన్యూ పరిధిలో ఉన్న 85 సర్వే నెంబరు భూమిలో సుమారు వందమంది పేద రైతులు సాగు చేసుకుంటూ జీవనం గడుపుతున్నారని సుమారు 20 సంవత్సరాల కాలం నుండి భూమిలో మొక్కలు వేసుకొని జీవిస్తున్నారని కలెక్టర్కు వివరించారు. ఈ సర్వే నంబర్లో ఉండేటువంటి పేద ప్రజలు ఎవరైతే ఉన్నారో వారికి న్యాయం చేయాలని కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఇది ఇలా ఉండగా సర్వే నెంబరు 208 నెంబర్ లో సుమారు 15 మందికి గతంలో సీలింగు ల్యాండ్ ఇవ్వడం జరిగిందని, ఇప్పటివరకు పట్టాలు ఉన్నప్పటికీ నష్టపరిహారం ఇవ్వలేదని ఆమె దృష్టికి తీసుకెళ్లగా స్పందించి కలెక్టర్ పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నక్కపల్లి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

మండల కేంద్రమైన గురుస్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల ఆవరణలో చిన్నారులచే పలు నృత్య ప్రదర్శనలు చేసి కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు . చిన్నారులు వివిధ వేషాలతో విశేషంగా కట్టుకున్నారు. ప్రిన్సిపాల్ సుభాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం:

## ఎఐటియుసి- సిఐటియు:

పాడేరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కారం చేయకపోతే సమ్మెకు వెళ్తామని పాడేరు జి జి హెచ్ ఆసుపత్రి వివిధ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, వచ్చేనెల 9వ తేదీ నుండి అన్ని విభాగలలో ఉన్నటువంటి ఉద్యోగులతో కలిసి సమ్మె చేపడతామని సమ్మె నోటీసును ఆసుపత్రి సూపరిండెంట్ విశ్వ మిత్ర కి అందజేసారు. ఈ సందర్భంగా CITU, ఏఐటీయూసీ నాయకులు %ా%. సుందర రావు, జల్లి రాజబాబు, అమర్ మాట్లాడుతూ గత ఆరు నెలల నుంచి రావలసిన జీతం బకాయి వేతన వెంటనే చెల్లించాలని, అనేక మార్లు వివిధ స్థాయిలో ఉన్నటువంటి ఉన్నత అధికారులకు తెలియజేసినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యోగుల సమస్యల పట్ల ఈరోజు అధికారులతో చర్చించగా సమస్య పరిష్కరిస్థాం అని దాటావేత దొరనితో ఉన్నారన్నారు. జీతాలు పడకపోవటం తో ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఒక సిస్టర్ ఆత్మహత్యయత్నం చేసుకోవటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అనంత్,ఎలీషా, సరోజిని, అన్నపూర్ణ, స్వామి, రాంబాబు,భవాని, రాజు,చంటి,శ్రీను,రాజు,సూరిబాబు,అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలో వీధి కుక్కల ఏరువేత..

### ఏ ఎల్ పురంలో వీధి కుక్కలు పట్టివేత



గొలుగొండ ఆగస్టు, 24, ప్రభాతవార్త

గ్రామాల్లో చెంచరిస్తున్న వీధి కుక్కల ఏరువేత కార్యక్రమం మండలంలో ఒక్కొక్క పంచాయతీగా కొనసాగుతుంది. ప్రతి పంచాయతీ నుండి వీధి కుక్కలను పట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలోనే ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో శనివారం సర్పంచ్ లోచుల సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు కుక్కలు పట్టే వారి చేత వీధి కుక్కలను పట్టిస్తున్నారు. వీటికి ప్రత్యేక మత్తుమందు ఇచ్చి అనంతరం వ్యాన్లో కి ఎక్కిస్తున్నారు. పట్టిన కుక్కలన్నీ దూర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ కుక్కల తో గ్రామాల్లో పిల్లలు పెద్దలు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ముఖ్యంగా చిన్నపిల్లల వెంట వీధి కుక్కలు పరుగులు తీసేవి. కొన్ని సందర్భాల్లో గాయపరిచి సందర్భాలు ఎన్నో ఉన్నాయి. . వీటన్నిటి దృశ్యా పంచాయితీల్లో గ్రామాలు వెంట తిరుగుతున్న వీధి కుక్కలను ఏరివేసే కార్యక్రమం ఆయా పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

## డౌనూరు,గదబపాలెం అభివృద్ధికి నిధులివ్వండి



### జడ్పీ చైర్ పర్సన్ కు వైసిపి నేతల వినతి

కొయ్యూరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త

మండలంలోని మారుమూలగల డౌనూరు, గదబపాలెం పంచాయతీల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి నిధులిచ్చి సహకరించాలని డౌనూరు ఎంపీటీసీ బిడిజన అప్పారావు, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు లు జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కు విజ్ఞప్తి చేశారు. శనివారం వారు జిల్లా పరిషత్ కార్యాలయం లో జడ్పీ చైర్ పర్సన్ సుభద్రను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ డౌనూరు, గదబపాలెం పంచాయతీల్లో ఎదురుకొంటున్న ధీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను, వాటి వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. డౌనూరు పంచాయతీ మల్లవరం గ్రామం సమీపంలోనే ఎత్తేన కొండలు ఉన్నందున ప్రతి ఏడాది వర్షకాలం లో కొండ నీరు ప్రవాహంతో పక్కనే ఉన్న మల్లవరం గ్రామంలోకి వస్తుందటంతో గ్రామం అంతా జలమయమై ఇళ్లల్లోకి చేరి నివాసముండెందుకు తీవ్ర అవస్థలుపడుతున్నట్టు తెలిపారు. ఆయా కొండ దిగువన కనీసం 250 మీటర్లు గోడ నిర్మించాలని, శివారు గ్రామాలకు సి సి రోడ్లు, తాగునీరు కల్పించాలని కోరారు. అలాగే గదబపాలెం లో మంచినీటికి ఎప్పటినుండో బోర్ ఏర్పాటు చేయాలని,గ్రామం లో 250మీటర్లు సి సి రోడ్డు, దేవాలయం మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు నీలాపు సూరిబాబు చైర్ పర్సన్ కు విజ్ఞప్తి చేశారు. కాగా తాము తెలియజేసిన సమస్యల పరిష్కారానికిగాను జెడ్పి చైర్ పర్సన్ సానుకూలంగా స్పందించినట్టు వైసిపి నేతలు వివరించారు.

## పాఠశాలలోని వెనుకబడిన విద్యార్థుల పట్ల

## ప్రత్యేక శ్రద్ధ చూపించాలి: ఆర్జెడి విజయకుమార్...

ఎలమంచిలి, ఆగస్టు, 24, ప్రభాతవార్త



ఎలమంచిలి పట్టణంలో సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణలో పాఠశాల విద్యాసంచాలకులు బి విజయ్ కుమార్ మండలంలో గల ప్రధానోపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ముఖ్యంగా పాఠశాలలోనే వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులకు కోపంతో ఉండరాదని ఓర్పుతో ఉండాలని విద్యార్థుల పట్ల అభిమానంగా ఉండాలని ఒకటో తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మంచి మంచి కథలు చెప్పాలని ప్రతి ఉపాధ్యాయులు నిరంతరం పుస్తకాలను అభ్యసించాలని సూచించారు మధ్యాహ్న భోజన పథకం ప్రతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయం కేటాయించి ఉండాలని సూచించారు. విద్యార్థులు లో నైపుణ్యతను వెలికి తీసే విధంగా వారికి విద్య బోధన జరగాలని సూచించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు అందరితో కలిసి ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఇఓ అప్పారావు, ఎంఈఓ మీనాక్షి మండలంలో గల ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సవాలకు పందిరి రాట శంకుస్థాన



భీమునిపట్నం ఆగస్టు, 24, ప్రభాతవార్త

స్థానిక భీమిలి మండల పరిధి తాళ్లవలస పంచాయితీ ఎస్సీ కాలనిలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలు జరుపుకునేందుకు శనివారం పందిరి రాట స్థానిక మహిళలు తో వేశారు. ఈ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను వచ్చే నెలలో 7 నుండి15వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తామని గణేస్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు తొంపల శ్రీనివాస రావు,సిద్ధార్థ,ప్రసాద్,తెలిపారు. ఈ కార్య క్రమం లో గ్రామంలో ఉన్న మహిళలు,వినాయక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో గ్రామకంఠం స్థలంలో అక్రమ నిర్మాణం

### పంచాయతి అధికారులు .నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణ పనులు. పంచాయతీ కాలవను మూసిన వైనం .

కసింకోట ఆగస్టు, 24, ప్రభాతవార్త



మండలంలోని తాళ్లపాలెంలో స్థానిక రామాలయం వద్ద గల గ్రామ కంటానికి చెందిన స్థలంలో అక్రమంగా వ్యాపార సముదాయ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు తాళ్లపాలెం పంచాయతీ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయగా ఈనెల 8 వా తేదీన పంచాయతీ అధికారులు సదరు ఆక్రమదారులకు నోటీసు ఇచ్చారు. ఆక్రమణదారులు కబ్జా స్థలానికి సంబంధించిన పత్రాలు ఏమైనా ఉంటే తీసుకొచ్చి పంచాయతీ ఆ అనుమతులతో నిర్మాణాల చేపట్టాలని నోటీసులో పేర్కొన్నారు. సదరు ఆక్రమాదారులు పంచాయితీ అధికారుల నోటీసులను బేఖాతరు చేసి నిర్మాణ పనులు చేపట్టారు. పైగా ఆక్రమాదారులను స్థల విషయమై వివరణ అడగా గ్రామ పెద్దలు నిర్మాణం చేపట్టుకోమన్నారని సెలవిచ్చారు. పైగా ఈ స్థలంలో వర్షపు నీరు, డ్రైనేజీ మురుగునీరు పోయేటందుకు కాలువ కూడా ఉంది. కానీ ఈ కాలవని కూడా మూసివేసి నిర్మాణం చేపట్టడం గమనార్హం. ఈ విషయమై తాళ్లపాలెం పంచాయతీ కార్యదర్శి ఎన్. సత్యరావును వివరణ అడగగా గ్రామ కంట స్థలంలో అక్రమ నిర్మాణం తమ దృష్టికి రావడంతో నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఆ స్థలంపై ఆక్రమణదారులకు ఎటువంటి పత్రాలు ఉన్న సమర్పించి పంచాయతీ అనుమతులతో నిర్మాణం చేపట్టాలని సూచించామని తెలిపారు. లేనియెడల రెవెన్యూ అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు.

## అసాంఘిక కార్యక్రమాలు నిరోధించడం, రోడ్డు ప్రమాదాల

## నివారణ పై ప్రత్యేక దృష్టి

### కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు .





కసింకోట ఆగస్టు, 24, ప్రభాతవార్త

మండలంలో అసాంఘిక కార్యక్రమాలు నిరోధించడం, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానాని కసింకోట సిఐ అల్లుడు సోమనాయుడు తెలిపారు. మండలంలో కొన్ని సమస్యత్మక గ్రామాలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల విషయంలో కూడా నివారణకు ప్రత్యేక చర్యలు చేపడతామని అన్నారు. గ్రామాలలో పేకాట, కోడి పందాలు, నాటు సార తయారీ, అక్రమ ఇసుక రవాణా , గంజాయి రవాణావంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీ ఐ స్వామినాయుడు హెచ్చరించారు. మండలంలోని ప్రజలంతా పోలీసులకు సహకరించాలని, గొడవలకు కొట్లాటలకు తావివద్దని స్వామినాయుడు సూచించారు.

## ఆటోను ఢీకొన్న కారు : ఐదుగురికి తీవ్ర గాయాలు..

పాడేరు, ఆగస్టు, 24, ప్రభాతవార్త



పాడేరు ఘాట్ ఏసుప్రభు మలుపు వద్ద పాడేరు నుంచి మైదానం ప్రాంతానికి వెళుతున్న ఆటోను మైదాన ప్రాంతం నుంచి పాడేరు వైపుగా వస్తున్న కారు ఢీ కొంది. దీంతో ఆటోలో ఉన్న పాడేరు పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ బాబు, కె.రంభ, కె.మైనా, కె.నందిని, కె.పద్మలకు గాయాలు తగిలాయి. వీరిని ఆస్పత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. ఆటోను కారు ఢీ కొనడం తో ఆటో ధ్వంసం అయింది .ఆటోను ఢీ కొన్న కారు అక్కడ నుంచి పట్టించుకోకుండా వెళ్లి పోవడం తో భాదితులు నిరసన వ్యక్తం చేశారు.

## అగ్ని ప్రమాద ఘటనాస్థలి పరిశీలన





ఎలమంచిలి, ఆగస్టు, 24, ప్రభాతవార్త

అచ్యుతాపురం ఎస్. ఈ జడ్ లో భారీ ప్రమాదం జరిగిన అసెన్షియ పరిశ్రమలోని సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న స్టీల్ ఏవి ఇండస్ట్రీ కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ. స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్స్ డాన్స్ పోటీలు

విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

విశాఖ జిల్లా లోని పాఠశాలల విద్యార్థుల్లో సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడానికి ఇంటర్ స్కూల్ డాన్స్ దేశభక్తి, జనపద, శాస్త్రీయ, నృత్యపోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ డైరెక్టర్ ఉజ్జన్సివ్ తెలిపారు. పోటీల్లో తొమ్మిది నుంచి 12ఏళ్ళు గల వారిని జూనియర్స్ గాను పరిగణిస్తామన్నారు. ప్రాథమిక స్థాయి పోటీలో పాల్గొనే విద్యార్థులు జానపద, శాస్త్రీయ దేశభక్తి విభాగ నృత్యంశాన్ని మూడు నిమిషాలు పాటు చిత్రీకరించి వాట్సాప్ నంబర్ 7207150372నెంబర్కు సెప్టెంబర్ 10వ తేదీ లోపు పంపించాల్సి ఉం టుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రదర్శకులు సెప్టెంబర్ 10తేదీ లోపు పంపించాల్సి ఉంటుందన్నారు. ఇందులో ఉత్తమ ప్రదర్శకులు సెప్టెంబర్ 29వ తేదీ విశాఖలో జరిగే ఫైనల్స్ పోటీలో పాల్గొనాల్సి ఉంటుంద న్నారు. విజేతలకు మూడు విభాగాల్లో 8మంది విజేతలకు మూడు విభాగాల్లో నూ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయబడుతుంది అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ముందుగా 852299 0123ఫోన్లో సం ప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలి పాల్గొన్న ప్రతిభావంతులైన బాల కళాకారులను ఎంపిక చేసి వారికి ప్రత్యేకశిక్షణ ఇచ్చి దేశవిదేశాల్లో జరిగే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలకు తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

## శ్రీవారి దర్శనం సామాన్యులకు అందుబాటులోకి

విశాఖపట్నం ఆగస్టు 24, ప్రభాతవార్త

గత ప్రభుత్వంలో తిరుపతిలో శ్రీవారి దర్శనం సామాన్యులకు కష్టమైందని ఇప్పటి రోజుల్లో స్వామివారి దర్శినం భక్తులకు సులభతరమైందని జిల్లా తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి అన్నారు. తిరుపతి ప్రక్షాళన హర్షం వ్యక్తం చేసిన ఆయన గత వైసిపి ప్రభుత్వంలో తిరుపతి వెంకటేశ్వరస్వామి దర్శనం ప్రజలకు గగనమైపోయిందని జగన్ హయాంలో దర్శనాలు సేవలు ఆన్లైన్‌లో విడుదల చేసిన క్షణంలో మొత్తం అయిపోయినట్టు చూపించేదని ఆయన ఆరోపించారు. నేడు చంద్రబాబు పాలన మూడు నెలలు కాకముందే తిరుపతి ప్రక్షాళన మొదలైందని ప్రత్యేక దర్శనం రూ.300 నుండి రూ.200 తగ్గించారని చెప్పారు. నవంబర్ నెల దర్శనాలు కోసం శనివారం ఉదయం ఆన్లైన్ దర్శనాలు విడుదల చేస్తే సాయంత్రం వరకు ఖాళీలు ఉన్నాయని పారదర్శకంగా జరిగినట్లు తెలిపారు. ఈ విధమైన పరిస్థితి ఏర్పడాలని కోట్లాదిమంది భక్తులు ఐదు సంత్సరాలుగా కోరుకున్నారు. చంద్రబాబు చేసిన మంచి పని వలన కోట్లాదిమంది సంతోషంగా ఉన్నారన్నారు.

## విద్యార్ధుల దృష్టి డ్రగ్స్‌వైపు మరలకుండా యాజమాన్యాలు పర్యవేక్షించాలి

జగదాంబ, ఆగస్టు 24, ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, సూచనలు మేరకు అన్ని యాజమాన్యాలు పాఠశాలల విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులను మాదక ద్రవ్యాలవైపు దృష్టి మరలకుండా చూడాల్సిన భాధ్యతను తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొండుసీతారాం అన్నారు. ఐసిడిఎస్ అర్బన్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రోజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వరి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎం.విజయ, డిసిపియు ప్రతిని ధులు కె.శారద, కె.శకుంతల, ఆనంద్, ఎస్ఎఫ్ఎస్ ఇరుపాఠశాలల ప్రిన్సిపాల్స్ కె.మనోజ్, కె.విజయకుమార్, సిఆర్పీలు, వార్డులసచివాలం కార్యదర్శులు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

## ఆదిత్యకు ఏయూ డాక్టరేట్ ప్రదానం



విశాఖపట్నం, ఆగస్టు 24, ప్రభాతవార్త

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని సంస్కృత విభాగంలో పరిశోధకులుగా ఉన్నటువంటి ఆదిత్యకుమార్ సింగిరెడ్డి క్రియా యోగానికి అనుసారం గా ఉన్నటువంటి పతంజలి యోగ శాస్త్రం యమ, నియ మాలు భగవద్గీత వెలుగులో పరమహంస యోగానంద విచారణ అనే అంశం మీద డా.పోలా ఉమమహేశ్వరరావు మార్గ నిర్దేశకత్వంలో పిహెచ్‌డి పట్టభద్రులయనారు ప్రస్తుతం వీరు భారతీయ పురాతత్వశాఖలో శాసనాధకారిగా మైసూర్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. తన తల్లి లాంటి ఏయూ నుంచి ఈపిహెచ్‌డి పట్టా అందుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని తనకు అన్ని విధాల సమాయ సహకారాలు అందించిన తన గురువు డా.పోలా ఉమామహేశ్వరరావుకి, విభాగంలోని అధ్యాపకులకి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ నరసింహారావుకి ధన్యవాదాలు తెలిపారు. విభాగంలోని ఆదిత్యకి అభినందనలు తెలిపారు.

## జిల్లా స్థాయి 5కే రెడ్ రన్ మారథాన్

మధురవాడ, ఆగస్టు 24, ప్రభాతవార్త

జిల్లా లెప్రసి ఎయిడ్స్ టిబి నివారణ అధికారివారి కార్యాలయం విశాఖ జిల్లా స్థాయి 5కే రెడ్ రన్ మార ధాన్ కార్యక్రమం హెచ్ఐవి, ఏయిడ్స్ పట్ల యువతలో అవగాహన ఏపీ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా వారు హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు యువత క్రమశిక్షణతో జీవించడములో భాగంగా యూత్ ఫెస్ట్ 5కే రెడ్ రన్ మారథాన్ 2024 -25కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్, ఐఏఎస్ కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ అనుమతితో 24న బీచ్‌రోడ్డు కాళీమాత టెంపుల్ వద్ద ప్రారంభించడం జరిగింది. 150మంది విద్యార్థినీలు, టిజిలు విద్యార్థులతో జిల్లా క్రీడాశాఖ నెహ్రు యువకేంద్ర శాఖ ఉన్నత విద్యాశాఖ కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్లు కళాశాల జాతీయ సేవ పథకం విభాగాల అధికారుల సహకారంతో ఈ పోటీలో నిర్వహించడం జరిగింది. ప్రదహ ద్వితీయ బహుమతి గెలుపొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని తెలియజేశారు. సిపిఎం ఉమామహేశ్వరరావు, డిఐఎస్‌భద్రీ, స్పోర్ట్స్ అధికారులు పాల్గొన్నారు.

## గుట్టు చప్పుడుగా ఇసుక అక్రమ రవాణా

నక్కపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలాన్ని ఆనుకొని ఉన్నతూరుప తీరం వెంబడి ఉన్న గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా సముద్రపు ఇసుక దోపిడీకు గురువుతోంది. ఇసుక తిన్నెల్లో అక్రమంగా తవ్వకాలు జరిపి పెద్ద పెద్ద ట్రిప్పర్లలో దారి మళ్లిస్తున్నారు. ఇలా అక్రమంగా రెండు ట్రిప్పర్లలో సుమారు 100టన్నుల ఇసుకను తరలించకుపోతున్నట్లు సీఐ కే కుమార్ స్వామికి అందిన సమాచారం మేరకు ఎస్ఐ సన్నీబాబు శనివారం రాత్రి వేంపాడుకు సమీపంలో పట్టుకున్నారు. ఏపీ 39బిఎఫ్ 1247, ఏపీ 39 యు జే14 99 నెంబర్లు కలిగిన రెండు ట్రిప్పర్‌లారీలను పట్టుకున్నామని ఎస్ఐ సన్నీబాబు స్థానిక విలేకరులకు శనివారం సాయంత్రం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ టిప్పర్ లారీలు పై కేసు నమోదు చేసామని అందుకు సంబంధించి జరిమానాన విధించినట్లు తెలిపారు. మైనింగ్ అధికారులకు తదుపరి చర్యలు నిమిత్తం సిఫారు స్ చేసినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు. సిఆర్జ్ నిబంధనలు ఉల్లంఘించిన ఆక్రమంగా జరుగుతున్న ఇసుక మాఫియా వెనుక కొంతమంది స్థానిక నాయకులు కార్యకర్తలతో పాటు అచ్యుతాపురం మండలానికి చెందిన వారి పాత్ర ఉన ్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి వివరాల్లోకి వెళ్తే గత కొద్ది రోజులుగా మండలంలో గునిపూడి డియల్ పురం అమలాపురం రాజయ్యపేట తదితర గ్రామాల్లో సముద్ర తీరం వెంబడి ఇసుకను కొంత మంది మాఫియా రాత్రి సమయాల్లో జెసిబి లు, షాక్లెయిన్లతో తవ్వకాలు జరిపి గ్రామ శివారు ప్రాంతపు సమీపంలో ప్రాంతాల్లో నిల్వచేస్తున్నారు. ఇలా నిల్వ చేసిన ఇసుకను పెద్దపెద్ద ట్రిప్పర్లలో అచ్యుతాపురం రాంబిల్లి మండలాల్లో నిర్మిస్తున్న పలు కంపెనీలకు విక్రయిస్తున్నట్లు తెలిపింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటించిన విషయం తెలిసినదే తీర ప్రాంతాల్లో ఉన్న ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిపి కంపెనీలకు అమ్మి సొమ్ము చేసకుంటున ్నట్లు పెద్ద ఎత్తున చర్చి జరుగుతుంది ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నక్కపల్లి డిపోలో ఉన్న ఇసుకను టను ్న రూ.1225లకు విక్రయిస్తోంది 40 నుంచి 50తన్నులు పట్టే పెద్ద ట్రిప్పర్ ఇసుక కొనుగోలు చేస్తే సుమారు రూ.30వేలా రూపాయలు చెల్లించాల్సి వస్తోంది దీనికి రవాణా బార్జీలు అవసరం దీంతో సముద్ర తీరం వెంబడి ఉచితంగా లభించే ఇసుక పై కొంతమంది నేతల దొడ్డిదారి ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒక పది సంవత్సరాలు క్రితం మండలంలోని డిఎల్‌పురం ప్రాంతంలో ఇదే తరహాలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న విషయంపై అప్పట్లో స్పందించిన ఎస్పీ జిల్లా కలెక్టర్ కొంతమంది పై వేటు వేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ గుట్టు చప్పుడుగా కొనసాగుతున్న ఇసుక తరలింపు పై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టకపోవడం పెద్దఎత్తున అనుమానాలకు తావిస్తున్నాయి. రాత్రి సమయాల్లో ఈ ఇసుక తవ్వ సమీపంలో కొబ్బరి మామిడి జీడితోటల్లో నిల్వ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఇసుక మాఫియా వెనుక డిఎల్ పురం పరసర ప్రాంత కొంతమంది అండదండలతో కొనసాగుతున్నట్లు తెలిసింది ఇటువంటి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగుతున్న ఇసుక గ్రావెల్ మాఫియా పైజిల్లా స్థాయి మైనింగ్ అధికారులు రెవిన్యూ అధికారులు దృష్టి పెడతారా...లేక చూసి చూడనట్లు వదిలేస్తారా.. వేచి చూడాల్సిందే ...!

## మాజీ సీఎం జగన్ .. శవ రాజకీయాలు మానుకోవాలి

7వపేజీ తరువాయి..

స్టేఫ్టీ ఆడిట్‌పై ఫోకస్‌పెడతాం ఎంపీ శ్రీభరత్ కామెంట్స్ చేశారు. ఈనేపథ్యంలో ఆయన మాట్లాడుతూ అబద్ధాలు వంద సార్లు చెపితే ప్రజలు నమ్మరని జగన్ గుర్తుంచుకోవాలి, వైసీపీహయాంలో పొల్యూషన్ కం ట్రోల్ బోర్డున ప్రతిపక్ష పార్టీలకు చెందిన కంపెనీలపై దృష్టి పెట్టారు. విశాఖలో కంటే హైదరాబాద్ లో ఫ్యాక్ట రీలు ఉన్నాయి. కాని విశాఖలో ప్రమాదాలు జరగడానికి వైసీపీ ప్రభుత్వం విధానాలే కారణం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలలయింది ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం చేసి డేమేజే ఈ ప్రమాదాలకు కారణం అని అన్నారు. ఎల్‌జి ఫార్మా ప్రమాదంలో జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు అని బాదితుల కోసం పెడ తానన్న హాస్పిటల్ లేదు బాదితులకు హెల్త్ చెకప్‌లు లేవు. చంద్రబాబు నమ్మకంతో ప్రస్తుత బాదితులు వున్నా రు. వారి కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఉంటుంది. విశాఖ పరిశ్రమల్లో భద్రతపైమా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది అన్నారు. తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే రామకృష్ణబాబు మాట్లాడుతూ జగన్ 5ఏళ్ళు రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు అని ఎద్దేవా చేశారు. పెద్ద ప్రమాదం ఎల్‌జి పాలిమర్స్ కంపెనీకి కనీసం వెళ్ళ లేదు అని జగన్ లేనిపోని ప్రేలాపణలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఏదీ పడితే అది మాట్లాడితే ప్రజలు నమ్మరని జగన్ గుర్తేగాలి అందుకే ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు. జగన్ వ్యవహరశైలి ఇప్పటికైనా మార్చు కోవాలి అని అన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి మాట్లాడుతూ జగన్‌రెడ్డి హయాంలో ఎల్జిపాలిమర్స్ సంఘటన జరిగినప్పు డు ఆయన స్పందించిన తీరు ఎప్పటికీ మర్చిపోలేము అని ఎద్దేవా చేశారు. బాదితులకు సమకూర్చిన సమ కూర్చిన 100కోట్ల రూపాయల సంగతి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. నువ్వు సీఎంగా ఉన్నప్పుడు బాదితు లకు ఎటువంటి సహాయం చేయలేకపోయినా ఇప్పుడు చంద్రబాబుని విమర్శించటం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టేనని అన్నారు. శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు జివిఎమ్ సి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు కార్పొరేటర్ బొండా జగన్ పాల్గొన్నారు.



## సిల్క్ ఆఫ్ ఇండియా హండ్లూమ్ వస్త్ర ప్రదర్శన షురూ.!

విశాకపటం, ప్రభాతవర్త

దేశీ కళా ఆథెంటిక్ లూమ్ ఆధ్వర్యంలో వైజాగ్ బీచ్ రోడ్డులోని థి గేట్వే హెూటల్‌లో సిల్క్ ఇండియా హండ్లూమ్ వస్త్ర ప్రదర్శన ప్రారంభమైంది, ఈ నెల ఆగస్టు 24 నుండి 29 వరకు ఉదయం 10:30 నుండి రాత్రి 9:30 వరకు ప్రదర్శన ఉంటుంది అని నిర్వాహకులు సతీష్ కుమార్ తెలిపారు. కృష్ణాష్టమి, వినాయక చవితి వంటి పండగలు, వెడ్డింగ్ సీజన్ సందర్భంలో కొత్త కలెక్షన్స్, ఎక్కువ వెరైటీస్‌తో వైజాగ్ ప్రజల ముందుకు వచ్చాం, ఈ ప్రదర్శనలో చేనేత కారుల నైపుణ్యం, నేతన్నల శ్రమ ఎంతో ఉందని, వందశాతం ప్యూర్ సిల్క్, జాంధని, బనారస్, బాగల్పూరి సిల్క్, లెనిన్ కాటన్, పోచంపల్లి, మైసూర్ సిల్క్, ధర్మవరం, డ్రెస్ మెటీరియల్స్, డ్రెస్సెస్ వంటి మరిన్ని రకాలు అందుబాటులో ఉన్నాయి అని, సుమారు 20 రాష్ట్రాల నుంచి 50కి పైగా చేనేత కారులు పాల్గొన్నారు. నగరవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మా చేనేత కార్మికులను ప్రోత్సహించాలి అని నిర్వాహకులు తెలిపారు.

emtpy file:Layout 1 1/1/02 7:19 AM Page 1



## ఏడొంపుల గెడ్డపై చెక్ డ్యాం నిర్మాణానికి ప్రతిపాదనలు



**రామభద్రపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

స్థానిక మండల పరిధిలోని కోట శిర్లాం, పాడివానివలస గ్రామాలకు సాగునీరు అందిం చడానికి జంతిగెడ్డపై ఏడొంపుల గెడ్డపై సుమారు రెండు కోట్ల రూపాయలతో మూడు చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేసి మంత్రులతో మాట్లాడి మంజూరు చేయి స్తానని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. శనివారం ఉదయాన్నే ఆయన ఏడొంపుల గెడ్డపై చెక్‌డ్యాంలు నిర్మాణానికి అవసరమైన కాలువలను పరిశీలించారు. కొండ కెంగువ గ్రామం వద్ద ఏడొంపుల గెడ్డపై గతంలో నిర్మించిన మిని రిజర్వాయర్ పూర్తిగా నిర్యక్ష్యానికి గురి కావడంతో గెడ్డ కింద ఉన్న తొమ్మిది కాలువలు ప్రతీ సంవత్సరం ఇరిగేషన్ శాఖ నుంచి నిధులు విడుదల చేయడం పనులు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండేది. గత ప్రభుత్వంలో నీటి వనరులపై ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకపోవడంతో కాలువలు పూర్తిగా పూడుకు పోయాయి. ఒడిశా వర్షాలు కురుస్తే ఈ గెడ్డ నీటి ప్రవాహం పెరుగుతుంది అయితే కాలువలు పూడుకు పోవడంతో నీరు వృదాగా పోతుంది. నదిలో పూర్తిగా ఇసుక మేటలు వేయడంతో రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్లవలస సర్పంచ్ కనిమెరక శంకరరావు, కోట శిర్లాం సర్పంచ్ ప్రతినిధి తాడ్డి శ్రీనివాసరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల్లో భద్రతా కమిటీ ఆడిట్ జరపాలి



**గరివిడి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

భద్రత ప్రమాణాలు పాటించాలని సిఐటియు డిమాండ్ చేసింది. అచ్యుతాపురం ఫార్మ కర్మాగారంలో జరిగిన ప్రమాదాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు రాధికా వెజిటబుల్ ఆయిల్ పరిశ్రమ ఎదుట సీటు నాయకులు దర్నా చేసి నిరసన తెలిపారు. పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోవడమే ప్రమాదాలకు కారణమని నేతలు ధ్వజమెత్తారు. అధికారులు పరిశ్రమ ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని, నిత్యం పరిశ్రమలపై దృష్టి కేంద్రీకరించాలని వారు కోరారు. దర్నాలో సిఐటియు రాష్ట్ర నాయకులు టి.వి.రమణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అంభళ్ల గౌరినాయుడు, మైనింగ్ నాయకులు కరణం సన్యాసినాయుడు, పిసిని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**మక్కువ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

రాష్ట్ర స్త్రీ,శిశు, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణిను శనివారం ఆమె స్వగృహంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు మావుడి ప్రసాదరావు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. మక్కువ మండల కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని ప్రసాదరావునాయుడు తెలియజేశారు. మండల కేంద్రంలో గల బైరిసాగరం అభివృద్ధికి సహకరించాల్సిందిగా అభివృద్ధి చేసిన బైరి సాగరాన్ని అణి ముత్యంగా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలని మంత్రిని కోరామని ఆయన తెలియజేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి తోడ్పాటున అందిస్తామని ఆమె తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

## ఎస్సీ, ఎస్టీ కేటగిరీ మిగులు సీట్ల భర్తీకి దఖాస్తులు ఆహ్వానం

### - అంబేద్కర్ గురుకులం ప్రిన్సిపల్ ఉషారాణి



**నెల్లిమర్ల,ఆగస్టు 24 ప్రభాతవార్త :**

నెల్లిమర్లలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠ శాలలో 5,6,8,9 తరగతులతో పాటు ఇంటర్ మీడియేట్ సిఇసి లో ఎస్‌సి ,ఎస్‌టి కులాలకు చెందిన మిగులు సీట్ల భర్తీకి దరఖాస్తులను అహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల , పాఠశాల ప్రిన్సిపాల్ కె. ఉషారాణి చెప్పారు. ఆమె శనివారం ఆ పాఠశాలలలో విలేకర్లతో మాట్లాడారు ఆసక్తి గల ఎస్.సి.ఎస్‌టి కులాలకు చెందిన అభ్యర్ధులు ఈ నెల 29వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు సంబంధిత ధృవపత్రాలతో పాఠశాల వద్దకు హాజరు కావాలని ఆమె సూచించారు. 5వ తరగతిలో 21 సీట్లు, 6లో 4, 8లో 4, 9లో 1 సీట్లు ఖాళీగా ఉన్నాయని అన్నారు. అలాగే ఇంటర్ సిఇసి మొదటి సంవత్సరంలో 60 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె వివరించారు. ఆసక్తి గల అభ్యర్థినులు తల్లి,తండ్రి, విద్యార్థి ఆధార్ కార్డులు, బదిలీ సర్టిఫికేట్, కులం, వార్షిక ఆదాయం సర్టిఫికేట్, తెలుపు రేషన్ కార్డు తీసుకురావాలని అన్నారు. ఇంటర్‌లో ప్రవేశానికి పదోతరగతి 2023-24 విద్యాసంవత్సరం మార్కుల లిస్టుతో పాటు మిగిలిన సర్టిఫికేట్‌లు తీసుకురావాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ఎస్‌సి, ఎస్‌టి విద్యార్దులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉషారాణి చెప్పారు.

## వికెట్రస్టు సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే బేబి నాయన



**బాడంగి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

బాడంగి స్థానిక జడ్పీ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు లేని పిల్లలకు పసుదైక కుటుంబం యూనివర్సల్ ఫ్యామిలీ ట్రస్టు సమకూరిచన సైకిల్స్, స్కాలర్‌షిప్‌లు ఎమ్మెల్యే బేబినాయన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కలికాలంలో ఇతరులకు సాయపడే గుణం ఉన్నవారు కొందరే ఉంటారని దానికి ఉదాహరణ ఎక్కడో అమెరికాలో ఉన్న వ్యక్తి వికె ట్రస్టు ద్వారా బాడంగి పాఠశాల అనాధ విద్యార్థులకు సొంత పిల్లలుగా బావించి నెలవారి స్కాలర్‌సిప్‌ల రూపంలో 15 మంది అనాద విద్యార్థులకు ఆర్థికంగా సాయం చేయటమే కాకుండా దూర ప్రాంత విద్యార్థులకు గతంలో 15 ఈ రోజు 13 మొత్తం 26 సైకిల్స్ అందించడం ఎంతో ప్రశంసనీయమని మరిన్ని సేవలను ఈ ప్రాంత పిల్లలకు వికెట్రస్టు వారు నిర్వహించాలని కోరుతూ విద్యార్థులు ఈ సాయాన్ని వారి విద్యాభివృద్ధికి సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాస్కరరావు, సర్పంచ్ కె.రమేష్, ఎంపిటిసిలు శ్రీను, గౌరి, పార్టీ నాయకులు తెంటు రవి, సత్యం, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్‌ఐగా ప్రసాద్ బాధ్యతలు స్వీకరణ

**రామభద్రపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మండల పోలీస్‌స్టేషన్ నూతన సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా వి.ప్రసాద్ శనివారం బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడుటకు నా శక్తి మేరకు కృషి చేస్తానని ప్రభుత్వం అనుమతి లేని రవాణ నిరోదిస్తామని అన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయం నేర్పాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

తోటపల్లి జట్టు ట్రస్టు ప్రాంగణంలో మన బడి మన తోట ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. జట్టు ట్రస్టు వ్యవస్థాపకులు, ముఖ్య సలహాదారుడు డాక్టర్ డి. పారినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్వతీపురం జిల్లా నుంచి 52 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం శిక్షణ ఇవ్వడం జరిగింది. పార్వతీపురం జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా విద్యార్థులను విజ్ఞానవంతులుగా తయారు చేసి, వారికి వ్యవసాయం పరిచయం చేయాలని, ప్రాక్టికల్‌గా చేసి చూపించాలని ఆహారం ఎలా వస్తుందో, సురక్షిత ఆహారాన్ని ఉత్పత్తి చేయడానికి అవసరమైన ప్రకృతి వ్యవసా విధానాలు నేర్చుకుని మొట్టమొదటి సంపూర్ణ ప్రకృతి వ్యవసాయ పాఠశాల జిల్లాగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా అందరూ కృషి చేయాలన్నారు. డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ జట్టు ద్వారా నిర్వహించిన బడి నుంచి పొలంబడికి కార్యక్రమం వివరాలు తెలియజేశారు. వ్యవసాయంలో చోటు చేసుకున్న అనేక మార్పులు వల్ల విచ్చలవిడిగా వినియోగిస్తున్న రసాయాల వల్ల కలుగుతున్న అనర్థాలను వివరించారు. ఈ సందర్భంగా బడితోట నిర్మాణం ప్రాక్టికల్‌గా ఉపాధ్యాయులతో చేయించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన రౌతు వాసుదేవరావు, నల్లా బాలకృష్ణారావు, పక్కి రవీంద్రనాథ్, ఎం.నూకంనాయుడు, ప్రకృతి వ్యవసాయంలో వివిధ అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వైఎస్ఎస్ సిలబస్ కన్సల్టెంట్ టి.శివాజీ, జట్టు ట్రస్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర సరోజ్ ప్రహరాజ్, గాయకుడు వి.సన్యాసిరావు పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**గజపతినగరం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

స్థానిక 26వ నంబర్ జాతీయ రహదారిపై ఎస్ఐ కె.లక్ష్మణరావు ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ట్రిబుల్ రైడంగ్,డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహానాలను నడిపే వారిపై కేసులు నమోదు చేశారు. అలాగే ఇదే సమయంలో నిబంధలనపై వాహనదారులకు

## చెత్త శుద్ధి లేదు.. చిత్త శుద్ధి అంతకంటే లేదు..!











**రాజాం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

పెద్దల మాట చద్దన్నం మూట...ఆ మూటలోని ఓ మాటే " ఇంట గెలిచి రచ్చ గెలవాలని"...కానీ రాజాం పుర పాలకుల తీరు మాత్రం దీనికి రివర్స్ గేర్‌లో ఉంది...రచ్చ గెలిచారో లేదో గానీ ఇంట కూడా గెలవలేకపోతున్నారు...పాలకులు మారినా పాలనా వ్యవహారాలను చక్కదిద్దాల్సిన పుర పాలికుల ధోరణి మాత్రం మారలేదు..."చెప్పే వాడికి వినే వాడు లోకువనే" చందంగా తెల్లారి లేచింది మొదలు ఆ చెత్త అక్కడెయ్యండి...ఈ చెత్త ఇక్కడెయ్యండి...అంటూ చెవులు చిల్లులు పడేలా ఊదరగొట్టే రాజాం పురపాలకులు తమ స్వంత కార్యాలయాన్ని చక్క దిద్దుకోలేకపోతున్నారు...కార్యాలయంలో చెత్త శుద్ధి అస్సలు కనిపించడం లేదు...దాన్ని క్లియర్ చేద్దామన్న చిత్త శుద్ధి కార్యాలయ అధికారుల్లో గానీ సిబ్బందిలో గానీ అంత కంటే లేదు...కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పుర ప్రజలకు ఇన్‌స్పైరింగ్‌గా ఉండాల్సిన రాజాం పురపాలక సంఘ కార్యాలయం పరిసరాల్లో చెత్తా, చెదారం నిత్యం దర్శనమిస్తూనే ఉంది...కేవలం పరిసరాలే కాదు...సాక్షాత్తూ పురపాలక సంఘ కార్యాలయంలో కూడా చెత్తా చెదారం పేరుకుపోయింది...దీన్ని క్లియర్ చెయ్యండని ఎవరు ఎవరికి చెప్పాలో వాళ్ళు చెప్పడం లేదు...అసలు చెబుతారో లేదో, చెప్పాల్సిన వాళ్ళు చెబుతున్నా ఎందుకు ఆ చెత్తా చెదారం ఇంకా ఎందుకు ఉందో అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న...గత ప్రభుత్వ హయాంలోని జెండాలు, కరోనా సమయంలోని మాస్కులు ఇప్పటికీ పురపాలక సంఘ కార్యాలయంలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయి...దీనిని బట్టి రాజాం పురపాలకుల పని తీరు ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకోవచ్చు...మీరే అలా ఉంటే మేమెలా ఉండాలి అనడంతో పాటు "యథా రాజా తథా ప్రజా" అనే సూక్తిని పుర ప్రజలు వల్లె వేస్తే పురపాలకులు ఎలా స్పందిస్తారో, ఏం సమాధానమిస్తారో వేచి చూడాలి...!.

## ప్రజా దర్బార్ పరిష్కార వేదిక : మంత్రి గుమ్మడి సంధ్యారాణి



**సాలూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

సాలూరు నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కార వేదికగా మంత్రి గుమ్మిడి సంద్యారాణి ఇంటి వద్ద ఉన్న క్యాంప్ కార్యాలయంలో శనివారం ఉదయం ప్రజాదర్బార్ నిర్వహించారు. తమ సమస్యలపై వచ్చిన ప్రజల ఇచ్చిన వినతి పత్రాలు మంత్రి తీసుకుని త్వరలో వీటిని పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అలాగే కొన్ని సమస్యలు తెలుసుకుని అక్కడే చరవాణిలో అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కరించారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన ప్రజాదర్బార్‌లో తెలియజేస్తే వాటి పరిష్కారిస్తామని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని మంత్రి గుమ్మిడి సంద్యారాణి స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో చీపురుపల్లిని నెంబర్‌వన్‌గా నిలుపుతాం



**చీపురుపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోనే చీపురుపల్లి మండలాన్ని నెంబర్‌వన్ నిలుపుతామని మండల వైసిపి నాయకులు అన్నారు. శనివారం నాడు స్థానిక జి.ఆగ్రహారంలో ఎంపిపి నిధుల నుంచి సుమారు రెండు లక్షల రూపాయలతో మంచినీటి బోరుబావి నిర్మాణానికి శంకుస్థాపన జరిపారు. ఈ సందర్భంగా ఎంపిపి ప్రతినిధి ఇప్పిలి అనంతరం, జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసునాయుడులు మాట్లాడుతూ వైసిపి ప్రభుతవం ప్రారంభం నుంచి ప్రజల పక్షాన నిలబడుతూ ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉందన్నారు. ఈ సందర్భంగా మండల వైసిపి ముఖ్య నాయకులు మాజీ జడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, జిల్లా వైఎస్సాసిపి యువజన ఉపాధ్యక్షుడు బెల్లాన వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా, అపరిష్కృతంగా ఉన్న ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుంటూ వస్తున్నామని ఇందులో భాగంగా మంచి నీటి బోరు ప్రారంభించామన్నారు. ప్రజలకు మంచి చేయడం కోసం మేము ఎప్పుడు ముందుంటామన్నారు. ప్రజలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధులు కొసిరెడ్డి రమణ, కోరుకొండ దాలయ్య, వార్డు మెంబర్స్ రౌతు పైడిరాజు, మజ్జి శంకర్, కంచుపలి అశోక్. కర్రోతు ప్రసాద్, డిజె. దబ్బాద ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**శృంగవరపుకోట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మండలంలోని భవాని నగర్ డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్లో శనివారం ముందుగా ఘనంగా నిర్వహించారు. ఈ వేడకలలో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అందరినీ అలరించారు. విద్యార్థులు నృత్య, నాటక గేయాల రూపంలో శ్రీకృష్ణుని కథలను అందరికి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, చిత్రలేఖనం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. స్కూల్ అధినేత డాక్టర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ వై.జానకీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా చేసుకోవాలి

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ



**గజపతినగరం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావాడ సత్యనారాయణ అన్నారు. డిగ్రీ కళాశాలలో శనివారం వనమహోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ మొక్కలు నాటి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడతో ముడిపడి ఉన్నాయని అన్నారు. భారతదేశంలో ఒక వారం రోజులు పాటు చెట్లను పెంచే వార్షిక పండుగ జరుపుకుంటారని అన్నారు పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు దోహదపడతాయని ఆయన వివరించారు భారతీయ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిబింబించే గొప్ప సాంప్రదాయ పండుగ ఇది అని అన్నారు.చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా విద్యార్దులు చేపట్టాలని ఆయన సూచించారు. మొక్కల వల్ల అందమైన వాతావరణం ఆహ్లాదకరమైన వాతావరణ పరిస్థితుల మధ్య సమజ సమతుల్యత ను ఆస్వాదించగలుగుతారని న్నారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఐకూఎసి కోఆర్డినేటఛ్ డాక్టర్ మాధవరావు, ఇంగ్లీషు జెఎల్ మోహన రాజ, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయదుర్గ,ఎన్ఎస్ఎస్ పిఓ షర్మిలరాణి,అధ్యాపకులు శాంతి ప్రియ, శ్రీనివాసరావు, దామోదరరావు, భాను, పార్వతి దివ్య, అచ్చింనాయుడు , విద్యార్దులు పాల్గొన్నారు.

## రోడ్డుకి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలి



**కురుపాం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

కురుపాం నుంచి మూలగూడ వరకు రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలని కోట దుర్గ ఆటో డ్రైవర్ల సంఘం ఆర్.అండ్.బి అధికారులకు వినతి పత్రాన్ని శనివారం అందజేశారు. మూలి కూడా జంక్షన్ నుంచి మూలుగోడ గ్రామం వరకు చేరువాడ జంక్షన్ నుంచి చేరువాడ వరకు మొక్కలు రోడ్లకు ఇరువైపులా పెద్ద పెద్దవిగా పెరిగి రోడ్డు కనిపించని పరిస్థితి ఏర్పడిందని దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు ఆవేదన చెందారు. కాబట్టి రోడ్లు భవనాల శాఖాధికారులు వెంటనే చర్యలు తీసుకుని జంగిల్ క్లియరెన్స్ చేయాలని కోరారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జిందల్ జిందాబాద్..!



**విజయనగరం, ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి**

ఈ మాట అంటున్నది ఎవరో కాదు...విజయనగరం జిల్లా ప్రజలు...అంటున్నది కూడా ఇంకెవరినో కాదు...సాక్షాత్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందల్‌ని ఉద్దేశించి అంటున్నదే...ఇలా ఎందుకంటున్నారూ అంటే...గతంలో మతీ గతీ లేకుండా కొన"సాగిన" పోలీసింగ్‌ని ఆయన క్రమంగా ఓ గాడిలో పెడుతున్నారు కాబట్టి...గతంలో పరిస్థితి "అంతా మా ఇష్టం" అనే చందంగా ఉండేది...ఫలితంగానే పోలీసుల పరపతి తగ్గింది...పోలీసులంటే జనానికి భయం పోయింది...తిట్టడాలు...కొట్టుకోవడాలు లాంటి చిన్న చిన్న సంఘటనలు ఎక్కడైనా ఉండేవే...ఎప్పుడైనా ఉండేవే...కానీ గతంలో ఈ పరిస్థితి దాటిపోయి కొట్టడాలు...కొట్టి దోచుకోవడాల దాకా వచ్చింది...ఆ స్థితి కూడా దాటిపోయిన సందర్భాలు కూడా లేకపోలేదు...పేరు మారచ్చు...రూపం మారచ్చు...కానీ బ్యాచ్‌లు మాత్రం పెరిగిపోయాయి...దొంగల బ్యాచ్‌లు, గంజాయి బ్యాచ్‌లు చేసిన వీర విహారంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు...విద్యల నగరంగా భాసిల్లిన విజయనగరం క్రమంగా గంజాయికి కేంద్ర బిందువైంది...చీకటి పడితే చాలు...గంజాయి మత్తులో అల్లరి మూకలు భయానక వాతావరణం సృష్టించాయి...గంజాయి బ్యాచ్ ఫలానా చోట వాహన చోదకులను కొట్టారనో, భయపెట్టి దోచుకున్నారనో చర్చ వినవచ్చేది...ఈ క్రమంలోనే నిన్న గాక మొన్న కూడా రైల్వే స్టేషన్ వద్ద ఇలాంటి సంఘటనే జరిగింది...రైల్వే స్టేషన్ లోపల నుంచి టీ తాగేందుకు బయటకు వచ్చిన భార్యాభర్తలను గంజాయి బ్యాచ్ టార్గెట్ చేసింది...అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు అడ్డువచ్చిన భర్తని దారుణంగా కొట్టారు...విషయం తెలిసిన ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా కేంద్రంలోని పోలీసుల్ని పరుగులు పెట్టించారు...సదరు భార్యాభర్తల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఆ మర్నాటి నుంచే ఆంక్షలను అమల్లో పెట్టారు...గంజాయి రవాణా చేసే వారితో పాటు సేవించే వాళ్ళ మీద కూడా నిఘా పెట్టారు...అంతే కాకుండా రాత్రి పదకొండు తర్వాత దుకాణాలన్నీ కట్టేయాలని, సహేతుకమైన కారణం లేకుండా రోడ్ల మీద తిరగొద్దని హుకుం జారీ చేశారు...ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కూడా వార్నింగ్ ఇచ్చారు...అలవాటైన ప్రాణాలు కాబట్టి ఆచరించడం కష్టమైనా, నిష్టూరమైనా వ్యాపారస్తులతో పాటు అర్థం పర్థం లేకుండా అర్ధరాత్రుళ్ళు రోడ్ల మీద తిరిగే అలగా జనం కూడా దారిలోకి వచ్చారు...ఇదొక్కటే కాదు...గతంలో ట్రాఫిక్ పద్మవ్యూహం లాగా ఉండేది... ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అనేది ఎప్పుడో గానీ కనిపించేది కాదు...ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ని మర్చిపోయి టార్గెట్ ఎచీవ్‌మెంట్‌లో నిమగ్నమయ్యేవాళ్ళు..."కందకు లేని దురద కత్తి పీటకెందుకనే" చందంగా అధికారులకు లేని ఇంట్రెస్ట్ మనకెందుకు అనుకున్నారో ఏమో గానీ చాలా మంది ట్రాఫిక్ పోలీసులు బీట్‌లో కాకుండా చెట్ల కిందా పుట్ల కిందా కాలక్షేపం చేసేవారు...బ్లూ టూత్ పెట్టుకుని మొబైల్‌తోనో, ఏ బడ్డీ కొట్లో కబుర్లతోనో టైమ్ పాస్ చేసేసే వాళ్ళు...ఇప్పటికీ ఇంకా కొంత మంది ఇలాగే చేస్తున్నారు కూడా...ఇది కూడా జిందల్ దృష్టిలో పడింది...ఈ కారణంగానే ట్రాఫిక్ మీద కూడా ఆయన ఓ కన్నేశారు...స్వయంగా పరిస్థితిని సమీక్షించారు కూడా...ఫలితంగానే క్రమంగా ట్రాఫిక్ పరిస్థితుల్లో కూడా మార్పు కనిపిస్తోంది...ఈ రెండే కాకుండా ఇటీవలి కాలంలో దొంగతనాలకు పాల్పడిన వారిని అతి తక్కువ సమయంలోనే అరెస్టు చేయడంతో పాటు దోచుకున్న సొమ్మును రికవరీ చేయడంలో కూడా పోలీసులు ముందుంటున్నారు...వీటన్నింటినీ కళ్ళారా చూస్తున్న జనం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇంత చేస్తే రానున్న రోజుల్లో ఇంకెంత చేస్తారో అనుకోవడంతో పాటు పోలీసింగ్‌లో ఇంకెన్నో డిప్లమాటిక్ ఛేంజెస్ తీసుకురావాలని ఆశిస్తున్నారు...ఆకాంక్షిస్తున్నారు..అందుకే వాళ్ళందరూ అంటున్నది జిందల్ జిందాబాద్ అని...!.

## పది కేజీల గంజాయి పట్టివేత



**పాచిపెంట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మండలంలో గల జాతీయ రహదారి 26 రోడ్డు సమీపంలో గల 26 నెంబర్ జాతీయ రహదారిపై అనుమానస్పద స్థితిలో కదిలాడుతునన ముగ్గురు వద్ద నుంచి పది కేజీలే 200 గ్రాముల గంజాయ స్వాదీనం చేసుకున్నట్లు నారాయణరావు తెలిపారు. ఆమెకు అందిన మాచారం మేరకు గాలింఉ చర్యలు చేపడుతుండగా రోడ్డు సమీపంలో అనమానస్పద స్థితిలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు పరిశీలించగా గంజాయితో పట్టుపడినట్లు తెలిపారు. తమిళనాడుకు చెందిన ప్రతీణ్‌కుమార్, శక్తి మురగాన్ అలాగే ఆంధ్రప్రదేవ్ చెందిన వై.సురేష్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరిలించినట్లు తెలిపారు. ఈ కేసును సాలూరు సి.ఐ పి.రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోర్ట్ సిటీ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**విజయనగరం, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

పోర్ట్‌సిటీ స్కూల్‌లో కృష్ణజన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ప్రీ ప్రైమరీ నుంచి రెండో తరగతి చదువుతున్న పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక, మీరాబాయి వేషధారణలతో అందరినీ అలరించారు. అదేవిధంగా మిగిలిన తరగతి విద్యార్థులకు, సంగీత, నృత్యం, వక్తృత్వం, వ్యాసరచన తదితర విషయాలపై పోటీలు నిర్వమించి గెలు పొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు వెల్త్ ఫ్రమ్ వెస్ట్ అనే పొగ్రామ్‌ను నిర్వహించారు. కృష్ణాష్టమి ఎందుకు జరుపుకుంటో దాని ప్రత్యేకతపై విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కెపి రాజు, పాఠశాల వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ డాక్టర్ రోయినా ఖాన్‌ఖ, డైరెక్టర్లు మధు, అశోక్,. నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ నాయుడు



**గరుగుబిల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

గరుగుబిలి ఎస్.ఐగా శనివారం బాధ్యతలు స్వీకరించిన పి.రమేష్‌నాయుడు గతంలో విజయనగరం జిల్లా చీపురుపల్లిలో ఇంటిలిజెన్స్ ఎస్.ఐగా పనిచేస్తూ కొద్ది రోజులు కిందట జరిగిన ఎస్.ఐల బదిలీల్లో భాగంగా రమేష్‌నాయుడును గరుగుబిల్లి ఎస్.ఐగా నియమించిన జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ మండలంలో ప్రజాప్రతినిధులు, మీడియా సోదరులు, ప్రజల సహకారంతో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కృషి చేస్తానన్నారు. అలాగే నాటుసారా, మద్యం, గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎస్.ఐ రమేష్ నాయుడు తెలిపారు.

## విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన



**పాచిపెంట, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

రైతులు విత్తనాలను వేసుకునే ముందు మైలేన రాకాలను ఎంపిక చేసుకుని వాటి విత్తన శుద్ది చేసిన తరువాత మాత్రమే నాటుకోవాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. మండలంలోని శనవారం పెదకంచూరు గ్రామంలో నిర్వహించిన మైలేన వ్యవసాయ పద్దతుల పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ దాటకుండా అధిక దిగుబడి పొందాలంటే మేలైన విత్తన రకాలను ఎంపిక చేసుకుని బీజామృతంతో సుడోమోనాస్, ట్రైకోడెర్మాఅటువంటి వాటితో విత్తన శుద్ది చేసుకుని మందు బాగా విత్తనానికి పట్టినంతవరుకనీడలో అరబోసుకుని నాటుకుంటే నెల రోజులు దాకా తెగుళ్లు రాకుండ పంట ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. తరువాత కత్తెర పురుగు నివారణ కోసం మొక్కజొన్న ముప్వలో గతవారం పొలంబడిలో తయారు చేసిన పంచ పత్ర కషాయాన్ని వేయించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ అధికారి సురేష్‌కుమార్, విజయ్ రాజు, గ్రామ వ్యవసాయ సహయకులు బారతి, కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## నాటు సారా అమ్మిన వ్యక్తి అరెస్టు



**మక్కువ, ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని రెల్లి వీధికి చెందిన దేవుపల్లి వినోద్ (30) అనే వ్యక్తి వద్ద 50 నాటుసారా ప్యాకెట్లు పట్టుపడ్డాయని ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు. పట్టుబడిన 50 నాటు సాటుసారా ప్యాకెట్లు ఐదు లీటర్లు పట్టుకుని సీజ్ చేశామని పట్టుబడ్డ వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్.ఐ తెలిపారు.

emtpy file:Layout 1 1/1/02 7:17 AM Page 1



# స్థానిక మండల పరిషత్ సమావేశంలో రచ్చ రచ్చ



**వీరఘట్టం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన మండల సమావేశంలో పెద్ద రచ్చ రచ్చే కొనసాగింది. మండల సమావేశం జరుగుతుండగా ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ సభా వేదికపై ఆశీనులైన అనంతరం ఇదేంటి సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సభ్యులే ఉండాలే తప్పా ఇతరులు ఉన్నారేంటి అనధికారి సభ్యుల వైపు చూస్తూ అడుగుతుండగా కొట్టుగుమ్మాడ సర్పంచ్ ప్రతినిధి ఉదయాన ఉదయభాస్కర్ ఇక్కడ సభ్యులు, సభ్యుల ప్రతినిధులే ఉన్నారే తప్ప అని చెబుతుండగా నీలానగరం సర్పంచ్ బాబు పురుషోత్తమరావు కలుగజేసుకుని ఎమ్మెల్సీ చెప్పిందే వినాలంటూ అడ్డంగా వాదించేసరికి నేను సమాధానం చెబుతుండగా మధ్యలో మీరు ఎవరేంటని వారి మధ్య కేకల పర్వం కొనసాగే సరికి ఒక్కసారిగా ఉభయ పార్టీలకు చెందిన సభ్యులు పరస్పరం కేకలు వేసుకోవడం, చిన్నపాటి తోపులాటతో సభా మందిరం అంతా గందరగోళంగా మారిపోయింది. అక్కడే ఉన్న పోలీసులు కలుగజేసుకుని సద్దుమణిగించారు. ఎమ్మెల్యే జయకృష్ణ కలుగజేసుకుంటూ ఈ సభ వేదికలో ఇటువంటి పరిణామాలు సరి కాదంటూ ఆయన సర్ది చెప్పారు. ఇది ఇప్పుడే వర్తిస్తుందా..గతంలో లేదా అంటూ అధికార పార్టీ సభ్యులు నిలదీశారు. దీనిపై ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు మాట్లాడుతూ ఇకపై సర్పంచ్‌లు, ఎంపీటీసీలు లేదా వారి ప్రతినిధులు మాత్రమే హాజరు కావాలని చెబుతూ మిగిలిన వారు బయటకు వెళ్లాలంటూ సూచించారు. వారంతా బయటకు వెళ్లడంతో సమావేశం యధావిధిగా, సజావుగా కొనసాగింది.

# విద్యార్థులకు అదనపు మెనూతో తిథి భోజనం



**సంతబొమ్మాళి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** దండుగోపాలపురం ఉన్నత పాఠశాలలో తిథి భోజన కార్యక్రమంలో భాగంగా అదనపు కూరతో మధ్యాహ్న భోజనం నిర్వహించారు. 292 మంది విద్యార్థులకు రోజువారి మెనూ ప్రకారం ఆకుకూర, పప్పుచారు, పాయసంతో పాటు కొమ్ముశెనగలు, కొబ్బరి కోరు అరటిపండు అదనంగా మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పెట్టడం జరిగింది. ఈనాటి కార్యక్రమం అదనపు కూర మరియు అరటి పండ్ల ఖర్చును పాఠశాల పూర్వ విద్యార్థులు బరాటం కామరాజు హెచ్ఎం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మార్పు నారాయణరావు లెక్చరర్ నౌపడ జూనియర్ కళాశాల, గున్న ప్రభాకరరావు హెచ్ఎం జగన్నాథపురం పాఠశాల స్పాన్సర్‌గా ముందుకు వచ్చి 3000 రూపాయలను హెచ్ఎంలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కె.చైతన్య మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన మెనూ సమకూర్చి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. వారికి విద్యార్థులు, ఉపాధ్యాయులు తరపున కృతజ్ఞతలు తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, కృష్ణవేణి, మార్కండేయులు, రోజ పాల్గొన్నారు.



# రూరల్ ఎస్ఐగా శ్రీనివాస్

**ఇచ్ఛాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త** రూరల్ ఎస్సైగా ఇమండి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ఆయన విజయనగరం ఆర్.ఎ.వలస పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్సై నాగిరెడ్డి లక్ష్మణరావు విశాఖపట్నం వీఆర్‌నకు పంపారు. గతంలో ఇమండి శ్రీనివాసరావు ఇక్కడ ట్రైనీ ఎస్సైగా పని చేశారు.

# బెల్లుపడ పాఠశాలలో ముందస్తు కృష్ణమి వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినిలకు యశోద, రాధ గోపిక వేషధారణ, విద్యార్థులకు శ్రీకృష్ణ వేషధారణ చేసి ఉట్టి సంబరం నిర్వహించారు. హెచ్ఎం నల్ల నీలాచలం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిన్నింటి ప్రత్యూష, డి.సత్యానంద్, ఎన్.పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మష్టమి వేడుకలు



**నరసన్నపేట, ఆగస్టు 24 ప్రభాతవార్త :** స్థానిక శ్రీజ్ఞానజ్యోతి పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులందరూ పాల్గొని వివిధ రకాలైన వేషధారణలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు గోపికలు, శ్రీకృష్ణ వేషధారణలతో చుట్టుప్రక్కల ఉన్న వీధులన్నింటిలో కూడా ర్యాలీ ప్రదర్శన చేసి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హరేరామ హరే కృష్ణ ప్రచారకులు శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం సభ్యులు బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి పాల్గొని విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపారు. ఇలాంటి కార్యాక్రమాలను చిన్న పిల్లలచే చేయించడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలిగి సన్మార్గంలో ఎదగడానికి సహకరిస్తుందని హెచ్ఎం భాస్కరరావు తెలిపారు.

# సంక్షేమ పనుల గుర్తింపునకు గ్రామ సభలు దోహదపడతాయి



**ఆముదాలవలస, ఆగస్టు 24 ప్రభాతవార్త :** గ్రామాల్లో సంక్షేమ పనులు గుర్తించడానికి గ్రామసభలు ఉపయోగపడతాయని కట్టాచార్యులపేట సర్పంచ్ ఎన్ని రామచంద్రారావు అన్నారు. కట్టాచార్యులపేట గ్రామంలో అధికారులు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామచంద్రరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఏఏ పనులు జరగవల్సి ఉందో గుర్తించి ఉపాధి కూలీలకు ఉపాధి కల్పించుటకు చెరువులను గుర్తించడం జరిగిందని వివరించారు. పంచాయతీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, ఉపాధి కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలి



**కోటబొమ్మాళి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సెప్టెంబర్ 14వ తేదీన జరగనున్న జాతీయ లోక్‌అదాలత్ గూర్చి గ్రామాల్లో ప్రజలకు మండల తహశీల్దార్లు, ఎంపీడీఓలు అవగాహన కల్పించాలని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షురాలు బిఎంఆర్ ప్రసన్నలత అన్నారు. శనివారం కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు మండలాలకు చెందిన తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులతో స్థానిక జూనియర్ కోర్టులో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఏళ్ల తరబడి పరిష్కారం కాని కేసుల ఉంటే వారికి లోక్ అదాలత్ గూర్చి వివరించి రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించబడతాయని వివరించాలన్నారు. అలాగే రెవెన్యూశాఖలో ఏవైనా కేసులు పెండింగ్‌లో ఉంటే ఇరు పార్టీలను పిలిపించి రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కారానికి కృషిచేయాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి తహశీల్దార్ ఆర్.అప్పలరాజు, సంతబొమ్మాళి డిప్యూటీ తహశీల్దార్ హరిబాబు, జలుమూరు తహశీల్దార్ జి.లక్ష్మినారాయణ, ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావు, సెబ్ ఎస్సై కుమార్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వర్క్ అడ్జస్ట్‌మెంట్ కౌన్సిలింగ్‌ని సక్రమంగా నిర్వహించాలి



**జలుమూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ అధికారంలోకి రాకముందు 117 జీఓను రద్దు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీ ప్రాప్తికి 117 జీఓను రద్దు చేసి జీఓ నెంబర్ 53 ప్రకారం వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేయాలని యుటిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ డీఈఓను కోరింది. హైస్కూల్‌లో, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉంటే ప్రమోషన్ ద్వారా ఫిల్ చేయాలి గాని మొదడాలజీ పేరుతో ఎస్జీటీలను పంపించడం గందరగోళంగా ఉంది. డివిజన్ స్థాయికి ఎస్జీటీలు పంపించేందుకు వాళ్లని ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అటువంటి దానిని విరమించుకోవాలని యుటిఎఫ్ డిమాండ్ చేస్తోంది. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చైతన్యకు సమస్యలపై వినతిపత్రం అందిస్తూ జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి అవార్డులు పారదర్శకంగా ఇవ్వాలని, జిల్లాస్థాయి అవార్డులకు రెండు రోజులు సమయం పెంచాలని, సర్వీస్ రెగ్యులైజేషన్లు వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లండ బాబూరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామమూర్తితో పాటు కోశాధికారి రవికుమార్ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు రవీంద్ర, జిల్లా కార్యదర్శులు ఎస్.స్వర్ణకుమారి, జి.సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ పొందూరు అప్పారావు, రెడ్డి త్రినాధరావు, బి.పురుషోత్తం, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపల్లిలో మూడో వారం పొలం బడి



**కొత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మండలంలోని మారుమూల గ్రామం గొట్టిపల్లిలో ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ డివిజన్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ గ్రామ వ్యవసాయ సహాయకులు శశిధర్, హరీష్‌ల ఆధ్వర్యంలో మూడవ వారం పొలంబడి నిర్వహించినట్లు మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు తెలిపారు. పొలంబడిలో ముఖ్యంగా వరిలో ఆకుముడత పురుగు గుర్తించడం జరిగిందన్నారు. ఈ ఆకుముడత పురుగు నివారణ కోసం నీమాస్త్రం 200 లీటర్లు తయారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నీమాస్త్రం తయారీ మరియు దాని ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే అజోల్లా 2 కేజీలు వేయడం జరిగిందన్నారు.అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకులు శశిధర్ పొలంబడి ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. 1 మీటరు పొడవు, 1 మీటరు వెడల్పులో దుబ్బుల సంఖ్య, పిలకల సంఖ్య శత్రు, మిత్ర పురుగులు, తెగుళ్ల రైతులతో గుర్తించడం జరిగిందని తెలిపారు. పొలంబడి కార్యక్రమానికి మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, గ్రామ వ్యవసాయ సహాయకులు శశిధర్, సుధాకర్, వెలుగు అసోసియేషన్ ఏపిపిఐ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ హరీష్, సిబ్బంది, నాగేశ్వరరావు, రైతులు, చిరంజీవి, దుర్గారావులతో సహా ఇతర ఎన్‌జిఓ సిబ్బంది రైతులు హాజరయ్యారు.

# ఉపాధి హామీ పనులతో గ్రామాలు అభివృద్ధి



**కోటబొమ్మాళి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పనులతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండలం తాటిపర్తి గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త, కాంట్రాక్టర్ తంగి భాస్కరరావు అన్నారు. శుక్రవారం తన గ్రామంలో అధికారులు సమక్షంలో జరిగిన గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు. గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా రానున్న ఏడు నెలలు అభివృద్ధి పనులైన సిమెంట్ రోడ్లు, కాలువలు, తారురోడ్లు, మెటల్ రోడ్లు, సేద్యపు నీటి కుంటలు, ఊడటి చెరువులు, వేతనదారులకు పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈయనతో పాటు వాన సింహాచలం, ఉపాధిహామీ ఈసీ తర్ర రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అలాగే దంతలో జరిగిన గ్రామసభలో చల్ల సింహాచలం సివిల్ కాంట్రాక్టర్, నక్క కృష్ణ, శిమ్మ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు. కురుడులో జరిగిన గ్రామసభలో జి.నర్సింగరావు, బోర నాగభూషణరావు, గంగుసు ధర్మారావు, బొంతల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా అత్యాచారం నిందితులను కఠినంగా శిక్షించాలి



**కంచిలి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఇటీవల కలకత్తా వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని కంచిలి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల విద్యార్థులు కోరారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి రైల్వేస్టేషన్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. నిందితులను కఠినంగా శిక్షించేంత వరకు అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



**ఆముదాలవలస, ఆగస్టు 24 ప్రభాతవార్త :** ఆముదాలవలస పురపాలక సంఘంలో గల అన్ని వార్డులలో ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు రూ.29.71 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డులలో ప్రధాన కాలువల్లో పూడికతీత పనులు, సీజనల్ వ్యాధులు నివారించేందుకు కొత్తగా స్ప్రేయింగ్ మిషన్లు 7, ఫాగింగ్ మిషన్లు 2, బ్లీచింగ్ వంటివి కొనుగోలు చేయుటకు ఈ నిధులు ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దీని వలన పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నిధులు మంజూరుకు కృషి చేసిన సీఎం నారా చంద్రబాబునాయుడు, పురపాలక శాఖామంత్రి నారాయణకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

# హెచ్ఐవి మహమ్మారిని దరి చేరుండా జాగ్రత్తలు పాటించాలి



**కొత్తూరు, ఆగస్టు 24 ప్రభాతవార్త :** హెచ్ఐవి మహమ్మారిని దరి రానీయకుండా ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని గెస్ట్ టిఐ ప్రాజెక్ట్ ఓఆర్‌డబ్ల్యు సూపర్‌వైజర్ భూపతి లక్ష్మీ అన్నారు. శుక్రవారం కడుము గ్రామ సచివాలయ ఆవరణలో జరిగిన గ్రామసభా వేదికపై హెచ్ఐవి నిర్మూలన అవగాహన సదస్సుకు ఆమె ప్రత్యేక ప్రతినిధిగా హాజరై పలువురికి అవగాహన కల్పించారు. డిపిఎం ఆదిలింగం నిర్దేశాల మేరకు ఆమె అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్క హెచ్ఆర్‌జికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. లైంగిక సంపర్కంలో సురక్షిత కండోమ్ వాడకం తప్పనిసరి అని ఆమె అన్నారు. కొత్త సూది, సిరంజి ఉపయోగించాలని, తల్లి నుంచి బిడ్డకు హెచ్ఐవి సోకకుండా తగు జాగ్రత్తలు వహించాలని ఈసందర్భంగా ఆమె తెలిపారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ఆదిలింగం నిర్దేశాలతో మీకు తెలుసా అనే కార్యకరకమంలో భాగంగా ఈ అవగాహన సదస్సును నిర్వహించామన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# నూతన తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన పిడిలైట్

**టెక్కలి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** పిడిటైల్ ఇండస్ట్రీస్ నుంచి ప్రముఖ టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలో జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఈశాన్య కర్ణాటక మార్కెట్‌లో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్‌లను తీర్చడానికి ఈ సదుపాయం తోడ్పడనుంది. పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ పూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌లలో ప్రీమియం, ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్‌పరంగా స్థిరమైన పెరుగుదలను మేము గమనించాము.

# సరిహద్ద ప్రాంతాల్లో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి



**పాతపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త :** శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి పాతపట్నం అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు, పాతపట్నం, మెళియాపుట్టి, సారవకోట పోలీస్ స్టేషన్లు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మద్యం, నాటుసారా, గంజాయి అక్రమ రవాణాతో పాటు నిషేదిత ఉత్పాదకాలు పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టే దిశగా విధులు నిర్వర్తించాలని పోలీస్ అధికారులకు దిశ నిర్దేశాలు చేశారు. ముందుగా మూడు పోలీస్‌స్టేషన్లలో ఆయన రికార్డులు నిర్వహణ, పలు ముఖ్యమైన కేసు దర్యాప్తు రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తపరిచారు. రాత్రి గస్తీ విధులు పటిష్టంగా అమలు పర్చి నేర నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలు తెలుసుకుని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈసందర్భంగా మూడు పోలీస్‌స్టేషన్‌ల సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.

# బాధ్యత చేపట్టిన కమిషనర్



**ఆముదాలవలస, ఆగస్టు 24 ప్రభాతవార్త:** ఆముదాలవలస పురపాలక సంఘం కమిషనర్‌గా పూజారి బాలాజీ ప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. బాలాజీ ప్రసాద్ నెల్లిమర్ల మున్సిపాలిటీ నుంచి ఆముదాల వలసకు బదిలీపై వచ్చారు. గతంలో ఇదే మున్సిపాలిటీలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. కొంతకాలం పార్వతీపురం మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లి మరల ఆముదాలవలస మున్సిపాలిటీలో పని చేశారు. వైకాపా ప్రభుత్వంలో బదిలీపై వెళ్లి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆముదాలవలస మున్సిపాలిటీకి కమిషనర్‌గా వచ్చారు. కమిషనర్ బాలాజీ ప్రసాద్ సొంత గ్రామం ఆముదాలవలస మండలం బెలమాం. కమిషనర్ బాలాజీ ప్రసాద్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కమిషనర్ బాలాజీ ప్రసాద్ ఇంకా ఎనిమిది నెలల్లో పదవీ విరమణ చేయనున్నారు.

# ఆడపిల్ల పెళ్లికి పసుపు కుంకుమ కింద రూ.20 వేలు సహాయం చేసిన ఎంజిఆర్



**పాతపట్నం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** పాతపట్నం మండలం తీమర గ్రామాన్ని గత పదిహేను సంవత్సరాలుగా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దత్తత తీసుకున్నారు. ఆ గ్రామంలో ఉన్న ఆడపడుచు పడ్డాన ఫాల్గుణరావు, రమ దంపతుల కుమార్తె (ధనలక్ష్మి) వివాహానికి శనివారం రూ.20వేలు పసుపు కుంకుమ కింద ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అందజేశారు. ఆయనతో పాటు తీమర సర్పంచ్ ఇప్పిలి ధనుంజయ, మాజీ ఎంపీటీసీ కొయిలాపు సంజీవరావు, వావిలపల్లి వెంకటరమణ, ఎచ్చెర్ల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



# సంతబొమ్మాళిలో మౌళిక సదుపాయాలు కల్పిస్తాను

## - మంత్రి అన్నెన్నాయుడు



**సంతబొమ్మాళి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** మండల కేంద్రం సంతబొమ్మాళిలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పనకు దశల వారీగా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజలకు హామీ ఇచ్చారు. శనివారం సాయంత్రం సంతబొమ్మాళి గ్రామంలోని కొండవీధి, గొల్లవీధి, కంద్రవీధి, మాదిగవీధి, మెయిన్‌రోడ్డు వీధులను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు రహదారులు, త్రాగు నీరు, మురుగునీరు సమస్యలపై మంత్రికి మొర పెట్టుకున్నారు. ముఖ్యంగా కొండవీధిలో పేరుకు పోయిన మురికి నీటిని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకు రాగా పంచాయతీ రాజ్ అధికారులను పిలిచి మెరుగైన డ్రైనేజీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అలాగే మాదిగవీధిలో స్మశానానికి రహదారి, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థల పట్టాలకు స్థలాలను చూపించాలని డెప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్‌కు సూచించారు. దమ్ములవీధి, వెలమవీధి, మాదిగవీధికి తాగునీటి సమస్యపై సత్వరమే చర్యలు చేపట్టమని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు మంత్రి ఆదేశించారు. అంతకు ముందు స్థానిక సచివాలయంపై నిర్మాణంలో ఆగిపోయిన పనులకు, మధ్యలో ఆగిపోయిన గ్రామ సచివాలయం భవనాలు మంత్రి పరిశీలించి వాటి వివరాలు అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఇవి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఈ ప్రభుత్వ భవనాలు సముదాయం చుట్టూ ప్రహరీగోడ నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ ఆవరణలో పార్కును పరిశీలించి ఇక్కడ ఏయే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని స్థానిక నాయకులకు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, అల్లు రమేష్‌కుమార్, పప్పు కృష్ణారావు, ముద్దపు లచ్చన్న, రెడ్డి అప్పన్న, ఎంపీడీఓ ప్రేమలీల, పలువురు అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంచిలిలో విష జ్వరాలు



**కంచిలి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** కంచిలి గ్రామంలో విష జ్వరాలు విపరీతంగా పెరిగాయి. గత కొన్ని రోజులుగా వాతావరణంలో మార్పు రావడం వలన ప్రజలు జ్వరాల బారిన పడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు దోమలు తోడవ్వడం వల్ల జ్వరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా డెంగ్యూ జ్వరం బారిన పడి ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారు. ఎక్కడ చూసినా డెంగ్యూ జ్వరాలు ఆనవాళ్లు కనబడుతున్నాయి. ఒకటి రెండు రోజుల్లో జ్వరం వస్తూ తర్వాత డెంగ్యూగా మారడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు కూడా పూర్తిస్థాయిలో రోగులకు చికిత్స అందజేయకపోవడంతో జ్వరాలు పెరుగుతున్నాయి. అలాగే గ్రామంలో పరిశుభ్రత లేకపోవడంతో దోమలకు ఆవాసం ఏర్పడుతుంది. స్థానిక పిహెచ్‌సిలో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నప్పటికీ గ్రామాలకు వెళ్లకపోవడంతో ప్రజలు ప్రభుత్వ వైద్యం కన్నా ప్రైవేటు ఆసుపత్రికి చేరుతున్నారు. పల్లె గ్రామాల్లో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతో నిండిపోయి ఉంది. పారిశుధ్య వారోత్సవాలు కూడా తూతూ మంత్రంగా నిర్వహించినట్లు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.



# వీరఘట్టం ఎస్ఐగా కళాధర్

**వీరఘట్టం, ఆగస్టు 24 ప్రభాతవార్త :** వీరఘట్టం ఎస్సైగా జి.కళాధర్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన పార్వతీపురం సిసిఎస్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా కళాధర్ మాట్లాడుతూ శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అలాగే క్రైమ్ రేట్ పెరగకుండా చర్యలు తీసుకుంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తామని ఆయన అన్నారు. ఇంత వరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన ఫక్రుద్దీన్‌ను వి.ఆర్‌లో ఉంచారు.

# మంత్రి అచ్చెన్నాయుడును కలిసిన కొత్తమ్మతల్లి ఇవో



**కోటబొమ్మాళి, ఆగస్టు 24 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయ కార్యనిర్వహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అక్టోబర్ 1, 2, 3వ తేదీల్లో కొత్తమ్మవారి పండగలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడుకు ఆయన వివరించారు. త్వరలో కొత్తమ్మతల్లి ఆలయంకు వచ్చి ఉత్సవాలు గూర్చి మాట్లాడతానని ఈఓకు మంత్రి వివరించారు. అనంతరం ఈఓ రాధాకృష్ణ మంత్రి అచ్చెన్నాయుడుకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

# వరుస పెట్రోల్ దొంగతనాలతో దిక్కుతోచని స్థితిలో ప్రజానీకం

**రాజాం, ఆగస్టు 24 ప్రభాతవార్త** రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కాలెపువీధి, మెంతిపేట ఎస్సీ కాలనీ తదితర వీధుల్లో రాత్రి సమయంలో పెట్రోల్ దొంగలు పెట్రేగిపోతున్నారు. ఇటీవల కాలంలో పలు వీధుల్లో పెట్రోలు దొంగతనాలు వరుస జరుగుతుండడంతో దిక్కు తోచని స్థితిలో స్థానికులు తమ ద్విచక్ర వాహనాలను బయట పెట్టాలంటే భయాందోళనలతో ఆవేదన చెందుతున్నారు. తక్షణమే పోలీసులు స్పందించి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడిన దొంగలపై నిఘా పెట్టవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
మందస బ్రాంచ్ (03121), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్-532242

**స్వాధీనత నోటీసు** (రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ : 03121), **శ్రీకాకుళం జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ అక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ సాయి సూర్య క్యాష్యూ ప్రాసెసింగ్, ప్రొప్రయిటర్ : శ్రీమతి టి. జయ లక్ష్మీ**, సర్వే నెం.65-2ఇ, ఖాట నెం.459, బాహదపల్లి గ్రామం మరియు పంచాయితీ, బాహదపల్లి, మందస, శ్రీకాకుళం జిల్లా-532241. **2) శ్రీమతి తిమ్మల జయ లక్ష్మీ, భర్త. ఉమాపతి,** నల్ల బొడ్డులు గ్రామం, బాహదపల్లి, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా-532241. **హామీదారు : శ్రీ బొడ్డు ఉదయ్ కుమార్, తండ్రి. సూర్యనారాయణ,** డి.నెం.6-61, సర్వే నెం. 72/18, నల్ల బొడ్డులు గ్రామం, బాహదపల్లి, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా-532241. **(CC A/c No.39267004139 & TL A/c No. 39260969309)** వారు **తేది.30.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.9,97,081/- (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.31.12.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.01.01.2024 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.20.08.2024** న దిగువ పేర్కొన్న ఆస్తులను **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.30.12.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.9,97,081/- (అక్షరాల తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు తేది.31.12.2023** నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్ (కోడ్ : 03121), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు**

**భాగం-1 :** హైపోథికేషన్‌లో ఉన్న ప్లాంట్ & మిషనరీ, స్టాక్స్ మరియు రావలసిన బకాయిలు.

**భాగం-2 :** శ్రీకాకుళం మున్సిపాలిటీ, కాశీబుగ్గ ఎస్.ఆర్.ఓ, మందస మండలం, బాహదపల్లి (గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.65/2ఇ వద్ద గల పట్టా నెం.459 నందు విస్తీర్ణం ఎకరా 0.12 సెంట్లు (0.48 హెక్టార్లు) లేదా 580.80 చ॥గ॥లులోని నిర్మించబడిన క్యాష్యూ ఫ్యాక్టరీ **శ్రీమతి తిమ్మల జయలక్ష్మీ, భర్త. ఉమాపతి గారి** పేరున ఉన్న **రిజిస్టర్డ్ అమ్మకం డీడ్ నెం.1363/2019, తేది.17.04.2019** ప్రకారం **హద్దులు : ఉత్తరం :** హక్కుదారులు యొక్క భూమి, **తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** బొడ్డు సింహాద్రి గారి భూమి, **పడమర :** హక్కుదారులు యొక్క భూమి.

**తేది : 20.08.2024**
**ప్రదేశం : మందస**

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మందస బ్రాంచ్

25-8pg10.qxd:25-8pg10.qxd 1/1/02 5:54 AM Page 1





## ఒకే మ్యాచ్‌లో ట్రిపుల్ సూపర్ ఓవర్లు

### క్రికెట్ చరిత్రలో తొలిసారి అరుదైన ఘటన

**న్యూ ఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్‌లోనైనా, ఫ్రాంచైజీ లీగ్ క్రికెట్‌లోనైనా డబుల్ సూపర్ ఓవర్ జరగడం చాలా చాలా అరుదుగా చూస్తూ ఉంటాం. అటువంటిది కర్ణాటకలో జరుగుతున్న మహారాజ్ టి20 టోర్నీలో ఏకంగా మూడు ఓవర్లతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చాల్సి రావడం క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నమోదైంది. కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మహారాజా టి20 ట్రోఫీలో ఈ అరుదైన ఘటన చోటు చేసుకుంది. ఈ ట్రోఫీలో భాగంగా తాజాగా హుబ్లీ టైగర్స్, బెంగుళూరు బ్లాస్టర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌ఫలితం ఎట్టకేలకు మూడు సూపర్ ఓవర్లతో తేలింది. చివరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో హుబ్లీ టైగర్స్ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 164 పరుగులు చేసింది. హుబ్లీ టైగర్స్ బ్యాటర్లలో కెప్టెన్ మనీష్ పాండే 33 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా నిర్ణీత ఓవర్లలో సరిగ్గా 9 వికెట్లు కోల్పోయి 164 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారితీసింది. బెంగుళూరు బ్లాస్టర్స కెప్టెన్ మయాంక్ అగర్వాల్ 54 పరుగులతో రాణించాడు. ఇక తొలిసూపర్ ఓవరల్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరు బ్లాస్టర్స్ కేవలం 10 పరుగులు మాత్రమే చేసింది. మయాంక్ అగర్వాల్ గోల్డన్ డక్‌గా వెనుదిరగగా, అనిరుద్ జోషీ 8 పరుగులు చేశాడు. అనంతరం బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా మళ్లీ పరుగులు చేసింది. దీంతో రెండో సూపర్ ఓవర్ నిర్వహించాల్సి వచ్చింది. ఈ సారి రెండో సూపర్ ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హుబ్లీ టైగర్స్ 8 పరుగులుచేయగా, బెంగుళూరు బ్లాస్టర్స్ కూడా 8 పరుగులే చేసింది. దీంతో మళ్లీ స్కోరు సమంకావడంతో మ్యాచ్ ఫలితాన్ని తేల్చ డానికి మూడో సపర్‌నిర్వహించారు. మొదట బ్యాటింగ్ చేసిన బెంగుళూరుబ్లాస్టర్స్ 12 పరుగులు చేయగా, అనంతరం హుబ్లీ టైగర్స్ 13 పరుగులుచేసి చారిత్రత్మక విజయాన్ని అందుకుంది.

# బ్యాట్ పడితే దూకుడే

## ప్రత్యర్థుల్లో అలజడి రేపే షాట్స్

### వరల్డ్ టాప్ 5 అగ్రెసివ్ క్రికెటర్లు



**న్యూ ఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో స్టార్ ప్లేయర్లు చాలా మంది ఉన్నారు. వీరిలో కొందరు మిస్టర్ కూల్‌గా పాపులర్ అయితే, మరొ కొందరు గ్రౌండ్‌లో బ్యాట్ పడితే దూకుడుతో ఆడి ప్రత్యర్థుల్లో అలజడి రేపడంలో ఆకట్టుకుంటారు. ఎటువంటి పరిస్థితులను అధిగమించి, మైదానంలో అద్భుత ఇన్నింగ్స్‌లతో రచ్చ రచ్చ చేసి తమ జట్టుకు విజయాలను అందిస్తారు. అటువంటి వరల్డ్ ఫేమస్ అగ్రెసివ్ క్రికెటర్లలో టాప్ 5ను పరిగణలోకి తీసుకుంటే నజాఫ్‌గఢ్ నవాబ్‌గా పేరొందిన మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ దూకుడు వేరే లెవెల్లో ఉంటుంది. మొదటి బంతి నుంచే బాదుడు మొదలుపెడతాడు. ఎదుట ఉన్న బౌలర్ ఎంతటి వాడైనా, ఎవరనే దానితో సంబంధం లేకుండా నిర్భయంగా ఆడతాడు. అతడు పరుగులు చేస్తుంటే బౌలర్లు ప్రేక్షకుల్లా మారిపోవడం సర్వసాధారణం. ఈ దూకుడుతోనే క్రికెట్ చరిత్రలో మోస్ ఎంటర్‌టైనింగ్ మరియు ఎఫెక్టివ్ ఓపెనర్‌గా సెహ్వాగ్ గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూకుడు అతడి బ్యాటింగ్‌లోనే కాదు, ఆటలోనూ ప్రతీ అంశంలనూ కన్పిస్తుంది. ఎప్పుడు పరుగులు చేయాలనే కసితోఉండే కోహ్లీ, మొదటి బంతి నుండే ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్, కెప్టెన్సీ ఇలా అన్నింట్లో కోహ్లీ దూకుడుకు కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేశాడు. ఛేజింగ్‌లో అద్భుతంగా రాణించి, భారత్‌కు అత్యధిక విజయాలు అందించడంతో అతడు ప్రస్తుత క్రికెట్‌లో అగ్రెస్సివ్ క్రికెట్‌కి ఐకాన్‌గా మారాడు. అలాగే క్రిస్ గేల్‌ని క్రికెట్ ప్రపంచంలో యూనివర్స్ బాస్‌గా పేర్కొంటారు క్రికెట్‌లో పవర్, దూకుడుకు గేల్ పర్యాయపదం. ఎలాంటి పరిస్థితుల్లో నైనా బంతిని బౌండరీ దాటించడంలో దిట్ట. గేల్ తన దూకుడుతో టి20 క్రికెట్ టోర్నీల్లో చాలా విధ్వంసాలు సృష్టించాడు. క్రీజులో గేల్ కుదురుకుంటే ఇక ప్రత్యర్థి జట్టు తమ వ్యూహాలు మార్చుకోవాల్సిందే. కాగా ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బౌలర్లలో బ్రెట్ లీ ఒకడు. అతగి డెలివరీలు బ్యాటర్‌కు సవాలును విసురుతాయి. లీ దూకుడు అతని బౌలింగ్‌కే పరిమితం కాలేదు. ప్రత్యర్థులను మానసికంగా దెబ్బతీసేందుకు బ్రెట్‌లీ కామెంట్స్ చేస్తుంటాడు. అంతేకాకుండా స్లెడ్జింగ్‌కి దిగుతాడు.

చివరిగా ఫ్యాన్స్ ముద్దుగా బూమ్ బూమ్‌గా పిలుచుకునే పాకిస్థాన్ ప్లేయర్ షాహిద్ అఫ్రిది కూడా అగ్రెసివ్ క్రికెటర్, బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ అతడు దూకుడుగా ఉంటాడు. బ్యాటింగ్ అంటే సిక్సులు కొట్టడమే అన్నట్లు ఉండే అతడి దూకుడు అందరినీ అలరిస్తుంది. ఆఫ్రిది లెగ్ స్పిన్ బౌలింగ్ కూడా అంతే ఎనర్జిటిక్‌గా ఉంటుంది. ఫ్లైట్, టర్న్‌తో బ్యాట్స్‌మెన్లను ఇట్టే బోల్తా కొట్టిస్తాడు. మైదానంలో ప్రతీ క్షణంలోను ఆధిపత్యం చెలాయించి ప్రత్యర్థిని ఇరుకున పెట్టి ఓడించాలనే దిశగా వ్యూహాత్మకంగా ముందుకు వెళతాడు.

# టి20లో వెస్టిండీస్ శుభారంభం

## చిత్తుగా ఓడిన దక్షిణాఫ్రికా



**న్యూ ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో మూడు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ శుభారంభం చేసింది. తొలి టి20లో దక్షిణాఫ్రికాపై 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. ట్రినిడాడ్ వేదికగా శనివారం జరిగిన ఈ మ్యాచ్‌లో 175 పరుగుల భారీ లక్ష్యాన్ని కరేబియన్లు ఊదిపడేశారు. 17.5 ఓవర్లలో కేవలం 3 వికెట్లు మాత్రమే కోల్పోయిన విండీస్ 176 పరుగులతో ఛేదించింది. లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ ఓపెనర్లు అలిక్ అథ్‌నాజ్ 30 బంతుల్లో 40 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లు చేయగా, షాయ్ హోప్ 36 బంతుల్లో 51 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సులతో అద్భుత ఆరంభాన్ని అందించారు. అనంతరం క్రీజులోకి వచ్చిన నికోలస్ పూరన్ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌లో మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్ 7 సిక్స్‌లు, 2 ఫోర్లతో 65 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇక రోవ్మాన్ పావెల్ 15 బంతుల్లో 7 పరుగులకే ఔట్‌కాగా, రోషన్ చేస్ 4 పరుగలతో నాటౌట్‌గా నిలిచాడు. సఫారీ బౌలర్లలో బార్టమన్ ఒక్కడే రెండు వికెట్లు పడగొట్టాడు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ప్రోటీస్ బ్యాటర్లలో ట్రిస్టన్ స్టబ్స్ 42 బంతుల్లో 76 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలవగా, ఆఖర్లో ప్యాట్రిక్ కుర్గర్ 32 బంతుల్లో 44 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లు చేసి జట్టు స్కోరును పెంచేందుకు దోహదపడ్డాడు. ఇక ర్యాన్ రికెల్టన్ 5 బంతుల్ల 4 పరుగులు, రిజ్జా హెన్‌డ్రిక్స్ 9 బంతుల్లో 4 పరుగులు, ఆడిన్ మర్క్‌రమ్ 10 బంతుల్లో 14 పరుగులు, రాసెల్వ్ వాన్‌డెర్ డుస్సెన్ 9 బంతుల్లో 5 పరుగులు, దోనేవాన్ ఫిర్రారియా 8 బంతుల్లో 8 పరుగులు, ఫార్చ్యూన్ 8 బంతుల్లో 11 పరుగులతో వైఫల్యం చెందారు. వెస్టిండీస్ బౌలర్లలో ఫోర్డె 3 వికెట్లు పడగొట్టగా, జోషఫ్ 2 వికెట్లు, అకిల్ హోస్సేన్ తలా ఒక వికెట్ సాధించారు.



# ఓవరాల్ మహిళల టీమ్ ఛాంప్ భారత్

## వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సొంతం

### 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్

**న్యూ ఢిల్లీ:** భారత్ మహిళల జట్టు ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ చరిత్రలో ఫ్రీస్టయిల్ విభాగంలో తొలిసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ రెజ్లింగ్ ఛాంపియ్‌షిప్‌లో భారత్ మహిళ రెజ్లర్లు మొత్తం 8 పతకాలు సాధించిగా ఇందులో 5 స్వర్ణం, ఒక రజతం, 2 కాంస్యాలతో టాప్‌లో ఉన్నారు. ఇప్పటికే 4 పతకాలు సాధించిన భారత్ మహిళా జట్టు, తాజాగా మరో 4 పతకాలు కైవసం చేసుకోవడం విశేషం. ఈ ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో మహిళల ఫ్రిస్టయిల్ విభాగంలో మొత్తం 10 వెయిట్ కేటగిరీల్లో పోటీలు జరగ్గా, 9 కేటగిరీల్లో భారత్ రెజ్లర్లు పోటీ పడ్డారు. ఇందులో 25 పాయింట్ల చొప్పున ఐదు స్వర్ణాలు, 20 పాయింట్లకు ఒక రజతం, 15 పాయింట్ల చొప్పున రెండు కాంస్యాలను సొంతం చేసుకున్నారు. మరో కేటగిరీలో 10 పాయింట్లుతో నాలుగో స్థానం లభించింది. ఓవరాల్‌గా 185 పాయింట్లతో భారత్ టాప్ ర్యాంక్ దక్కించుకుంది. ఇక 146 పాయింట్లతో జపాన్ రన్నరప్‌గా నిలవగా, 79 పాయింట్లతో కజకిస్తాన్ మూడో స్థానం పొందింది. తాజాగా జోర్డాన్‌లోని అమ్మాన్‌లో జరిగిన 69 కేజీల విభాగం ఫైనల్లో భారత్‌కు చెందిన కాజల్ 9-2 తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలెక్సాండ్రా రిబాక్‌పై గెలిచి బంగారు పతకం సాధించింది. అలాగే 46 కేజీల విభాగం ఫైనల్లో భారత్ రెజ్లర్ శ్రుతిక శివాజీ పాటిల్ 0-13తో జపాన్‌కు చెందిన యు కత్సుమె చేతిలో ఓడిపోయి రెండో స్థానంలో రజత పతం దక్కించుకుంది. 40 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రాజ్‌బాలా 11-5తో జపాన్‌కు చెందిన మొనాకా ఉమెకావాపై, 53 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో ముస్కాన్ 12-2తో అమెరికాకు చెందిన ఇసాబెల్లా గొంజాలెస్‌పై విజయం సాధించారు. 61 కేజీల విభాగం కాంస్య పతక బౌట్‌లో రజ్‌నత 2-6తో అజర్‌బైజాన్‌కు చెందిన హినై హార్బనోవా చేతిలో ఓడిపోయి నాలుగో స్థానంలో నిలిచింది. కాగా ఇప్పటికే 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు.

## పట్టు కోల్పోని భారత్ మహిళా జట్టు

### రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 164 పరుగులు

**న్యూ ఢిల్లీ:** మరోసారి బౌలర్లు రాణించడంతో ఆస్ట్రేలియా ఎ మహిళల జట్టుతో జరుగుతున్న ఏకైక అనధికారిక టెస్టుపై భారత్ ఎ మహిళల జట్టు పట్టు కోల్పోలేదు. 28 పరుగుల స్వల్ప ఆధిక్యం పొందిన ఆస్ట్రేలియా ఎ జట్టు రెండో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 60 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 164 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఎ ఓవరాల్ ఆధిక్యం 192 పరుగులకు చేరింది. మ్యాడీ డార్క్ (54 బ్యాటింగ్, 2 ఫోర్లు), లిల్లీ మిల్స్ (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టిన భారత్ ఎ జట్టు కెప్టెన్, ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి రెండో ఇన్నింగ్స్‌లోనూ ఆకట్టుకుంది. మిన్ను 20 ఓవర్లలో 6 మెయిడెన్లు వేసి 47 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది.

# వాణిజ్యం

## జిడిపి వృద్ధిరేట్లను తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్..


**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** భారత్ వృద్ధి జోరు ప్రపంచంలోని అనేక ఇతర దేశాలతో పోలిస్తే మెరుగ్గా ఉంది. ప్రధానంగా ఆసియాలో భారత ఆర్థిక పరిస్థితి అనేక ప్రపంచ ఇన్వెస్టర్లను చాలా కాలంగా ఆకర్షిస్తూనే ఉన్న విషయం విదితమే. అయితే ఇప్పుడు ఈ మెరుపులు మసకబారుతున్నట్లు తెలుస్తోంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షగా భారతీయ స్టాక్ మార్కెట్లపై ప్రభావం చూపించవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళితే అమెరికాకు చెందిన ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ గ్రూప్ ఇంక్ తాజాగా భారత ఆర్థిక వ్యవస్థ జిడిపి గురించి తన అంచనాలను ప్రకటించింది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వ వ్యయంలో తగ్గుదల కారణంగా ఈ యేడాది అంటే 2024తో పాటు తదుపరి సంవత్సరం అంటే 2025 సంవత్సరాల్లో భారతదేశ వృద్ధి అంచనాను 20 బేసిస్ పాయింట్లు చొప్పున తగ్గించింది. 2024 కేలండర్‌లో దేశ ఆర్థిక వ్యవస్థ 6.7శాతం, 2025లో 6.4శాతం వృద్ధి చెందుతుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. ప్రస్తుత సంవత్సరం డౌన్‌గ్రేడ్




కారకాలు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ప్రభుత్వ వ్యయంలో 35 శాతం సంకోచానికి కారణమయ్యాయి. దేశంలో సుదీర్ఘకాలం పాటు కొనసాగిన సార్వత్రిక ఎన్నిలు, యుఎస్ బ్యాంకు ఆర్థికవేత్త శాంతను సేన్‌గుప్తా నేతృత్వంలోని బృందం ఒక నివేదికలో పేర్కొంది. ద్రవ్యలోటును స్థూల దేశీయోత్పత్తిలో 4.5శాతం దిగువకు తీసుకురావడానికి బడ్జెట్‌లో ప్రభుత్వం కట్టుబడి ఉండడం వల్ల వచ్చే యేడాది భారతదేశ వృద్ధికి ఆటంకం ఏర్పడుతుందని అంచనా వేసింది. బ్యాంకుల ద్వారా సెక్యూర్డ్ లోన్స్ నియంత్రించడానికి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కఠినమైన నిబంధనల కారణంగా గృహ రుణాల మందగమనంతో నెమ్మదించిన వాస్తవ వినియోగ వృద్ధి నుంచి విస్తరణ ప్రతికూల పవనాలను ఎదుర్కొంటుందని ఆర్థికవేత్తలు తెలిపారు. వారి అంచనాల ప్రకారం ఈ యేడాది డిసెంబరులో భారతీయ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్ల తగ్గింపులను ప్రారంభించొచ్చని అంచనా వేశారు.

## ఇన్ఫోసిస్‌పై కాగ్నిజెంట్ దావా..

**వాషింగ్టన్, ఆగస్టు 24:** భారత ఐటి కంపెనీల మధ్యపోటీ ఎప్పటి నుంచో ఉన్న విషయం విదితమే. ఇన్నాళ్లుగా వ్యాపార పరంగా ఉన్న పోటీ కాస్త వ్యక్తిగత స్థాయిలకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో వ్యవహారం అంతర్జాతీయ న్యాయస్థానాలకు చేరుకోవడం విశేషం. వివరాల్లోకి వెళితే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మేజర్ ఇన్ఫోసిస్ ప్రత్యర్థి కాగ్నిజెంట్ అనుబంధ సంస్థ కాగ్నిజెంట్ ట్రైజెట్టో టెక్సాస్ ఫెడరల్ కోర్టులో తన ఆరోగ్య సంరక్షణ బీమా సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వాణిజ్య రహస్యాలను దొంగిలించిందని ఆరోపిస్తూ చేసిన ఆరోపణలన్నింటినీఖండించింది. ఈ క్రమంలో దావాలో పేర్కొన్న అన్ని ఆరోపణలను తాము తిరస్కరిస్తున్నామంటూ బెంగళూరు కేంద్రంగా పని చేస్తున్న ఇన్ఫోసిస్ ప్రకటించింది. కాగ్నిజెంట్ సాఫ్ట్‌వేర్‌లో ట్రైజెట్టోస్ ఫేసెస్, క్యూఎన్‌ఎక్స్‌టి ఉన్నాయి. అడ్మినిస్ట్రేటివ్ టాస్క్‌లను ఆటోమేట్ చేయడానికి హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఉపయోగించాయి. అయితే ఇన్ఫోసిస్ ట్రైజెట్టో సాఫ్ట్‌వేర్‌ను దుర్వినియోగం చేసి 'ఫేసెస్‌ల కోసం టెస్ట్ కేస్‌లను' రూపొందించిందని కాగ్నిజెంట్ తన ఫిర్యాదులో పేర్కొంది. ఇదఇ ట్రైజెట్టో డేటాను ఇన్ఫోసిస్ ఉత్పత్తికి సరిగ్గా రీప్యాక్ చేసింది. సలీల్ పరేఖ్ కంపెనీ ఇన్ఫోసిస్ క్యూఎన్‌ఎక్స్‌టి నుంచి గోప్యమైన ట్రైజెట్టో సమాచారం, వాణిజ్య రహస్యాలను సేకరించేందుకు సాఫ్ట్‌వేర్‌ను రూపొందించడం ద్వారా చట్టాన్ని ఉల్లంఘించిందని కాగ్నిజెంట్ తెలిపింది. ఈ క్రమంలో కాగ్నిజెంట్ నష్ట పరిహారంతో పాటు, తన వ్యాపరా రహస్యాలను ఇన్ఫోసిస్ దుర్వినియోగం చేయడాన్ని నిలిపివేయాలని కోర్టును కోరింది. వాస్తవానికి గతయేడాది చివర్లో భారతీయ టెక్ దిగ్గజం ఇన్ఫోసిస్ తమ కంపెనీలో ముఖ్య అధికారిక పాత్రల్లో ఉన్న ఉద్యోగులను చేర్చుకోవడంపై యుఎస్ టెక్‌మేజర్ కాగ్నిజెంట్‌కు నిరసనగా తెలియచేసేందుకు లేఖపంపిన తర్వాత రెండు సంస్థల మధ్య పోటీ తారాస్థాయిలకు చేరుకుంది. జనవరి2023లో కాగ్నిజెంట్‌సిఇఒగా రవికుమార్ బాధ్యతలు, స్వీకరించినప్పటి నుంచి దాదాపు 20 మంది ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌లను, నలు గురు సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లను నియ మించుకున్నారు. వీరిలో చాలా మంది విప్రో, ఇన్ఫోసిస్‌లకు చెందినవారు కావడం విశేషం.




## హీరో గ్రూప్ నుంచి మరో ఐపిఒ..

**ముంబై, ఆగస్టు 24:** హీరో గ్రూప్‌నకు చెందిన ఆటో కాంపొనెంట్ సంస్థ అయిన హీరో మోటార్స్ ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సిద్ధమైంది. ఈ మేరకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి అనుమతి కోరుతూ ప్రాథమిక పత్రాలు సమర్పించింది. ఐపిఒ ద్వారా రూ.900 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పబ్లిక్ ఇష్యూలో కొత్తగా రూ.500 కోట్ల విలువ చేసే షేర్లను జారీ చేయాలనుకుంటున్నట్లు ప్రాథమిక పత్రాల్లో పేర్కొంది. మరో రూ.400 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయానికి ఉంచుతున్నట్లు తెలిపింది. కంపెనీ ప్రమోటర్లు ఒపి ముంజల్ రూ.250 కోట్ల విలువైన షేర్లను ఒఎఫ్ఎస్ ద్వారా విక్రయించనున్నారు. ఇతర ప్రమోటర్లయిన భాగోదయ్, హీరో సైకిల్స్ రూ.75 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. ప్రీ-ఐపిఒ ప్లేస్‌మెంట్‌లో మరో రూ.100 కోట్లు సమీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొంది. ఒకవేళ ఇది విజయవంతమైతే, ఐపిఒ పరిమాణం తగ్గనుంది. దేశంలోని ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీల్లో ఒకటైన హీరో మోటోకార్ప్ చైర్మన్ పవన్ ముంజల్‌కు ఓపీ ముంజల్ సోదరుడు అవుతారు. హీరో మోటార్స్‌లో ఆయనకు 71.55 శాతం వాటా, భాగోదయకు 6.28 శాతం వాటా, హీరో సైకిల్స్‌కు 2.03శాతం వాటా ఉంది. ఈ సంస్థ ద్విచక్ర వాహనాలు, ఇ-బైక్స్, ఆఫ్-రోడ్ వాహనాలు, ఎలక్ట్రిక్, హైబ్రిడ్ వాహనాలకు ఇంజిన్లు, ట్రాన్స్‌మిషన్ కాంపోనెంట్స్‌ను విక్రయిస్తుంది. బిఎండబ్ల్యూ ఏజీ, డుకాటీ మోటార్ వంటి అంతర్జాతీయ సంస్థలూ ఈ కంపెనీకి క్లయింట్లుగా ఉన్నారు. 2024 మార్చి ముగిసేసరికి ఈ కంపెనీ రూ.17 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. అంతకుముందు యేడాది నమోదైన రూ.40.5 కోట్లతో పోలిస్తే 58శాతం తగ్గడం విశేషం.





## టెస్లా వైస్ ప్రెసిడెంట్ రాజీనామా

**వాషింగ్టన్, ఆగస్టు 24:** ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ కార్ల తయారీ కంపెనీ టెస్లాకు భారత సంతతికి చెందిన శ్రీలా వెంకటరత్నం గుడ్‌బై చెప్పారు. 2013 నుంచి టెస్లాలో వివిధ హోదాల్లో పని చేసిన ఆమె, సుదీర్ఘ విరామం తర్వాత కంపెనీని వీడారు. కుటుంబంతో సమయం గడపడానికి, స్నేహితులతో సరదాగా గడపడానికి తన సమయాన్ని కేటాయించడం కోసమే రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు తన రాజీనామాను లింక్డిన్‌లో పోస్ట్ చేశారు. టెస్లాలో శ్రీలా వెంకటరత్నం 2013లో చేరారు. గత 11 యేళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారు. డైరెక్టర్ ఆఫ్ ఫైనాన్స్ ఆపరేషన్ హోదాలో తొలుత విధుల్లో చేరిన ఆమె, తర్వాత సీనియర్ డైరెక్టర్‌గా హోదా పొందారు. 2019 నుంచి 2024 వరకు కంపెనీ వైస్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్నా రు. సుదీర్ఘ విరామం తర్వాత టెస్లాకు రాజీనామా చేస్తున్నట్లు తాజాగా ప్రకటిం చింది. తానుకంపెనీలో చేరిన తర్వాతే టెస్లా 700 బిలియన్ డాలర్ల కంపెనీగా అవతరిం చడం సంతోషం కలిగించే విషయమని పేర్కొన్నారు. కొంతకాలం పాటు విరామం తర్వాతే కొత్త అవకాశాల కోసం అన్వే షిస్తా నని పేర్కొన్నారు. తన ఈ ప్రయాణంలో ఎన్నో విజయాలు సాధించినట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఇందులో తన తోటి ఉద్యోగుల సహ కారం మరువలేనిదన్నారు. తన పోస్టు కింద కామెంట్ పెట్టిన కంపెనీ మాజీ సిఎఫ్ఒ కామెంట్‌కు ఆమె రిప్లై ఇస్తూ 'టెస్లాలో పని చేయడం కష్టం' అని పేర్కొనడం విశేషం. అందుకూఆయన కూడా నిజమేనంటూ సమాధానం ఇచ్చారు. 'మంచి పని చేశావ్! టెస్లాలోపనిచేయడం అంత ఈజీకాదు' అంటూ ఆయన పేర్కొన్నారు. ఈయేడాది ఏప్రిల్‌నెలలో ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లు టెస్లాను వీడారు. కొన్ని నెలలవ్యవధిలోనే సీనియర్ ఉద్యోగి అయిన శ్రీలా కూడా గుడ్‌బై చెప్పారు.




## వెండి దిగుమతులు రెట్టింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 24:** సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రానిక్స్ తయారీదారుల నుంచి వెండికి డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో భారత దేశంలో వెండి దిగుమతులు ఈ సంవత్సరం దాదాపు రెట్టింపుకు చేరుకునేలా కనిపిస్తున్నాయి. ప్రపంచంలోని అతిపెద్ద వెండి వినియోగదారు అయిన భారత్‌లో దిగుమతులు ఎక్కువ కావడం వల్ల గ్లోబల్‌గా దీని ధర కూడా పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రముఖ వెండి దిగుమతిదారు ఆమ్రపాలి గ్రూప్ గుజరాత్ సిఇఒ చిరాగ్ ఠక్కర్ మాట్లాడుతూ, భారత్ గతేడాది 3,625 మెట్రిక్ టన్నుల వెండిని దిగుమతి చేసుకుంది. పెరుగుతున్న పారిశ్రామిక డిమాండ్ కారణంగా ఈ యేడాది 6,500 నుంచి 7వేల టన్నుల వరకు పెరగవచ్చని అన్నారు. బంగారం అంటే మెరుగైన రాబడిని ఇస్తుందని ప్రజలు ఎదురు చూసి వెండిని కొనుగోలుచేయడంతో ఈ యేడాది మొదటి అర్ధభాగంలో పెట్టుబడి డిమాండ్ అద్భుతంగా ఉందని చెప్పారు. మేలో స్థానికంగా కిలో వెండి రూ.96,493 రికార్డు స్థాయికి చేరుకుంది. ఇది 2024లో ఇప్పటి వరకు బంగారం ధర 13శాతం పెరుగుదలను మించిపోయి 14శాతం పెరిగింది. భారతదేశం ప్రధానంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, చైనా నుంచి వెండిని దిగుమతి చేసుకుంటుంది. వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2024 ప్రథమార్థంలో భారతదేశపు వెండి దిగుమతులు యేడాది క్రితం 560 టన్నుల నుంచి 4,554 టన్నులకు పెరిగాయి. స్మగ్లింగ్‌ను అరికట్టడం లక్ష్యంగా, ప్రభుత్వం జులైలో వెండిపై దిగుమతి సుంకాలను 15శాతం 6శాతానికి తగ్గించింది.



## విదేశీ నిల్వలు 674.66 బిలియన్ డాలర్లు

**ముంబై, ఆగస్టు 24:** భారత్ విదేశీ మారకద్రవ్య నిల్వలు ఆగస్టు 16తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ల పెరిగి 674.66 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన డేటాలో వెల్లడైంది. అంతకుముందు వారంలో నిల్వలు 4.8 బిలియన్ల తగ్గి 670.11 బిలియన్లకు చేరుకున్నాయి. దానికి ముందు ఆగస్టు 2తో ముగిసిన వారంలో నిల్వలు రికార్డు స్థాయిలో 674.92 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. డేటా ప్రకారం ఆగస్టు 16తో ముగిసిన వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు, నిల్వలలో ప్రధాన భాగం, 3.609 బిలియన్ల పెరిగి 591.569 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సమీక్ష వారంలో బంగారం నిల్వలు 865 మిలియన్ డాలర్లు పెరిగి 60.104 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ తెలిపింది. అదే సమయంలో ప్రత్యేక డ్రాయింగ్ హక్కులు 60 మిలియన్ల పెరిగి 18.341 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఐఎంఎఫ్‌లో భారతదేశ రిజర్వ్ స్థానం ఈవారంలో 12 మిలియన్ డాలర్లు పెరిగి 4.65 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆగస్టు 16తో ముగిసిన వారంలో రూపాయి స్థిరంగా ఉన్నట్లు కనిపించింది. రూపాయిని నిలబెట్టుకోవడంలో సహాయపడడానికి ఆర్‌బిఐ ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా జోక్యం చేసుకుంటుందని మార్కెట్ వర్గాలు తెలిపాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.